www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 18- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 211 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మోడీ పర్యటన ఏర్పాట్లలో ప్రభుత్వం

మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని



**అమరావతి, (నినాదం):** రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్స వానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు.

5వ పేజీలో..

భారీ లాభాల్లో **ముగిసిన స్టాక్‌మార్కెట్లు** 2లో.

## దృష్టి మళ్లించేందుకే...

# బీజేపీ కక్షపూరిత రాజకీయాలు

టీపీసీసీ ధర్నాలో మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, (నినాదం):** తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కక్షాపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. 12 ఏళ్ల కిందటి కేసును ఇప్పుడు తెరపైకి తీసుకురావడం వెనుకున్న ఆంతర్యమేంటని ప్రశ్నించారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల, అంతర్జాతీయ స్థాయిలో తగ్గుతున్న రూపాయి విలువ, నిరుద్యోగం తదితర సమస్యలపై నిలదీస్తున్నందుకే కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను బీజేపీ టార్గెట్ చేసిందన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను పణంగా పెట్టిన గాంధీ కుటుంబంపై రాజకీయ దురుద్దేశంతోనే తప్పుడు కేసులు పెట్టారన్నారు. పార్టీ ఆత్మస్థైర్యం దెబ్బ తీసేలా రాజకీయ ప్రతీకార చర్యలకు పాల్పడుతుందన్నారు. కక్షా పూరిత రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

## సోనియా, రాహుల్‌లపై ఇడి ఛార్జ్‌షీటు

- మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్
- బిజెపి కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

2

2

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

21,22 తేదీల్లో ఖరారైనట్లు వెల్లడి



**న్యూఢిల్లీ, (నినాదం):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయనపర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది.

# మట్టిలారీ ఆర్టీసీ బస్సు ఢీ

ఐదుగురి పరిస్థితి విషమం

20 మంది ప్రయాణికులకు గాయాలు



**పెద్దపల్లి రూరల్, (నినాదం) :** పెద్దపల్లి జిల్లాలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. అప్పన్నపేట అందుగులపల్లి మధ్య రాజీవ్ రహదారిపై ఆర్టీసీ బస్సు మట్టి లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదం లో 20 మంది ప్రయాణికులు గాయపడగా, ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామం వద్ద రోడ్డు మరమత్తు పనులు జరుగుతున్నందున వన్ వే ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న బస్సును మట్టి లారీ ఢీకొట్టింది. దీంతో ప్రయాణికులను చికిత్స కోసం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ఫ్యూచర్ సిటీలో వెయ్యికోట్ల పెట్టుబడికి

# అంగీకారం

### జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

### వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి

### సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ



సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబెనీ కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది.

\- హైదరాబాద్, (నినాదం)

దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రి యల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎలాంట్లను ఏర్పాటు చేసేం దుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడును ఆక ర్షించే అంచనాలు న్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రా నిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడు తుంది. అధునాతన తయారీ

2లో..

**చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్క్ ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని ఆయన అన్నారు.**



### హారిక వైద్యానికి సీఎం హామీ..



కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదేశాలు

8లో..

4వేల కోట్ల ఫీజు

## బకాయిలు చెల్లించాలి

- 5 నెలల బిసి కాలేజీ హాస్టళ్ళ మెస్ బిల్లులు..
- 3 సంవత్సరాల ఇంటి అద్దె బిల్లులు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లుల చెల్లించాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఆర్. కృష్ణయ్య , బి.సి నేతలు చర్చలు



2

సొరంగ మార్గంలో

## కొనసాగుతున్న సహాయకచర్యలు

మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు



02

## ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

### ఇందిర నుంచే ఫిరాయింపుల దుర్మార్గం

బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,(నినాదం):** పార్టీ ఫిరాయింపులపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయారామ్.. గయారామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది హర్యానాలో నాటి ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి మేం పోటీ- చేశాం. 26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరపున గెలిస్తే అందులో పదిమందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకుంది. తెలంగాణలో పార్టీ ఫిరా యింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను

2



ఎకో టూరిజంపై వేగంగా

## అడుగులు వేయండి



- పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు అవసరం
- అటవీ శాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం
- తెలంగాణ సెక్రటేరియట్‌లో హరిత నిధి రివ్యూ సమావేశం

2

# భూ అక్రమార్కుల భరతం పడతాం

భూసమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు

**భూ భారతితో వివాదాలకు శాశ్వత ముగింపు**

సదస్సులో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ / కాజీపూర్ :** భూ సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చులేకుండా పరిష్కరించే విధానం నిరంతర ప్రక్రియగా సాగుతుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ ను గురువారం ఆయన నారాయణపేట్ జిల్లా మద్దూర్ మండలం కాజీపూర్‌లో లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో 2025 భూ భారతి చట్టం ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. 2020 రెవెన్యూ చట్టం వలన ప్రజలు అధికారుల చుట్టూ తిరిగారు, 2025 భూభారతి చట్టం వలన అధికారులే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకొని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరిస్తారు. అంతే గాక కొత్త చట్టం వలన ప్రజలకు పైసా ఖర్చు లేకుండా పని జరుగుతుంది. ఇకపై గ్రామాలలో భూసమస్యలపై జవాబుదారీతనం లభించేలా త్వరలోగ్రామపరిపాల నాధికారుల నియామకం జరుగుతుంది.

2వ పేజీలో..



# ముందే వస్తానని...

### డుమ్మా కొట్టిన విజయసాయి

- సిట్ విచారణకు రాలేనంటూ సమాచారం
- మళ్లీ ఎప్పుడు వచ్చేది చెప్పని మాజీ ఎంపి



వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతున్నట్లు- సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికారులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబంధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది.

**విజయవాడ, (నినాదం):**

5లో..



# జగన్ అక్రమాస్తుల కేసు

### దాల్మియా సిమెంట్ ఆస్తులను అటాచ్ చేసిన ఇడి

**అమరావతి, (నినాదం):** జగన్ అక్రమాస్తుల కేసులో కీలకపరిణామం చోటు చేసు కుంది. దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చిం ది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నా యని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మి యా సిమెంట్స్ అక్రమంగా సున్నపు రాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు- హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు- అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.

## కొడవలితో నరికి..

**కుమారులను చంపి తానూ ఆత్మహత్య చేసుకున్న తల్లి**

**గాజులరామారంలో దారుణం**

**కుత్బుల్లాపూర్, (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజురామారంలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు కుమారులను చంపిన తల్లి.. తానూ ఆత్మహత్యకు పాల్పడింది. 7 ఏళ్లు, 5 ఏళ్ల వయసున్న ఇద్దరు కుమారులను తల్లి కొడవలితో నరికి చంపింది. అనంతరం భవనంపైనుంచి దూకి తానూ ఆత్మహత్య చేసుకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. ఘటనకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.



8లో..

## యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

తెలుగువారికి గర్వకారణమంటూ చంద్రబాబు అభినందన



**అమరావతి, (నినాదం):** దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.

5లో..

# గోశాల వ్యవహారంతో ఉద్రిక్తత

మందీమార్భలం లేకుండా వెళ్లాలని భూమనకు సూచన

### సవాల్ విసిరిన టిడిపి

**భారీగా కార్యకర్తలతో రాకుండా అడ్డుకున్న పోలీసులు**

### తోక ముడిచారంటూ భూమన ఎదురుదాడి

**తిరుపతి, (నినాదం):** టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చకు దిగింది. పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. టీడీపీ నేతల ఛాలెంజీపై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు.



5లో..

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

**21,22 తేదీల్లో ఖరారైనట్లు వెల్లడి**

**న్యూఢిల్లీ, (నినాదం):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ-లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఆ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఆ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులు ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత పరువు తీస్తున్నారని మండిపడింది.

## ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

కూడా కాంగ్రెస్ గుంజుకుంది అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదు. ప్రజల్లోనే తిరుగుబాటు వచ్చి కూలిపోతుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న లుచ్ఛా పనులకు ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన ఎజెండా మాకు లేదు. అవసరమైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే రోడ్లపై నిలదీస్తారు.. ఇంతకంటే పెద్ద నియంతలను ప్రజలు మట్టిలో కలిపారు అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓపిరికి సన్నాసి. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సోనియా, రాహుల్‌లపై ఇడి ఛార్జ్‌షీటు

- మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్
- బిజెపి కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, (నినాదం):** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జిషీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీస్ ఎదుట ఐటీ-కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. బీజేపీ ప్రభ తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు ఇలాంటి కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు.



రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్‌గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ-అమిత్‌షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమానమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి ప్రెస్‌క్లబ్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది ప్రశ్నించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు. బీజేపీని అధికారంలోకి తెచ్చిన అద్వానీని ప్రధాన మంత్రిని ఎందుకు చేయలేదని అడిగారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ... మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి మోదీ, అమిత్ షాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. స్వాతంత్ర్య సమరాన్ని ఉద్ధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోదీ, అమిత్ షాలు పుట్టనేలేదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ నేతల పాత్ర లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

### పోస్టులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీ-చర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్ట్ టీచర్లు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని, తమ కుటు-ంబాలను పోషించలేని దుస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అందుకే చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమ హామీలను నిలబెట్టు-కుని యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. లేకపోతే, తమ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఫ్యూచర్ సిటీలో వెయ్యికోట్ల పెట్టుబడికి అంగీకారం

రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుం దని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టుబడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

**సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందంకొత్త ఉత్పత్తులపై ఆసక్తిగా తెలుసుకున్న సిఎం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు- వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు--ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ- ఏర్పాటు- చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

## ప్రమాద బాధితులకు మెరుగైన చికిత్స

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్ 17(నినాదం):** రాజీవ్‌రహదారి పై జరిగిన ప్రమాద బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈమేరకు గురువారం ఓప్రకటనలో వివరాలు తెలి పారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట అందుగులపల్లి శివారులో జరిగిన ఘటనలో గాయపడిన 29 మందిని జిల్లా ఆసుపత్రిలో బాధితులందరికీ ఫస్ట్ ఎయిడ్ పూర్తి చేసి,అవసరమైన వారికి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

## చిన్నారి హారిక వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి హామీ..

**హైదరాబాద్, (నినాదం):** వీధి కుక్కల దాడిలో గాయపడి కోమాలో ఉన్న నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నందికొండ మున్సిపల్‌కు చెందిన చిన్నారి ప ారిక వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు చిన్నారి తాత కొమ్ము రాందాసుతో అధికారులు స్వయంగా మాట్లాడారు. హారికకు మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆ కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక ప్రక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

## భూ అక్రమార్కుల భరతం పడతాం



ఇంతవరకు అక్రమదారిలో కొంతమంది అక్రమార్కులు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ, రైతుల భూములను తిరిగి వెనక్కుతీసుకుంటాం. కోర్టులో లేని భూ సమస్యలను పరిష్కరిస్తాం. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సదరు ఆస్తి వివరాలు కలిగిన మ్యాప్‌ను కూడా జతచేసేలా చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రజలకు ఈ సౌకర్యం కల్పించేందుకుగాను సుమారు ఆరు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించబోతున్నాం. సామాన్యుల భూములకు భద్రత భరోసా కల్పించేలా భూ భారతి చట్టంలో అనేక కొత్త నిబంధనలు ప్రవేశపెట్టాం. మే 1 నుంచి నేడు పైలట్ ప్రాజెక్టులు ప్రారంభమైన 4 జిల్లాలను మినహాయించి మిగిలిన 28 జిల్లాలలో 28 మండలాలను ప్రయోగాత్మకంగా తీసుకొంటాం. తొలి 4 పైలట్ ప్రాజెక్ట్ మండలాల్లో సమస్యలను జూన్ 2వ తేదీనాడు రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పూర్తిగా పరిష్కరిస్తాం. అదేపద్ధతిని రానున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం. ప్రజలకు మేలు చేసే భూ భారతి చట్టాన్ని అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రయత్నించాయి. ధరణి వల్ల ఎన్నో భూసమస్యలు ఉన్న ప్రతిపక్షసభ్యులు ఈ చట్టంతో వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. ఈ భూభారతి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. దీనిని ప్రతిపక్షాలు పొగడకపోయినా రైతన్నలను దృష్టిలో పెట్టుకొని దుష్ప్రచారం చేయవద్దు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఎందరో ప్రముఖుల ఆలోచనలతో అక్షర రూపం దాల్చిన భూభారతి మరో వందేళ్లపాటు వర్ధిల్లుతుందని మంత్రి పొంగులేటి అన్నారు.

**నా భర్త చనిపోయి ఐదేళ్లయినా నాకు భూమి రాలేదు**



మాది ఖాజీపూర్. నా భర్త దాసరి బాల కిష్టప్ప చనిపోయి ఐదేళ్లు అయింది. అతని పేరు మీద ఊర్లో 3 ఎకరాల పొలం ఉంది. భర్త చనిపోయాడు. ఆ భూమి నా పేరు మీద చేయండి సారూ.. అని ఇప్పుడు ఇక్కడ రాపించిన.

- మణెమ్మ, ఖాజీపూర్, మద్దూరు మండలం

**భూ భారతి తో నా సమస్య తీరుతుందని ఆశిస్తున్నా**



మా నాన్న మైనుద్దీన్ చనిపోయి చాలా సంవత్సరాలు అయింది. నాన్న పేరిట ఉన్న ఎకరా భూమి నా పేరిట విరాసత్ చేసుకోవాలని ధరణి ద్వారా దరఖాస్తు చేసుకున్నాను. మూడేళ్లుగా మద్దూరు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఇప్పటికి విరాసత్ కాలేదు. ఇప్పుడు కొత్తగా భూభారతి పోర్టల్ ద్వారా నా సమస్య తీరుతుందని దరఖాస్తు చేసుకున్నా.. విరాసత్ అవుతుందని ఆశిస్తున్నా..

ఎం. డీ. రహీమ్,
ఖాజీ పూర్, మద్దూరు మండలం.

### అన్నదమ్ములకు భాగ పరిష్కారం కాలేదు



1991 లో అప్పటి ప్రభుత్వం మా నాన్న వాళ్ళకి 3 ఎకరాల పొలం ఇచ్చింది. మాది ఉమ్మడి కుటుంబం కావడంతో మా పెద నాన్న గొల్ల చంద్రప్ప పేరిట ఆ 3 ఎకరాల భూమి ఉంది. ఇప్పుడు మా నాన్న గొల్ల మొగులప్ప, చినాన్న నర్సప్ప కు ఒక్కో ఎకరా పొలం రావాలి. ధరణిలో దరఖాస్తు చేసినా ఇప్పటికీ మా పెద నాన్న పేరుతోనే ఆ 3 ఎకరాల భూమి చూపిస్తోంది. ముగ్గురు అన్నదమ్ములకు ఒక్కొక్కరికి ఒక ఎకరా భూమి చేసి భాగ పరిష్కారం చేయాలని కొత్త చట్టం ద్వారా దరఖాస్తు చేశా.

- ఆశప్ప, ( గొల్ల మొగులప్ప కొడుకు), ఖాజీపూర్.


### నాన్న చనిపోయినా మా అమ్మ పేరిట భూమి కాలేదు



మా నాన్న పేరు పిచ్చకుంట్ల వెంకటప్ప. ఆయన చనిపోయి 5 ఏళ్లు అవుతోంది. కానీ మా నాయన పేరు మీద ఉన్న ఎకరా భూమి మా అమ్మ పెంటమ్మ పేరిట చేసుకుందుకు ధరణి లో దరఖాస్తు చేసి ఎన్నో సార్లు తహసిల్దార్ ఆఫీస్ కు వెళ్ళినా ఇప్పటికీ పని కాలేదు. మళ్ళీ ఇప్పుడు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేశా.

- కృష్ణప్ప, ( వెంకటప్ప కొడుకు), ఖాజీపూర్.

### కొన్న భూమికి ఇంకా పాస్ బుక్ రాలేదు



మా ఊరిలోనే రాములు అనే రైతు నుంచి నేను ఎకరా పొలం కొన్నాను. రిజిస్ట్రేషన్ కాగితాలు కూడా ఉన్నాయి. కానీ రైతు రాములు చనిపోయిన తర్వాత ఆ భూమి ఆయన కొడుకు భీములు మీద పాస్ బుక్ వచ్చింది. డబ్బులు పెట్టి కొన్న భూమిని నా పేరిట చేసి పాస్ బుక్ ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయం చుట్టూ రెండేళ్ల నుంచి తిరుగుతున్నా.. పని కాలేదు. ఇప్పుడు భూ భారతి అంటున్నారు. మళ్ళీ దరఖాస్తు చేసుకున్నా.. నా భూమి నాకు వస్తుందనే నమ్మకం కలుగుతుంది.

-శరణప్ప, రైతు, ఖాజీ పూర్, మద్దూరు మండలం.

## ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయండి

- పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు అవసరం
- అటవీ శాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం
- తెలంగాణ సెక్రటేరియట్‌లో హరిత నిధి రివ్యూ సమావేశం

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. విదేశీయులను కూడా ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని సూచించారు. దీనికి సంబంధించి అటవీ, టూరిజం, పరిశ్రమల శాఖలతో కూడా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు కీలకమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. గురువారం తెలంగాణ సచివాలయంలోని అటవీ మంత్రి శాఖ పేషిలో 'తెలంగాణ హరిత నిధి' రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్(వైల్డ్ లైఫ్) ఏలూ సింగ్ మేరు, డాక్టర్ సువర్ణ(క్యాంపా), సీసీఎఫ్ డాక్టర్ జి. రామలింగం(సోషల్ ఫారెస్టు), డాక్టర్ బీమా నాయక్, డాక్టర్ ప్రభాకర్,(సీసీఎఫ్), పలు జిల్లాల డీఎఫ్ఓలు, ఆర్థిక శాఖ సహా ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరితనిధి వినియోగంపై సమగ్ర చర్చించారు. నర్సరీలను ఏర్పాటు చేయడం, మొక్కలు నాటడం, నీళ్లు పోయడం, సంరక్షించడం, మొక్కల లెక్కలు తేల్చడం, పచ్చదనంపై అవగాహన పెంచే కార్యక్రమాలు, ప్రణాళికల రూపకల్పన, అమలు, పర్యవేక్షణ వంటి అవసరాలకు మంత్రి సురేఖ ప్రత్యేక సూచనలు చేశారు. 2024-25 హరిత నిధి బడ్జెట్, 2025-26 బడ్జెట్ మీద మంత్రి అనుమతులను అధికారులు స్వీకరించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి, మన రాష్ట్రం పట్ల చాలా సానుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు. ఏమైనా పెండింగ్ అంశాలు ఉంటే త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫారెస్ట్ ఫైర్స్ మీద కూడా సమావేశంలో చర్చ జరగ్గా వాటిని తగ్గించేందుకు ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలపై మంత్రి ఆరా తీశారు. వీటిపై రానున్న రోజుల్లో మరింత శాస్త్రీయంగా ముందుకు వెళ్ళేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

రాష్ట్రంలో వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఒకసారి వనాలను వీడిన వానరాలు మళ్ళీ అడవి బాట పట్టవని, అందువల్ల వాటి కోసం కొన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. హరిత నిధిలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలలో ఇచ్చే మొక్కల్లో ఎక్కువగా వానరాలు తినే మొక్కలు అందజేయాలని సూచించారు. దాని వల్ల వాటిని సంరక్షించినట్టు అవుతుందని చెప్పారు. ఈ విషయంపై సమగ్రంగా నివేదికలు తయారు చేసుకోని ముందుకు వెళ్ళాలని అన్నారు.

## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

**న్యూఢిల్లీ, (నినాదం):** పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులో భాగంగా సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు-,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు- డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు- ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్గొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. వర్క్ బోర్డులో ఎటు-వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరిం చింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణాత్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

### సొరగం మార్గంలో

## కొనసాగుతున్న సహాయకచర్యలు

**మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు**

**అచ్చంపేట,(నినాదం)** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్టులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకి పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు- తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు- చేసినట్లు-, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు-, సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు- పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### భారీ లాభాల్లో


## ముగిసిన స్టాక్‌మార్కెట్లు

**న్యూఢిల్లీ, (నినాదం):** భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం నుంచీ ఏకబిగిన పెరుగుతూ పోయాయి. ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ, సూచీలు స్వల్ప నష్టాల్లో ఉన్నా.. తర్వాత నుంచి భారీగా పరుగులు పెట్టాయి. ఒక దశలో నిఫ్టీ 23,861 పాయింట్ల దగ్గర గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 78, 566 పాయింట్ల గరిష్టానికి వెళ్లింది. మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 1508.91 పాయింట్లు- (1.96 శాతం) లాభంతో.. 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయిం(1.77శాతం) లాభంతో.. 23,851.65 పాయింట్ల వద్ద నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ 1,172.45 పాయింట్లు- పెరిగింది. ఆటో, ఫార్మా, ఫైనాన్షియల్ కంపెనీ స్టాక్స్ భారీ ర్యాలీ తీశాయి. దాదాపు 2340 షేర్లు ఇవాళ పుంజుకోవడం విశేషం. 1468 షేర్లు క్షీణించాయి. 149 షేర్ల విలువలో ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉన్నాయి. టెలికాం, ÷ఖ బ్యాంక్, ఆయిల్ గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ 1-2 శాతం పెరిగాయి. అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇఊ÷ూ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. భారతీ ఎయిర్-టె-ల్, ఒఈఒఈఒ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించగా, విప్రో, హీరో మోటోకార్ప్, -టె-క్ మహీంద్రా, కోల్ ఇండియా ఇంకా ఓ÷ఔ స్టీల్ నష్టపోయాయి.

**4వేల కోట్ల ఫీజు బకాయిలు**

# చెల్లించాలి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో ఆర్. కృష్ణయ్య , బి.సి నేతలు చర్చలు



**హైదరాబాద్,(నినాదం):** రాష్ట్రంలోని 20 లక్షల మందిఇంజనీరింగ్/మెడిసిన్/పీజీ/డిగ్రీ విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు 4వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని, 5 నెల బిసి కాలేజీ హాస్టళ్ళ మెస్ బిల్లులు, 3 సంవత్సరాలు ఇంటి అద్దె బిల్లులు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లుల చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మరియు బృందం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి చర్చలు జరిపారు. ఈ ప్రతినిధి వర్గంలో నీల వెంకటేష్, అంజి, గొరిగే మల్లేశ్, సతీశ్, రాజేందర్, అనంతయ్య, ఉమేష్ తదితరులు. పా ల్గొన్నారు. ఆర్. కృష్ణయ్య ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడిసిన్, డిగ్రీ, పిజి కోర్సులు చదివ ఎస్సీ/ఎస్టీ/బిసి/ మైనారిటీ విధ్యార్థులకు ఫీజు మినహాయింపు స్కీ ము ప్రవేశ పెట్టింది. అంటే కోర్సులలో అడ్మిషన్ల సమయంలో ఫీజులు వసూలు చెయ్యరాదని స్పష్టంగాయుంది.కానీ ప్రభుత్వంసకాలంలో బడ్జెటు విడుదలచేయకపోవడంతో గత3 సంవత్సరాలుగా 4శాఖలలో కలిపి 4,000 కోట్ల బకాయిలు పేరుక పోయాయి. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర కాలేజీ కోర్సులు చదివే బిసి/ఈబిసి/ఎస్సీ/ఎస్టి విద్యార్థుల 4,000 కోట్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఫీజులు బడ్జెటు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్నారని అన్నారు.

అలాగే 5 నెలలుగా బీసీ హాస్టళ్ళ మెస్ బిల్లులు - 3 సంవత్సరాల నుండి అద్దె భవనాల బిల్లులు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లులు చెల్లించడం లేదు. దీని మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5 నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వేస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసే పరిస్థితి ఏర్పడింది. దాదాపు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దభవనాల్లో యున్నవి. 3 సంవత్సరాల నుండి అద్దె చెల్లించడం లేదు. వీపరీత జాప్యం మూలంగా అద్దె యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చేయాలి. కొందరు హాస్టల్ యాజమానుల అద్దె చెల్లించకపోతే ఖాళీ చేయమని అడుగుతున్నారు.

హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత సంవత్సరం నుండి పెండింగ్ లో యున్నవి. పరీక్ష సమయంలో హాస్టళ్ళుకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. పరీక్షలు ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై యుంటుంది. వీదేశాలలో చదువుచున్న బిసి/ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ విద్యార్థుల స్టై ఫండ్ బకాయిలు ఇవ్వక పోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువతున్నారు. వారి బకాయిలు వెంటనే చెల్లించాలి.

మంత్రి ఆదేశాలు .. హాస్టల్ మెస్ బిల్లులు, అద్దె బకాయిలు 3,4రోజులలో విడుదల చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణకు ఆదేశించారు.

**LOST OF DOCUMENT**

I, B.K. DWARAKANATH, S/o. B.K. Ramachandra Rao, R/o. H.No. 304, MRHB Colony, Second Cross, Bangalore, Karnataka. My original Regd. Sale Deed Doc. No. 28/1990, Dt: 04-01-1990 have been lost by me while travelling from Bangalore to Hyderabad. I have lost it at Patancheru on 01-04-2025. If anybody found please Contact:

**9951231030**

**IN THE COURT OF THE VIII ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT COURT AT L.B. NAGAR**

**O.P.NO. 621 OF 2023**

**BETWEEN:**
Smt. Danne Parvathamma and others
PETITIONERS
**AND**
T.S.R.T.C and others
RESPONDENTS

**NOTICE**

To
Bollu Yadaiah, S/o. Venkataiah, Age 54 years, Occ: Driver, of Crime Vehilce,R/o. 1-10. Thulekalan Pethulla Village,Ibrahimpatnam (M), R.R.Dist.
Respondent No.3
Saritha Nam, W/o. K. Govinda Reddy, Age Major, Occ: owner of Crime Vehilce,R/o. 8-7-91/86, Plot no. 40, Padmavathinagar colony, saroornagar (M), R.R.Dist.
Respondent No.4

Please take notice that the above said petitioners have filed the above case for the death of their MOTHER in a road accident aganist the respondents. in the above said case is coming for Respondent No.3 and 4 appearance on **25-4-2025** Hence your hereby informed to appear before the above said court on **25-4-2025** at about 10-30 A.M in person or through your counsel failing which the matter will be decided in your absence according to law.

**(By order of the court)**

K.SADANANDAM
Advocate
R/o. 16-11-418/3/2,
Moosarambagh,
Dilsukhnagar,
Hyderabad-36
Cell No. 9848504133

# నిరుపయోగంగా భూసార పరీక్ష కేంద్రం

- ఏడాదిన్నర అయినా సమకూర్చని పరికరాలు
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లాలో రైతుల సౌకర్యార్థం నిర్మించిన భూసార పరీక్షా కేంద్రం నిరుపయోగంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం సమీపంలో 18-8-2021న రూ.81 లక్షల 20వేలతో భూసార పరీక్షా కేంద్రానికి శంకుస్థాపన చేశారు. 29-9-2023 న అప్పటి మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు భూసార పరీక్ష కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. అప్పటినుండి నేటి వరకు ఏడాదిన్నర పూర్తయిన భూసార పరీక్ష కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురాలేదు. అప్పటి ప్రభుత్వం రైతులకు వెన్ను దన్నుగా ఉండాలన్న ఉద్దేశంతో భూసార పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. తదనంతరం ఎన్నికల రావడం బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భూసార పరీక్షా కేంద్రం వైపు ఎవరు కూడా కన్నెత్తి చూడలేదు. రైతులు ఏ పొలంలో ఏ పంటలు వేయాలన్న వ్యవసాయ అధికారులు మట్టి నమూనాలు సేకరించి


శంకుస్థాపన చేసిన శిలాఫలకం


ప్రారంభోత్సవం చేసిన శిలాఫలకం



భూసార పరీక్షా కేంద్ర భవనం

పరీక్షలు నిర్వహిస్తారు. ఏ నేలలో ఏ పంటలు వేయాలో వ్యవసాయ అధికారులు సూచిస్తే రైతులు అవి పాటించి పంటలు పండించేవారు. కానీ ప్రభుత్వం మంచి లక్ష్యంతో నూతనంగా భూసార పరీక్ష కేంద్ర భవనం నిర్మించిన వినియోగంలోకి తేవడంలో విఫలం చెందారనే విమర్శలు వస్తున్నాయి. భూసార పరీక్షా కేంద్రం పక్కనే రైతు వేదిక భవనం, ఏడిఏ కార్యాలయం ఉంది. ఆయా కార్యాలయాలకు వచ్చి పోయే రైతులకు, అధికారులకు తాళం వేసి ఉన్న భూసార పరీక్ష కేంద్రం దర్శనం ఇస్తున్నది. భూసార పరీక్ష కేంద్రంలో పరీక్షలు నిర్వహించేందుకు పరికరాలు, ముడిసరుకు లేక పోవడంతో భూసార పరీక్ష కేంద్రం నిరుపయోగంగా మారింది. చివరకు భవనం వినియోగంలోకి తేకుంటే శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. పంటల దిగుబడులు గణనీయంగా పెరగాలంటే వ్యవసాయ శాఖ అధికారులు మట్టి నమూనాను సేకరించి ఏ నేలలో ఏ పంటలు వేయాలో సూచిస్తే ఆ పంటను రైతులు వేసి అధిక దిగుబడులు పెంచుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. భూసార పరీక్ష కేంద్రంలో పరీక్షలు నిర్వహించాలంటే పరికరాలు, ముడి సరుకులు ప్రభుత్వం సమకూర్చవలసి ఉంది. భూసార స్వభావం తెలవక రసాయన ఎరువులు ఎక్కువగా వాడడం వల్ల పంట దిగుబడి తగ్గి రైతులు నష్టపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది. పరీక్షలు నిర్వహించి ఏ పంట అవసరమో.. ఏం మోతాదులో ఎరువులు వేయాలో తెలుసుకొని వేస్తే పంట దిగుబడి పెరుగుతుందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూసార పరీక్ష కేంద్రంలో మట్టి పరీక్షలను నిర్వహించేందుకు పరికరాలు, ముడి సరుకులు సమకూర్చాలని జిల్లా రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ ను వివరణ కోరగా భూసార పరీక్షా కేంద్రంలో పరీక్షలు నిర్వహించేందుకు పరికరాలు, ముడిసరుకు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపామని చెప్పారు. ప్రభుత్వం నుండి పరికరాలు వచ్చిన వెంటనే మట్టి పరీక్షలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

**Altum® Credo Home Finance**
**అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయం: ఫ్లోర్ నెం.7, కల్పతరు ఇన్ఫినియా, వాక్డేవాడి, శివాజీనగర్, పూణె-411005, మహారాష్ట్ర (ఇండియా)

**అనుబంధము-4 - స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (**SARFAESI చట్టం 2002**) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (**"ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్"**) లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసుల ప్రకారము రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) (ఇకముందు రుణగ్రహీతలుగా రిఫర్ చేయబడును) నోటీసులో తెలిపిన మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడు విధంగా సదరు చట్టంలోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకునుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా/ భౌతికంగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని మరియు ఆస్తితో జరిపే ఏవేని వ్యవహారములు దిగువ తెలిపిన మొత్తాన్ని మరియు దానిపై వడ్డీకి సంబంధించి ACHFL చార్జీకి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| రుణగ్రహీత(లు)/ సహ- రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు / రుణ ఖాతా నెం. | |
|---|---|
| దీరావత్తు జ్యోత్స్న (దరఖాస్తుదారు) దీరావత్తు రమేష్ (సహ-దరఖాస్తుదారు) ఖాతా నెం.S169204000027 | |
| సెక్యూర్డ్ ఆస్తి వివరణ | |
| ఉప రిజిస్ట్రేషన్ జిల్లా హుజూర్‌నగర్ పరిధిలో సజ్జాపురం గ్రామం మరియు బెట్టె తండా గ్రామ పంచాయతి బ్లాక్ నెం.2 మరియు పాలకీడు మండలం వద్ద 173 చ.గ.ల విస్తీర్ణంలో ఇం.నెం.3-179తో గల ఆవరణములో 594 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి 04 సం॥ల క్రితంనాటి భవనం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** సీసీ రోడ్డు, **పడమర:** సీసీ రోడ్డు, **దక్షిణం:** దీరావత్తు నాగేశ్వర రావు గృహము, **ఉత్తరం:** దీరావత్తు శ్రీను గృహము. | |
| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | |
| **08.02.2025. రూ.6,58,793.59** (రూపాయలు ఆరు లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల తొంభై మూడు మరియు పైసలు యాభై తొమ్మిది మాత్రమే) | |
| ఎన్‌పిఏ తేది.29.01.2025 | స్వాధీనతా తేది.17.04.2025 |

రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన నోటీసు
రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)ను హెచ్చరించడమేమనగా ఆస్తి బహిరంగ వేలము/ టెండర్ల ద్వారా ఇక మీదట ఎప్పుడైనా విక్రయించవచ్చును. మరియు అందువలన సెక్యూరిటీ (ఇంటరెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 6, 8 & 9 క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.

సం/-
ప్రదేశం : హుజూర్‌నగర్, తెలంగాణ — అధీకృత అధికారి
తేది: 18.04.2025 — అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)

**UNITY Small Finance Bank**
**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి - 400098

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు విధంగా సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/ సహ-రుణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/ సహ రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు రావల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. పెరుమళ్ళ ఎంటర్‌ప్రైజెస్, 2. శ్రీ పెరుమళ్ళ అవినాష్ రెడ్డి, 3. శ్రీమతి పెరుమళ్ళ కవిత, రుణ ఖాతా నెం.CFSLHYD-LOAN00005000154, స్వాధీనత రకం : లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది : 17.04.2025 | డిమాండ్ నోటీస్ తేది: 11.11.2024, తేది: 11.11.2024 నాటికి రూ.16,36,187.94 (రూపాయలు పదహారు లక్షల ముప్పై ఆరు వేల ఒక వంద ఎనభై ఏడు మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |

**తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ : దిగువ తెలిపిన విధంగా స్థిరాస్తి యావత్తు:**తెలంగాణ రాష్ట్రం-500059, హైదరాబాద్, సైదాబాద్, శంఖేశ్వర్ బజార్, సరస్వతీ నగర్ వద్దవున్న వార్డ్ నెం. 17 & బ్లాక్ నెం. 1లోని మున్సిపల్ నెం. 17-1-391/టి/190గల ఆవరణములలోని సర్వే నెం.లు 137/1, 137/2 & 137/5 లలో భాగంగా ఏర్పడివుండి ప్లాట్ నెం. 190లోని మొత్తం 240 చ.గ.ల విస్తీర్ణంలో 25.08 చ.మీ.లకు సమానమైన 30.00 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్య వాటాతోపాటు 1052 చ.అ.ల (కామన్, బాల్కనీ ఏరియాలతో కలుపుకొని) ఫ్లింత్ ఏరియాతో "సిరి నివాస్"గా పిలువబడే నివాస భవనములో మున్సిపల్ నెం.17-1-391/టి/190/320 గల 3వ అంతస్తు, ఫ్లాట్ నెం. 302లోని యావదాస్తి. **సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** స్టెయిర్‌కేస్ & ప్యాసేజ్, **తూర్పు:** ప్యాసేజ్, **పడమర:** ఖాళీ ప్రదేశం.

**తేది: 18.04.2025, ప్రదేశం: తెలంగాణ** — సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# నీతి నిజాయితీకి నిలువుటద్దం పొదెం వీరయ్య

- ఆదివాసీ బిడ్డ పొదెం వీరయ్యను విమర్శించే నైతిక హక్కు నీకు లేదు
- ఖబర్దార్ మైల జయరాం రెడ్డి
- ఆదివాసీ ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ




**మంగపేట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** నీతి నిజాయితీకి నిలువుటద్దం, ఆదివాసి బిడ్డ, సీనియర్ శాసనసభ్యుడిగా పని చేసిన పొదెం వీరయ్యను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డికి లేదని, మైల జయరాం రెడ్డి వెంటనే పొదెం వీరయ్యకు క్షమాపణ చెప్పాలని ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు అన్నారు. గురువారం స్థానిక విలేకర్లతో ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల నాయకులు మాట్లాడుతూ ములుగు జిల్లా అభ్యున్నతికి అత్యంత కృషి చేసిన వ్యక్తి సీనియర్ శాసనసభ్యుడిగా పని చేసిన పొదెం వీరన్న ఆదివాసీ జాతికే ఆదర్శమన్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాలలో కాంగ్రెస్ పార్టీని బతికించింది మా ఆదివాసీ, గిరిజన నాయకుడు పొదెం వీరన్న అనే విషయాన్ని మరిచిపోయావా అని ప్రశ్నించారు. ఒక ఆదివాసి బిడ్డ మరణిస్తే కనీసం పరామర్శకు కూడా వెళ్లలేని నువ్వు ఒక ఆదివాసీ నాయకుడు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేయడానికి వచ్చిన వ్యక్తిపై ఇలాంటి దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పొదెం వీరన్నపై మైల జయరాం రెడ్డి చేసిన విమర్శలను మైల జయరాం రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు నీకు కనబడలేదా అని అడిగిన వాడివి ఎంతమంది కాంగ్రెస్ పార్టీ లీడర్లు పొదెం వీరన్నతోపాటు వచ్చారని తెలుసుకోలేక పోయావా ? అసలు నిన్ను మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించింది ఎవరు అనేది మర్చిపోయావా అని ప్రశ్నించారు. మీలా సీనియర్ సీనియర్ అని చెప్పుకోవాల్సిన అవసరం పొదెం వీరన్నకి లేదని, పొదెం వీరన్న కాంగ్రెస్ పార్టీని బతికించాడు అన్న విషయం రాష్ట్రం మొత్తం తెలుసని, మైల జయరాం రెడ్డి ఈ విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. ఒక పరామర్శకు వెళ్ళినప్పుడు ఇతర పార్టీ నాయకులు కూడా అదే పరామర్శకు వస్తే దాన్ని కూడా విమర్శించే నీకు ఉన్న సంస్కారం ఈ మండల ప్రజలకు అర్థం అయిపోతుందన్నారు. తనతోపాటు ప్రయాణం చేసిన వారిని వదిలేసే గుణం వున్న స్వార్థ నాయకులతో మీరు తిరుగుతున్నారని, పొదెం వీరన్నకాదని, అది మా జాతి సంస్కారం కాదన్నారు. భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ ములుగులో బిఆర్ఎస్ పార్టీ అని మాట్లాడే ముందు నీ స్థాయి ఏంటో నువ్వు ఆలోచించుకో, ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అని ఎగరేసుకొని తిరిగే నాయకులు ఎవరు, పుట్టిన కాడి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారనేది ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వందల కోట్ల రూపాయలు ఆశ చూపినా నీతి, నిజాయితీ గల నాయకుడు కాబట్టే మా వీరన్న పార్టీ మారలేదని, పార్టీ మారిన నాయకుల్ని వెనకేసుకుని మీలాంటి వాళ్లు తిరగబట్టే కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులు మరణించిన పరామర్శించలేని ఈ పరిస్థితి ములుగు నియోజకవర్గంలో దాపరించిందన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచే రాజకీయం అని మాట్లాడడానికి, ఒక ఆదివాసి నాయకుడిని కించపరచడానికి నీకు ఎంత ధైర్యం ఇదే ప్రవర్తన కనుక కొనసాగితే మంగపేట మండలంలో నిన్ను, నీ కోటరీని తిరగనివ్వమని హెచ్చరించారు. ఇలాంటి పిచ్చి మాటలు, చిల్లర రాజకీయాలు మా మంగపేట మండలంలో చేస్తే సహించబోమని, ఇవాళ పొదెం వీరన్నాను అన్న వాళ్ళు రేపు మా ఆదివాసి బిడ్డ సీతక్కను అనరా అని ఆదివాసి సంఘాల నాయకులు వాపోయారు. ఆదివాసి నాయకులపై ఇలాంటి చిల్లర రాజకీయాలు మాట్లాడకుండా మానుకోవాలని, మైల జయరాం రెడ్డి వెంటనే పొదెం వీరన్నకు క్షమాపణ చెప్పాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, నాయకులు అన్నెబోయిన సమ్మయ్య, తోలేం నరసింహారావు, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, కొమరం రవి తదితరులు పాల్గొన్నారు.

## దుద్యాల మండల ఏఓగా నాగరాజు బాధ్యతలు స్వీకరణ



**కొడంగల్, ఏప్రిల్17 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండల వ్యవసాయ అధికారిగా గురువారం ఏస్.నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ ఇన్చార్జ్ ఏఓగా బాధ్యతలు నిర్వహించిన హిమబిందు తాం దూరుకు వెళ్ళారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు మాట్లాడుతూ, రైతులకు అందు బాటులో ఉంటానని, విధి నిర్వహణలో బాధ్యతగా పని చేస్తానని ఆయన తెలిపారు


## పిడుగు పాటుకు 20 గొర్రెలు మృతి



**కొడంగల్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** పిడుగుపాటుకు 20 గొర్రెలు మృత్యు వాత పడిన ఘటన బొంరాస్ పేట్ మండలం లోని బుర్రీ తండా గ్రామ పంచాయతీ పరిధి లోనీ మైసమ్మ గడ్డ తండా పరిసర ప్రాంతంలో చోటు చేసుకుంది. తండాకు చెందిన బాధితుడు పీక్యా నాయక్ తెలిపిన వివరాల మేరకు గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులు మరియు గాలి వాన బీభత్సం తో అకాల వర్షం కురిసింది. దీంతో తండా పరిసర ప్రాంతం లోని తన పొలంలో మేత మేస్తున్న 50 గొర్రెలు మర్రి చెట్టు కిందకు వెళ్లగానే చెట్టు పై పిడుగు పడి 15 గొర్రెలు అక్కడి కక్కడే మృత్యు వాత పడ్డాయి. 5 గొర్రెలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడు తున్నాయి. ప్రకృతి ప్రకోపం తో తనకు దాదాపు 2లక్షల రూపాయలు నష్టం కల్గిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. నష్ట నివారణకై ప్రభుత్వం ఆర్థికంగా తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

## కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాధరణ

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్
- హైదర్‌గూడ ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీ



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్17,(నినాదం న్యూస్):** ఏఐసీసీ అగ్రనాయకులు సోనియాగాంధీ రాహుల్ గాంధీ పేర్లను నేషనల్ హెరాల్డ్ కేసు ఛార్జిషీట్ లో ఈడి చేర్చడానికి నిరసనగా హైదర్ గుడా ఈడి కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా కార్యక్రమం నిర్వహించింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తన క్యాంపు కార్యాలయం నుంచి కార్యకర్తలతో కలిసి ర్యాలిగా బయలుదేరి వెళ్లారు. దేశంలో కాంగ్రెస్ పార్టికి, రాహుల్ గాంధి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్చుకోలేక బిజెపి రాజకీయ కక్షసాధింపులకు దిగుతుందని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడి, ఐటి సిబిఐ లను ఆయుధాలుగా వాడుతుందని గత పదేళ్ల లో ఈ సంస్థలు పెట్టిన కేసులు గమనిస్తే 95 శాతానికి పైగా కేసులు కేవలం ప్రతిపక్షాలు, బిజెపి యేతర పార్టీల వారిపైనే నమోదు చేసిందని ఎమ్మెల్యే చెప్పారు. బిజెపిని ప్రశ్నిస్తే కేసులు పెడుతుందని ప్రతీకార చర్యలకు దిగుతుందని, బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేసిన పనులు గురించి చెప్పుకోవడానికి ఏమి లేక ప్రజలను సమస్యల నుంచి డైవర్ట్ చేయడం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హైదర్‌గుడా ఈడి కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు.

# రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేత



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** లక్ష్మీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కాప్రా ఈసీఐఎల్ కాలనీలో, గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల లేమితో పాటు డ్రైనేజ్ సదుపాయాలు సరిగా లేక, మురుగునీరు రోడ్లపై నిలిచిపోవడం వల్ల కాలనీ వాసులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొం టున్నారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదు. ఈ సమస్యల పరిష్కారం కోసం లక్ష్మీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. వీరితో పాటు కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్, మరియు పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యతో పాటు డ్రైనేజ్ సమస్యను కూడా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, కాలనీవాసుల సహకారంతో సమస్యల పరిష్కారానికి పూర్తి ప్రణాళిక రూపొందించి, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించేలా.. అధికారులు కృషి చేయాలి

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉంటూ, క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని, అన్ని కాలనీలను సమగ్ర అభివృద్దే ధ్యేయంగా నియోజకవర్గంలో చేపడుతున్న పనులలో వేగం పెంచాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషితో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. రోడ్లు, డ్రైనేజి, మంచినీటి వసతి, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయాలన్నారు. అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్లు వేయాలని తెలియచేశారు. అంతర్గత రోడ్లను త్వరితగతిన రోడ్లను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే రాబోయే వర్షాకాలంలోపు నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. నాలల పూడికతీత పనులు వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు నాలలలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలన్నారు. కూడలీలు, చెరువుల సుందరికరణ చేపట్టాలని, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ మెరుగుదలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఫుట్ పాత్ ల అక్రమాలను తొలగించాలని, ఫుట్ ఫాత్ ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, బాటసారులకు ఇబ్బంది లేకుండా చూడలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ జి కే డి ప్రసాద్, ఈఈ ఇంద్ర బాయి, డిఈ దుర్గ ప్రసాద్, డిఈ విశాలాక్షి, డిఈ శ్రీదేవి, ఏఈ జగదీష్, ఏఈ ప్రశాంత్, ఏఈ రషీద్, ఏఈ ప్రతాప్, ఏఈ సంతోష్, ఏఈ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చలో వరంగల్ సభ సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరై ఛలో వరంగల్ సభ విజయవంతంపై ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్ల కాలంలో బంగారుమయంగా మార్చారని అన్నారు. స్వల్ప ఓటు శాతంతో మనం అధికారాన్ని కోల్పోయినా అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ 16 నెలల్లో ప్రజలకు చేసింది ఏమి లేక రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. అసలు రాజ్యాంగంలో ఏమేమి ఉంటాయో తెలియని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారు. ఇంతలా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారే స్థాయికి చేరిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిగొట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకముందు తెలంగాణ తల్లికి కెపి.వివేకానంద్, శంభీపూర్ రాజు, రాగిడి లక్ష్మారెడ్డి లు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేషన్, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పాక్స్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** రైతులు పండించే చిట్ట చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. వేలేరు, ధర్మసాగర్ మండల కేంద్రాలలో పీ.ఏ.సీ.ఎస్ ధర్మసాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండేటి రాజేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

## గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళిసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు- పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

# చదువుకునేదా! కొనేదా?



ఈ ప్రపంచంలో రోజురోజుకు ఎన్నో విధాలుగా ఎన్నో రంగాలలో అనేకమైన మార్పులు సంతరించుకుంటున్నాయి. కానీ కొన్ని వ్యవస్థల్లో మాత్రం మార్పు రాకుండా ఉండి అలానే కొనసాగుతున్నాయి.అవి నిర్ణయించుకున్న లక్ష్యాలను ధ్యేయంగా చేసుకొని ముందుకు సాగుతున్నాయి.ఆ ప్రయాణంలో మానవత విలువలను ,మంచిని కాలరాస్తున్నాయి.అందులో ప్రధానమైన రంగం విద్యారంగం. ఈ రంగం కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల మధ్య నలుగుతూ కాసుల పంట పండిస్తుందనే ఆలోచన ప్రజల్లో మొదలైంది .కార్పొరేట్ శక్తుల నియంతృత్వ ఆలోచనలతో నేడు విద్య విలవిలలాడుతుంది.పూర్వం విద్యాలయాలు, గురుకులాలు ఎన్నో ఆశ్రమాలు కేవలం వ్యక్తిత్వ నిర్మాణానికి మానవత విలువలకు పెద్దపీట వేస్తూ ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి నిస్వార్థంగా విద్య బుద్ధులతో పాటు విచక్షణమైన జ్ఞానాన్ని, విలక్షణ, జ్ఞానమైన బోధన చేసేవారు. కానీ నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారాయి .మారుతున్న కాలంతో పాటు సాంకేతికతను, పాశ్చాత సంస్కృతిని అందిపుచ్చుకొని చదువుకునే వారు కాస్త చదువు కొనేవారుగా మారారు. అనడంలో సందేహం లేదు. విపరీతమైన మానసిక ఒత్తిడులు మధ్య మితిమీరిన ప్రణాళికల సమయపాలనలతో నేడు విద్యా విధానం విద్యార్థి లోకం అయోమయ స్థితిలో కృంగిపోతుంది. అడ్డు అదుపు లేని ఆలోచనతో విద్యార్థులకు తల్లిదండ్రులకు స్థాయికి మించిన ఆశలతో ప్రలోభాలతో ఏరవేసి వారి ఆర్థిక స్థితిగతులను ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో విద్య అనే వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా దిగ్విజయంగా విరాజిల్లుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆనంద డోలికల్లో తెలి ఆడుతున్నాయి.నేటి కార్పొరేట్ విద్యాసంస్థలు తమ ఆలోచన సరళిని మార్చుకోకుండా అతి దారుణమైన పంథాను కొనసాగిస్తూ విద్యాలయాలను వ్యాపార కేంద్రాలుగా మార్చి ఆర్థిక కార్యకలాపాలను జోరుగా సాగిస్తున్నాయి. అడ్మిషన్లు వేటకు పిఆర్ఓ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మారుమూల ప్రాంతాలను, పల్లెలను సైతం కార్పొరేట్ విద్యా భూతం వేటాడుతుంది. ప్రాథమిక విద్య నుండి మొదలుకొని ఉన్నత స్థాయి విద్య వరకు పేద ,ధనికవర్గాల భేదం లేకుండా ఫీజుల దోపిడీకి తెరతీస్తుంది.బహుళా అంతస్తుల్లో హాస్టల్ వసతిని చూపుతూ ఆధునిక హంగులని,సాంకేతిక నైపుణ్యంతో కూడిన విద్యాబోధన అని చెబుతూ అమాయకపు తల్లిదండ్రులను ఆర్థికంగా కొల్లగొడుతూ పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇదే కాకుండా ఉన్నత విద్యను పూర్తి చేసిన విద్యావంతులను నిరుద్యోగ యువతను సైతం కార్పొరేట్ మహమ్మారి వేధిస్తుంది.ఉద్యోగాల పేరా వారి సంస్థల్లో స్థానం కల్పించి అవసరాలకు వారి నైపుణ్యాలతో పాటు విద్యాసంస్థల అభివృద్ధికి వాడుకొని విపత్కరమైన కరోనా లాంటి పరిస్థితుల్లో విద్యావంతులను రోడ్డు పాలు చేసిన అపకీర్తి ఈ కార్పొరేట్ శక్తులకు ఉంది.కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యావిధానాన్ని, విద్యారంగానికి సంబంధించిన పరిపాలనను సైతం తమ కనుసన్నల్లో నియంత్రించుకుంటూ విద్యా అనే వాణిజ్య రంగంలో తనదైన శైలిలో విజయబావుటను ఎగరవేస్తుంటే పాలకులు మాత్రం చోద్యం చూస్తున్నారు. విద్యాపరమైన పాలన యంత్రాంగాన్ని కూడా వారికి సానుకూలంగా మార్చుకుంటూ అనుకూలమైన ప్రకటనల ప్రచారంతో పలు రకాల ప్రలోభాలతో ప్రసన్నం చేసుకుంటూ కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాప్తిని విస్తరించుకుంటున్నారు. విద్యాశాఖకు సంబంధించిన ఉన్నతాధికారుల చేయూతతో పాలకులు వీటికి కాపు కాస్తుడటంతో కార్పొరేట్ శక్తుల ఆగడాలు విపరీతంగా పెరిగాయి. టెక్నో ఈ టెక్నో ,డిజీ ,ఒలంపియాడ్ ఐఐటీ అనే ఆకర్షించే పేర్లతో జనాలను ఆకట్టుకుంటూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసపూరిత మాటలతో అయోమయానికి గురి చేస్తున్నారు. విద్య అనేది వ్యక్తిత్వ నిర్మాణంతో పాటు ఉన్నతమైన ఆలోచనలకు ఆచరణకు నాంది కావాలి.దేశ సమగ్రతకు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలి తప్ప నేడు విద్యా అనేది కార్పొరేట్ శక్తుల వాణిజ్య వనరుగా మారి కేవలం మార్కులకు, ర్యాంకులకు పట్టం కడుతూ విలువలను పారేస్తున్నారు. లక్షలలో ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించకుండా మానసికంగా వేధిస్తున్నారు. పరిస్థితులకు అనుగుణంగా ఫీజుల నియంత్రణపై పాలకులు పూర్తిస్థాయిలో ఒక సమగ్రమైన కార్యచరణ రూపొందించాలి. కార్పొరేట్ విద్యాసంస్థల అరాచకపు ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలి. విద్యా వ్యవస్థను వ్యాపార ధోరణితో చూసే విద్యాసంస్థలను ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి రాబోయే తరాలకు విద్య పట్ల విద్యా వనరుల పట్ల గౌరవాన్ని పెరిగేలా చర్యలు చేపట్టాలి.



**-వంశీకృష్ణ గౌడ్ బండి**
**ఎబివిపి పూర్వ విద్యార్థి**
**నాయకులు రంగయ్యపల్లి, రేగొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, 9550837962**

# దేవస్థానాలు ధర్మస్థానాలు కావాలి

### ధర్మ కర్తలకు అవగాహన ఉండాలి



భారతీయ సంస్కృతిలో దేవాలయాలు శాశ్వత విలువలకు నిలయాలు. ఇవి భక్తి, సంస్కృతి, సమాజ సేవకు కేంద్ర బిందువులుగా ఉన్నాయి. ఈ దేవస్థానాల నిర్వహణ, అభివృద్ధికి బాధ్యత వహించే వ్యక్తులు ధర్మకర్తలు. వీరి పాత్ర కేవలం నిర్వహణ పరంగా మాత్రమే కాక, సమాజ విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా ఉన్నదనేది మరువరాని విషయం.తెలుగు రాష్ట్రాల్లోని హిందూ దేవాలయాల ధర్మకర్తల నియామకాల్లో కొన్ని ఉమ్మడి అంశాలలో...ధర్మకర్తలు హిందువులై ఉండాలి. వారికి దేవాలయ వ్యవహారాల నిర్వహణలో ఆసక్తి, సామర్థ్యం ఉండాలి. సత్ప్రవర్తన కలిగి ఉండాలి. ఆర్థిక స్థిరత్వం కలిగి ఉండాలి. ధర్మకర్తల మండలి సభ్యుల సంఖ్య దేవాలయం యొక్క ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 5 నుండి 15 మంది వరకు సభ్యులు ఉండవచ్చు. రిజర్వేషన్లు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు) తప్పనిసరిగా ఉంటాయి. ప్రధాన అర్చకులు ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉంటారు.ధర్మకర్తల విధులు ఆయా దేవస్థానాల నియమ నిబంధనలపై ఆధార పడినప్పటికీ, కొన్ని సాధారణ ప్రమాణాలు ప్రతి ధర్మకర్తకు వర్తిస్తాయి. ముఖ్యంగా దేవస్థానం ఆస్తుల పరిరక్షణ, నిధుల పారదర్శక నిర్వహణ, పూజా విధుల పర్యవేక్షణ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యంగా నిలుస్తాయి. ఇవన్నీ "%ఉష్ట్రవ ాాఅసష్త్రతీఖు ాతీఖుసవంష్త్ర జష్ట్రుతీఖ్ఖుఎశ్రీవ ఖఅస ఎఱఅఅసబ =వశ్రీఅష్త్రఱశీబం ×అర్ఱ్బ్ఱశీఅం ఖఅస జుఅసశీషఎవత్ం ాాష్%, 1987" వంటి చట్టాల ఆధారంగా నిర్వర్తించాల్సినవే.ధర్మకర్తలు రాజకీయ లేదా వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి, సమాజ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించాలి. కొన్ని సందర్భాలలో ధర్మకర్తల అధిక జోక్యం వల్ల మతపరమైన సంప్రదాయాలలో అంతరాయం కలగడం, పరస్పర అభిమత రాహిత్యం ఏర్పడడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇది నిష్పాక్షికతకు విఘాతం కలిగించే ప్రమాదం. తమ చర్యలకు, నిర్ణయాలకు జవాబుదారీగా ఉండటం, అవసరమైనప్పుడు వివరణ ఇవ్వడం ముఖ్యం. భక్తులందరినీ సమానంగా చూడటం, ఎటువంటి వివక్ష చూపకుండా వ్యవహరించడం అవసరం. దేవస్థానం యొక్క ముఖ్యమైన విషయాలపై సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకోవడం ప్రధానాంశం. విధులు అలాగే బాధ్యతలు స్థానిక చట్టాలు మరియు దేవస్థానం యొక్క ప్రత్యేక నియమాల ప్రకారం మారవచ్చు. కొన్ని పెద్ద దేవస్థానాలలో ధర్మకర్తల మండలి ఉంటుంది, వారు ఈ బాధ్యతలను పంచుకుంటారు. ఒక అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. చిన్న దేవస్థానాలలో ఒకే ధర్మకర్త లేదా కొద్దిమంది ధర్మకర్తలు ఈ బాధ్యతలన్నింటినీ నిర్వర్తించవలసి ఉంటుంది.దేవస్థాన నిర్వహణలో ధర్మకర్తల పాత్ర పర్యవేక్షణకు పరిమితం కావాలి. నిత్యపూజా విధుల నిర్వహణ, ఆలయ ఉద్యోగుల నియామకం వంటి మతపరమైన అంశాల్లో వారికి శాస్త్రోక్త ఆచారాలను గౌరవించే దృక్పథం అవసరం. ఆలయ ప్రధాన పూజారులు, ఆగమ శాస్త్ర నిపుణులతో సలహా, సహకారం తీసుకొని ముందడుగు వేయాలి.ఇక భక్తుల సహకారంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ఆదాయ వ్యయాల సమాచారాన్ని ప్రజల ముందుంచే ప్రయత్నం చేయడం ద్వారా విశ్వసనీయత పెరుగుతుంది. ధర్మకర్తలు భక్తుల అభిప్రాయాలను వినడం, సమస్యలను పరిష్కరించడం ద్వారా ఆలయాన్ని ఒక సమిష్టి ఆధ్యాత్మిక కేంద్రముగా మార్చగలుగుతారు.ధర్మకర్తల పదవి అధికార లక్షణములతో పాటు పెద్ద బాధ్యతను కలిగి ఉంటుంది. ఇది సేవకు మార్గదర్శకం కావాలి. ధర్మకర్తలు తమ పాత్రను నిష్పక్షపాతంగా, నియమాల ప్రకారం, మతపరమైన సంప్రదాయాలను గౌరవిస్తూ నిర్వర్తించినప్పుడే దేవస్థానాలు నిజంగా "ధర్మస్థానాలు"గా నిలుస్తాయి. వారు మితిమీరిన జోక్యం కాకుండా, నియమిత పరిమితులలోనే పర్యవేక్షణ చేస్తే... ఆ దేవస్థానం భక్తుల విశ్వాసానికి అర్హత గలదు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల జర్నలిస్ట్ కాలమిస్ట్,**
**9440595494**

# బౌద్ధ స్తూపం స్థానంలో బుద్ధ విగ్రహం?

### చారిత్రక పాషాయిగాం వద్ద ఆచరణకు నోచుకునేనా?



ఏప్రిల్ 18...ప్రపంచ వారసత్వ దినోత్సవ సందర్భంగా ధర్మపురి నియోజక వర్గం లోని పాషాయిగాం బౌద్ధ స్తూపం, రెండు దశాబ్దాల క్రితం ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాత వాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. అవిభక్త కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపానికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం "నాగ సింపీయకాయ, జమజో రాగ బ్రహ్మ లేఖలు", స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్న పూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్ట మౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించ బడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. ఇటీవలి కాలంలో బౌద్ధ స్తూపం స్థానంలో బుద్ధ విగ్రహం ఏర్పాటుకై తాజా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిర్ణయం గైకొన్నారు.వెల్గటూర్ మండలం కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారిని ఆనుకొని ఉన్న పాషిగామ బౌద్ధ స్తూపం స్థానంలో సుమారు ఎకరం విస్తీర్ణంలో ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేసేందుకు గత మంత్రి వర్యులు కొప్పుల చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న బౌద్ధ స్తూపం ఉన్న స్థలాన్ని స్థానిక నాయకులు అధికారులతో కలిసి స్థల పరిశీలన జరిపారు. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దం కాలంనాటి ఈ బౌద్ధ స్తూపం స్థానంలో 30 అడుగుల బుద్ధ విగ్రహం తోపాటు 25 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతోపాటు ఇక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ఇదివరకే సమీక్షించారు. ఈ మేరకు ఢిల్లీలో ఈ విగ్రహాల తయారీ పూర్తయినట్లు ఆయన ప్రకటించారు. కాగా ఇక్కడ లభ్యమైన అవశేషాలతో ఇక్కడే పురావస్తు మ్యూజియం ఏర్పాటు చేసి ధ్యాన మందిరం ఇతర బౌద్ధ ప్రాధాన్యత ఉన్న నిర్మాణాలు చేపట్టాలని పలువురు స్థానికులు కోరారు. ధర్మపురి, గూడెం గుట్ట, కోటిలింగాల ప్రాంతాల మధ్యలో ఉన్న ఈ చారిత్రక ప్రాంతంలో అభివృద్ధి చర్యలు చేపడితే పర్యాటక హబ్ లాగా ఏర్పడుతుందని స్థానికులు కోరారు. సాధ్యాసాధ్యాలను బట్టి పూర్తిస్థాయిలో తగిన చర్యలు తీసుకుంటామని నాటి మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకున్న సంతరించుకున్న బౌద్ధ స్తూపం ఉన్న స్థలంలో బుద్ధ విగ్రహం ఏర్పాటు, మ్యూజియం విషయంలో ప్రస్తుత ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకుని ఈ ప్రాంత ప్రాచీనత్వ ప్రాధాన్యతను భావి తరాల ప్రజలు మరిచి పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- రామ కిష్టయ్య సంగనభట్ల...**
**9440595494**

# కనుమరుగు అవుతున్న కట్టడాలు



**అంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవం** (ప్రపంచ వారసత్వ దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు 'భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ', 'రాష్ట్ర పురావస్తు శాఖ'లకు బాధ్యతలు అప్పగించ బడ్డాయి. అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకుల లో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. శ్రీముఖుని కి చెందిన నాణాలను, ధర్మపురి వాస్తవ్యుడైన చారిత్రక పరిశోధకుడు కీర్తిశేషులు సంగనభట్ల నరహరిశర్మ కనుగొన్నాక, శాతవాహన వంశానికి మూల పురుషుడు అనదగిన శ్రీముఖుడు, కోటిలింగాల రాజధానిగా చేసుకొని పరిపాలించాడని రుజువైనాక, చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషా యిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహ నుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీం నగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మ పురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్ని కి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీ యకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరం లో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది.-

**-రామ కిష్టయ్య సంగనభట్ల**
**9440595494**

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: JADCHERLA**
**I.A. No. 721 of 2023**
**IN**
**O.S. No. 97 of 2020**

Between:
M. B. Balram ...Plaintiff
**And**
M.B. Venkata Swamy & others ...Respondents/Defendants

**NOTICE**

**1.** Mogulluru Guru Datta S/o M. Janardhan Chetty, aged 35 years, occ: Pvt Employee, R/o Flat No. 404, Sunrise Towers, Hare Krishna Nagar, 1st Cross Road, near Isckon Temple, Nellore.
...Respondent/Defendant No.40

Where as the Plaintiff filed the above suit against the Respondents/ Defendants for Partition and Separate possession of the Suit Schedule Property, and the same is posted to 30-04-2025 for your appearance. Hence you are requested to appear before this Hon'ble Court on 30-04-2025 at 10.30 A.M, either in your person or through your Advocate, otherwise the matter will be decided in your absence.

**(By the order of the Hon'ble Court)**
**Sd/-**
**K. Thirupathi Reddy M.A, LL.M**
**Advocate Mahbubnagar**
Cell: 9989296453,9059767062


# ముందే వస్తానని.. డుమ్మా కొట్టిన విజయసాయి

- **సిట్ విచారణకు రాలేనంటూ సమాచారం**
- **మళ్లీ ఎప్పుడు వచ్చేది చెప్పని మాజీ ఎంపీ**

**విజయవాడ, ఏప్రిల్17(ఆర్ఎన్ఎ) :** వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతు న్నట్లు సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికా రులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబం ధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయ సాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని నిర్ధారణ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన సిట్.. పలు ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని నిర్ధారించారు. అయితే ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. అయితే మూడు సార్లు కూడా విచారణకు డుమ్మా కొట్టారు. అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్ఆఫ్ చేసిన పరిస్థితి. ఆయన కుటు-ంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయితే మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. మిథున్ రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డిని విచారించాలని భావించిన సిట్.. విచారణకు రావాల్సిందిగా సాయిరెడ్డికి నోటీ-సులు ఇచ్చారు. గతంలో కాకినాడ పోర్ట్ వ్యవహారానికి సంబంధించి సీఐడీ విచారణకు హాజరైన సమయంలో మొత్తం మద్యం కుంభకోణంపై విలేకరుల అడిగిన ప్రశ్నకు సాయిరెడ్డి సంచలనంగా వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని, దానికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు తాను అందిస్తానని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో సాయిరెడ్డికి నోటీ-సులు ఇచ్చిన సిట్ అధికారులు.. విచారణకు వచ్చి తన వద్ద ఉన్న వివరాలు ఇవ్వాల్సిందిగా కోరారు. కొన్ని కారణాల వల్ల ముందు రోజే వస్తారని సమాచారం పంపారు మాజీ ఎంపీ. దీంతో ఈరోజు ఉదయమే విజయవాడ సీపీ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయంలో సిట్ బృందం చేరుకుంది. సీపీ కార్యాలయం బయట కూడా భారీ భద్రతను ఏర్పాటు- చేశారు. అయితే మధ్యాహ్నం 12 అయినప్పటికీ సాయిరెడ్డి విచారణకు రాలేదు. కొన్ని కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, మళ్లీ ఎప్పుడు వచ్చేది సమాచారం అందిస్తానని సిట్ అధికారులకు కబురు పంపారు. విజయసాయిరెడ్డి వ్యవహారంతో సిట్ అధికారులు అవా-క్కై-ూ-కన పరిస్థితి. ముందు రోజే వస్తానని స్వయంగా సమాచారం ఇచ్చి.. మధ్యాహ్నం వరకు కూడా ఎదురు చూసేలా చేసి మరి ఇప్పుడు మళ్లీ రాలేకపోతున్నట్లు- సమాచారం పంపడంపై పోలీసులు ఆరా తీస్తున్న పరిస్థితి..

## పోక్సో కేసుల్లో 20శాతం మంది మైనర్లే

**- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**



**విశాఖపట్టణం, ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని.. ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటున్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటున్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలి. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు చేసుకోవాలి. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలి. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుంది. యువత.. జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దని అనిత సూచించారు.

## యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

**- తెలుగువారికి గర్వకారణమంటూ చంద్రబాబు అభినందన**



**అమరావతి, ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమాన యాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోరీహన్ నాయదుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వ కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోరీహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతో పాటు దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటు-న్నట్లు- సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టీ-జీ భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోరీహన్ నాయుడు ఉన్నారు. అయితే ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి.

## మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

**- మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని**

**అమరావతి,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర వెరీడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు- చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.

## అరటి రైతులను ఆదుకోండి

**- దెబ్బతిన్న ప్రాంతాల్లో ఎంపి మిథున్ పర్యటన**

**కడప, ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** కడప జిల్లా లింగాల మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి పంటలను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎకరాకు 14 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తోందని, ఒక ఎకరా అరటి సాగుకు రైతుకు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష వరకు ఖర్చవుతోందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.14,000 నేలకొరిగిన అరటి చెట్లు తొలగించడానికి అయ్యే కూలీలకు కూడా సరిపోద న్నారు. అరటి రైతులను ప్రభుత్వం అని విధాలుగా ఆదుకోవాలని అవినాష్ రెడ్డి కోరారు. ప్రభుత్వం వెంటనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు- బీమా ఇవ్వాలి. అకాల వర్షాలకు 750 ఎకరాల లో అరటి పంటకు తీవ్ర నష్టం జరిగింది. గత మూడు వారాలలో 2150 ఎకరాలలో అరటి రైతులు నష్టపోయారు. ప్రభుత్వం ఎకరాకు రూ.14 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తోంది. ఒక ఎకరా అరటి సాగుకు రైతుకు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష వరకు ఖర్చవుతోంది. ప్రభుత్వం ఇచ్చే రూ.14000 నేలకొరిగిన అరటి చెట్లు తొలగించ దానికి అయ్యే కూలీలకు కూడా సరిపోదు. పంట నష్టం అంచనా లోపు భూయిష్టంగా ఉందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.

# లిక్కర్ కేసు విచారణలో మిథున్ రెడ్డికి ఊరట

- **లాయర్‌ను అనుమతించాలన్న వినతికి హైకోర్టు ఓకే**

**అమరావతి,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** లిక్కర్ స్కాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది ఇదే కేసులో శుక్రవారం విచారణకు హాజరు కావాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే.. కానీ, ఒకరోజు ముందుగానే సిట్ విచారణకు వస్తానని విజయసాయిరెడ్డి సమాచారం ఇవ్వడం.. సిట్ అంగీకరించడం జరిగిపోయాయి.. అయితే విజయసాయి గురువారం సిట్ విచారణకు డుమ్మా కొట్టారు. మరోవైపు, ఏపీ హైకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డికి స్వల్ప ఊరట దక్కింది.. ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. లిక్కర్ స్కాంలో సిట్ విచారణకు న్యాయవాదిని అనుమతించింది.. అయితే, విచారణ సమయంలో స్టేట్‌మెంట్ రికార్డు చేయటంలో జోక్యం చేసుకోవద్దని ఆదేశాలు ఇచ్చింది హైకోర్టు.. స్టేట్‌మెంట్ ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి లాయర్ కోరగా.. విజిబుల్ సీసీ కెమెరాలు ఉన్న చోట విచారణ జరపాలని న్యాయస్థానం ఆదేశించింది.. కాగా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని కూటమి నేతల ఫిర్యాదుతో విచారణ మొదలు కావటం.. ఓ సిట్ ను విచారణకు నియమించటం.. గత పదినెలలుగా విచారణ సాగుతూనే ఉన్న విషయం విదితమే.. అయితే, కూటమి ప్రభుత్వానికి ఊహించని విధంగా మాజీ వైసీపీ కీలక నేత సాయిరెడ్డి మద్యం కేసులో కర్త, కర్మ, క్రియ మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ చేసిన లీక్స ఏపీ పాలిటిక్స లో ప్రకంపనలు సృష్టించాయి.. అంతేకాదు, మద్యం కేసులో విచారణకు వస్తే తనకు తెలిసిన సమాచారం మొత్తం సిట్ అధికారులకు ఇస్తానని గతంలోనే సాయిరెడ్డి ప్రకటించారు..

# గోశాల వ్యవహారంతో ఉద్రిక్తత

- **భూమనకు సవాల్ విసిరిన టిడిపి**
- **మందీమార్బలం లేకుండా వెళ్లాలని భూమనకు సూచన**
- **భారీగా కార్యకర్తలతో రాకుండా అడ్డుకున్న పోలీసులు**
- **తోక ముడిచాంటూ భూమన ఎదురుదాడి**

**తిరుపతి,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చకు దిగింది. పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. టీడీపీ నేతల ఛాలెంజీపై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ నేతలు గోశాల వద్ద ఉన్నప్పుడే నన్ను అనుమతించాలని అన్నారు. తాను ఒక్కడినే రావడానికి సిద్ధమని.. టీడీపీ నేతలు వెళ్లిపోయాక అనుమతిస్తే ఏం ఉపయోగమని అన్నారు. పోలీసుల బలగాలతో నిర్బంధించడం దారుణమన్నారు. కాగా అంతకుముందు పద్మావతి పురంలో భూమన కరుణాకరరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు భారీగా వెరీహరించారు. గోశాలకు వెళ్లేందుకు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటి సీఎం నారాయణ స్వామి సిద్ధమయ్యారు. దీంతోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపై పడుకుని పోలీసులు తీరుపై నిరసన తెలిపారు.గోశాలల్లో మూగ జీవాల మృతిపై రాజకీయ రగడ జరుగుతోంది. వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలకు గుంపులుగా రావద్దని వైసీపీ నేతలకు తిరుపతి పోలీసుల సూచించారు. గోశాలలో గోవుల మృతికి సంబంధించి కూటమి ప్రజా ప్రతినిధులు.. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సవాళ్లపై పోలీసు శాఖ గురువారం ఈ ప్రకటన విడుదల చేసింది. కార్యకర్తలతో కాకుండా గన్ మెన్‌లతో గోశాలను సందర్శించి, విలేకరులతో మాట్లాడి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వెళ్లిపోవాలని భూమన కరుణాకరరెడ్డికి పోలీసులు సూచించారు. శాంతి ర్యాలీ పేరుతో వందలాది కార్యకర్తలతో కాకుండా గన్ మెన్ లతో గోశాలను సందర్శించి విలేకరులతో మాట్లాడవచ్చని కూటమి ఎమ్మెల్యేలు, నాయకులను పోలీసులు కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే అర్ధరాత్రి నుంచే తనను, తమ నేతలను హౌస్ అరెస్టు చేశారని మాజీ ఛైర్మన్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. యాభై మందికి పైగా పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టారని, తిరుపతి ఎస్వీ గోశాలలోని నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎస్పీతో కూడా ప్రభుత్వం అబద్ధం చెప్పిందని భూమన పేర్కొన్నారు. తమని గోశాల వద్దకు పంపలేదని, అందుకే రోడ్డుపై బైఠాయించామని భూమన చెప్పారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, భూమన పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గోశాల రావాలని సవాల్ విసిరిన వెంటనే నేను సిద్ధం అంటూ చాలెంజ్ స్వీకరించాను. నాతో సహా మా నేతలందరినీ హౌస్ అరెస్టు చేశారు. యాభై మందికి పైగా పోలీసులు నా ఇంటిని చుట్టుముట్టారు. నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారు. మమ్మల్ని వెళ్ళకుండా అడుగుఅడుగునా అడ్డుకున్నారు. నాకు ఫోన్ చేసి గోశాలకు రావాలని ఎమ్మెల్యేలు కోరారు, వస్తానని వారికీ చెప్పాను. నాకు సవాల్ విసిరిన పల్లా శ్రీనివాస్ రాకుండా తోకముడిచారని అన్నారు.గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీ వెరీహన్, ఆరణి శ్రీనివాసులతో పాటు బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి తదితరులు వెళ్లారు. అక్కడి నుంచే భూమన కరుణాకర్ రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని, క్షేత్రస్థాయికి రావాలని కోరారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని భూమనను కోరారు. గోశాలకు వస్తానని భూమన వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో గోశాల వద్ద భారీగా పోలీసులు వెరీహరించారు.

# తిరుమల పవిత్రతకు అపచారం చేసిన వైకాపా

- **ఆనాటి ఘటనలు మరువక ముందే గోశాల వ్యవహారం**
- **వైకాపా నేతల తీరుపై మండిపడ్డ ఆనం**

**నెల్లూరు,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అపవిత్రం చేసేందుకు వైకాపా నాయకులు కంకణం కట్టుకున్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు. గతంలో చేసిన పాపం ఇంకా వారిని వెన్నాడుతోంటే..గోశాల వ్యవహారంతో తప్పిదం కప్పిపుచ్చుకోవాలన్న నాటకాలకు తెరతీసారని మండిపడ్డారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆనం.. వైకాపా నాయకుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. తితిదే పాలకవర్గాన్ని అవమానిస్తూ దూషించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు ఇవ్వడం మానేసి బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. తిరుమల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తిరుమల బ్రహ్మోత్సవాల సమయంలో ఒక రకంగా.. ముక్కోటి ఏకాదశి సమయంలో మరో విధంగా, ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామివారి కల్యాణం సందర్భంగా.. ఇలా ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని లేవనెత్తి అనవసర విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు గోశాలపై పడ్డారు. ఇదంతా చూస్తుంటే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై నిందలు మోపడమే పనిగా పెట్టు-కున్నారని అర్థమవుతోంది. బుధవారం సీపీఐ జాతీయ నాయకులు నారాయణ గోశాలకు వెళ్లారు. అక్కడ ఎలాంటి సమస్యలు లేవు, అంతా సజావుగా ఉందని చెప్పారు. వైకాపా నాయకులు మాత్రం సవాళ్లు చేస్తున్నారు.గోశాలలో కొన్నిసార్లు గోశాలలో సహజ మరణాలుంటాయి. వాటిని కూడా పాలకమండలి, రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి తితిదే ఛైర్మన్‌గా చేశారు. తితిదేను దోచేశారు. ఆలయం నిధులను సీసీ రోడ్ల పేరుతో దోచేశారు. దేవస్థానాన్ని అడ్డుగా పెట్టు-కొని రూ. వందల కోట్లు దోచేశారు. కూటమి ప్రభుత్వాన్ని తప్పుపట్టే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారు. లేదంటే సవాళ్లు విసురుతున్నారు. కరుణాకర్ రెడ్డికి విజ్ఞత లేదు. మీ పునాదులు కదిలిపోయాయి. మీగురించి ఆలోచించే వారు లేరు. ఆచారాలు, తితిదే విధానాల పట్ల తప్పుడు ఆలోచనలు మంచిది కాదు' అని ఆనం హెచ్చరించారు.

# ఎస్సీ వర్గీకరణపై ఏపీ ప్రభుత్వం ఆర్డినెన్స్

- **సిఎస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ**

**అమరావతి, ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆంధప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు- ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

## ప్రొద్దుటూరులో భారీగా నగలు స్వాధీనం

**18 కిలోల ఆభరణాలను పట్టుకున్న పోలీసులు**

**కడప,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో భారీగా బంగారం పట్టుబడింది. ప్రొద్దుటూరు ఆభరణాల తయారీకి, బంగారం క్రయవిక్రయాలకు ప్రతీతి. అయితే 18 కిలోల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆభరణాల విలువ దాదాపు రూ.15 కోట్లకుపైగా ఉంటుందని పోలీసుల అంచనా.గురువారం ప్రొద్దుటూరులోని రామేశ్వరం బైపాస్ రోడ్డులో పోలీసులు.. వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కారులో పలు సూట్ కేసుల్లో భారీగా బంగారాన్ని తరలిస్తున్నట్లు వారు గుర్తించారు. ఆ క్రమంలో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతో పాటు వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత వారిని పోలీసులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా కారులో బంగారాన్ని లెక్కించగా.. 18 కేజీల ఉన్నట్లు లెక్క తేలింది. దీని విలువ రూ. 15 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ బంగారం హైదరాబాద్‌లోని ఓ నగల దుకాణానికి చెందినదని వారు పోలీసులకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ బంగారానికి సంబంధించిన రసీదుల గురించి వారు ఆరా తీస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు తెలియ జేశారు. ఈ నేపథ్యంలో బంగారం నగల దుకాణం వారితో పోలీసులు మాట్లాడుతూన్నారు. బిల్లు ఉన్నాయా? లేదా అంటూ బంగారం దుకాణం యజమానులను ప్రశ్నిస్తున్నారు. ఆదాయపన్ను శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో వాటి విలువను లెక్కించారు. అవన్నీ హైదరాబాద్‌లోని ఓ బంగారం దుకాణానికి చెందినవిగా గుర్తించారు.

## ఎస్వీ గోశాలపై బురదజల్లే యత్నం

**- భూమన తీరుపై మండిపడ్డ టిడిపి ఎమ్మెల్యేలు**

**తిరుపతి,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** ఎస్వీ గోశాలపై వైకాపా నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు- ఉన్నాయని కూటమి నేతలు విమర్శించారు. వైకాపా హయాంలో తితిదేలో ఎన్నో అక్రమాలు జరిగాయన్నారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో కూటమి ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, తితిదే సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. గోశాలకు వెళ్తామని వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి.. మరోవైపు కూటమి నేతలు పరస్పరం సవాళ్లు విసురుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు కల్పించుకుని భారీ సంఖ్యలో కార్యకర్తలు లేకుండా కేవలం గన్‌మెన్లు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే వెళ్లాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో కూటమి నేతలు అక్కడికి వెళ్లారు. మరోవైపు భూమన కరుణాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలతో బయల్దేరడంతో ఇంటివద్దే ఆయన్ను పోలీసులు అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులతో పాటు- తితిదే సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు.అనంతరం అక్కడి నుంచే భూమన కరుణాకర్‌రెడ్డికి వారు ఫోన్ చేశారు.


**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: JADCHERLA**
**I.A. No. 721 of 2023**
**IN**
**O.S. No. 97 of 2020**

Between:
M. B. Balram ...Plaintiff
And
M.B. Venkata Swamy & others ...Respondents/Defendants

NOTICE

**1.** Vibrant Signature Realty India Pvt. Ltd. Rep by Minnakanti Prem Chand S/o M. Anjaneyulu, aged 50 years, R/o 2-37, East Peddi Vari Palem, Parchur, Prakasham Dist., A.P
...Respondent/Defendant No.29

Where as the Plaintiff filed the above suit against the Respondents/ Defendants for Partition and Separate possession of the Suit Schedule Property, and the same is posted to 30-04-2025 for your appearance. Hence you are requested to appear before this Hon'ble Court on 30-04-2025 at 10.30 A.M, either in your person or through your Advocate, otherwise the matter will be decided in your absence.

**(By the order of the Hon'ble Court)**
Sd/-
**K. Thirupathi Reddy M.A, LL.M**
**Advocate Mahbubnagar**
Cell: 9989296453,9059767062

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: JADCHERLA**
**I.A. No. 365 of 2023**
**IN**
**O.S. No. 97 of 2020**

Between:
M. B. Balram ...Plaintiff
**And**
M.B. Venkata Swamy & others ...Respondents/Defendants

**NOTICE**

**1.** Tadicherla Sujatha W/o Tadicherla Bhavan Kumar, R/o H. No. 5-16/2, Challavani Street, Kadiyam Town & Mandal, East Godavari Dist. Andhra Pradesh, 533126.
...Respondent/Defendant No.27

Where as the Plaintiff filed the above suit against the Respondents/Defendants for Partition and Separate possession of the Suit Schedule Property, and the same is posted to 30-04-2025 for your appearance. Hence you are requested to appear before this Hon'ble Court on 30-04-2025 at 10.30 A.M, either in your person or through your Advocate, otherwise the matter will be decided in your absence.

**(By the order of the Hon'ble Court)**
**Sd/-**
**K. Thirupathi Reddy M.A, LL.M**
**Advocate Mahbubnagar**
Cell: 9989296453,9059767062

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: JADCHERLA**
**I.A. No. 365 of 2023**
**IN**
**O.S. No. 97 of 2020**

Between:
M. B. Balram ...Plaintiff
**And**
M.B. Venkata Swamy & others ...Respondents/Defendants

**NOTICE**

**1.** Dara Baby Rani W/o Bhumaiah Dara, aged Major, occ: House Wife, R/o H. No. 9/114/A, Vijaya Balanikethan Road, near Animal Hospital, Tiruvuru, Krishna Dist., A.P 521235.
...Respondent/Defendant No.25

Where as the Plaintiff filed the above suit against the Respondents/ Defendants for Partition and Separate possession of the Suit Schedule Property, and the same is posted to 30-04-2025 for your appearance. Hence you are requested to appear before this Hon'ble Court on 30-04-2025 at 10.30 A.M, either in your person or through your Advocate, otherwise the matter will be decided in your absence.

**(By the order of the Hon'ble Court)**
**Sd/-**
**K. Thirupathi Reddy M.A, LL.M**
**Advocate Mahbubnagar**
Cell: 9989296453,9059767062

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: JADCHERLA**
**I.A. No. 721 of 2023**
**IN**
**O.S. No. 97 of 2020**

Between:
M. B. Balram ...Plaintiff
**And**
M.B. Venkata Swamy & others ...Respondents/Defendants

**NOTICE**

**1.** Pathakamuri Kranthi Kumar S/o Samba Siva Rao, aged 37 years occ: Pvt Employee, R/o H. No. 3-61, Paladugu, Guntur Dist.
...Respondent/Defendant No.37

Where as the Plaintiff filed the above suit against the Respondents/Defendants for Partition and Separate possession of the Suit Schedule Property, and the same is posted to 30-04-2025 for your appearance. Hence you are requested to appear before this Hon'ble Court on 30-04-2025 at 10.30 A.M, either in your person or through your Advocate, otherwise the matter will be decided in your absence.

**(By the order of the Hon'ble Court)**
Sd/-
**K. Thirupathi Reddy M.A, LL.M**
**Advocate Mahbubnagar**
Cell: 9989296453,9059767062

# మున్సిపాలిటీలో.. వ్యాపారుల వద్ద అక్రమ వసూళ్ళు..?









- తై బజార్ వేలం ఎప్పుడో ?
- చెన్నూరు మున్సిపాలిటీ ఆదాయానికి గండి
- రసీదు ఇవ్వకుండా అక్రమంగా వసూళ్లు ?
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్న ప్రజలు ?

**చెన్నూర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** మున్సిపాలిటీకి లభించే ఆదాయం వనరుల్లో ప్రధానమైనది తై బజార్ వేలం. చెన్నూరు మున్సిపాలిటీలో వేల నిర్వహణపై మూడేళ్లుగా సందిగ్ధం నెలకొంది. ప్రతి ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందు జరగాల్సిన వేలంపాట మున్సిపాలిటీలో ఇప్పటివరకు నిర్వహించలేదు. మున్సిపాలిటీలో తై బజార్ ఎడ్ల అంగడి వేలం పాటలకు మోక్షం ఎప్పుడు అని వేలం పాటలో పాల్గొనడానికి పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తూ ఉన్నారు ఈ మున్సిపాలిటీలో వేలం పాటలు లేక మూడు సంవత్సరాలు దాటిపోయింది ఈ సంవత్సరం 2025 మార్చ్ నెలలో జరగాల్సిన వేలం ఇంకా జరగకపోవడంతో మళ్లీ తైబజార్ వేలం ఎందుకు వెయ్యలేదన్న ప్రశ్న తెరపైకి వచ్చింది. ఈ వేలంతో మున్సిపాలిటీకి రావలసిన మార్కెట్ ఆదాయం సగానికి పైగా వసూలు చేసే తాత్కాలిక వ్యక్తుల జేబులకు వెళు తున్నట్టు సమాచారం. గత మూడు సంవత్సరాలుగా ఇద్దరు వ్యక్తులు మున్సిపాలిటీ డబ్బులు వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. మూడు సంవత్సరాలుగా తైబజార్ ఎడ్ల అంగడి వేలంపాట వేయకపోవడం పై ఎవరి హస్తము ఉందని అనుమానాలు వ్యక్తమవుతూ ఉన్నాయి ఈ మున్సిపాలిటీకి ప్రధాన ఆర్థిక వనరు తైబజార్ ఎడ్ల అంగడి వేలం పాట ద్వారా వచ్చే విధులే ఆదాయం అని చెప్పవచ్చు.

చెన్నూరు పట్టణానికి అనుకొని వందలాది గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల లో అధిక శాతం కూరగాయల పండిస్తూ ఉంటారు అలాగే వారం వారం జరిగే ఎడ్ల సంతలో తెలంగాణకు అనుకొని ఉన్న మహారాష్ట్ర నుండి వందల పశువులు చెన్నూర్ ఎడ్ల అంగడి వారం సంతకు వస్తూ ఉంటాయి వాటిని మున్సిపాలిటీకి తీసుకువచ్చి విక్రయిస్తూ ఉంటారు. రోజువారీగా కూరగాయలు ఇతరత్రా వ్యాపారాల ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక ఆదాయం మున్సిపాలిటీ లభిస్తూ ఉంది. తై బజార్ వేలం పాటల ద్వారా పెద్ద ఎత్తున మున్సిపాలిటీకి ఆర్థిక ఆదాయం కూడా సమకూరుతూ ఉంటుంది. మూడు సంవత్సరాలుగా వేలం పాటలు వేయకపోవడం ఒక తాత్కాలిక ఉద్యోగితో ప్రతిరోజు చిరు వ్యాపారుల వద్ద ఎటువంటి రషీద్ లేకుండా డబ్బులు జమ చేయడం ఈ జమ చేసిన డబ్బులకు సరియైన లెక్కలు చూపకపోవడం వెనుక అంతర్యం ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు మున్సిపాలిటీ వేలం పాటలు నిర్వహిస్తి పోటీలో ఎక్కువమంది పాల్గొని మున్సిపాలిటీకి ఎక్కువగా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు వేలంపాట నిర్వహించకపోవడం ఓ ప్రశ్నగా మారింది

**వేలంపాట నిర్వహించకపోవడం వెనుక మున్సిపల్ అధికారులపై ఆరోపణలు..**

మున్సిపాలిటీలో పనిచేసిన గత కమిషనర్లు దినిని పట్టించుకోకపోవడం పై కూడా విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం మున్సిపల్ పాలకవర్గం కాల పరిమితి ముగిసింది. ఇప్పుడు ఉన్నటువంటి కమిషనర్ అయిన వేలం పాటలకు శ్రీకారం చుట్టాలని పట్టణ ప్రజలు పలువురు కోరుతూ ఉన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి కూడా తీసుకు వెళుతున్నారు మరి కొందరు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు కొందరు ఏకంగా సమాచార చట్టం కింద మూడు సంవత్సరాలు ఎందుకు నిర్లక్ష్యం వహించారు అనే దానిపై ఫిర్యాదు చేసేందుకు.సిద్ధమవుతున్నాట్లు సమాచారం. ఏది ఏమైనా ప్రజల ప్రధాన సమస్యలు పరిష్కరించే మున్సిపల్ కార్యాలయం అంతా నా ఇష్టం అనే పద్ధతి అసలు బాగాలేదని పలువురు మండిపడుతున్నారు. ఈ తై బజార్ ఎడ్ల అంగడి వేలం పాట ఉచ్చు ఎవరి మెడకు బిగిసుకుంటుందో అంత చిక్కని ప్రశ్నల మారింది...

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు

- ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ పక్క ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు,అన్యాయంగా ఇల్లు కట్టి డబ్బులు తీసుకోవద్దని సభ్యులు ఐక్యంగా ఉండి ఎంపిక చేయాలిఅని ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు.చేవెళ్ల మున్సిపాలిటీలో ఉన్న కేజీయర్ గార్డెన్ లో ఇందిరమ్మ కమిటీల నాయకులతో నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్ని వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు లకునిరుపేదలకు ప్రథమ స్థానంఉంటుంది న్నారు.కమిటీ సభ్యులలో పెదాలు ఉంటే వారు కూడా అర్హులే అన్నారు. గ్రామాలలో అందరూ సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఐక్యంగా ఉండాలన్నారు. ఎవరుకుండా అన్యాయంగా ఇల్లు కట్టి డబ్బులు తీసుకోవద్దు అన్నారు. 20వరకు లిస్ట్ రెడీ చేసి ఇవ్వాలన్నారు. అధికారులు కూడా కమిటీ సభ్యులు సూచించిన లబ్ధిదారులు అందరికి ఇల్లు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ముడిమ్యాల్ గోనె ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సున్నపు వసంతం, సురేందర్ రెడ్డి, ఆర్డీఓ చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఐదు మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు లెక్క చేయని నీళ్ల ట్యాంకర్లు

- బాలుడి కాలుపైకి ఎక్కించిన వాటర్‌ట్యాంక్
- మద్యం సేవించి ఓవర్ స్పీడ్‌లో వెళ్తున్న డ్రైవర్లు
- భూగర్భజలాలు తీస్తున్న పట్టించుకున్న నాధుడే కరువు





**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** గుమ్మడిదల మండలంలోని ఐడిఏ బొంతపల్లి మున్సిపాలిటీ పరిధి బొంతపల్లి మరియు వీరన్నగూడెంలో భూగర్భ జలాల నుండి నీరును బోరు ద్వారా తవ్వి పరిశ్రమలకు సరఫరా చేస్తూ సొమ్మును దండుకుంటున్న పట్టించుకున్న నాలుడే కరువయ్యాడు.నిత్యం వందల కొద్ది నీళ్ల ట్యాంకర్లు పరిశ్రమలకు తరలిస్తూ ప్రజల ప్రాణాలు సైతం లెక్కచేయకుండా డబ్బులను లెక్క పెట్టుకుంటున్నారు యజమాన్యం ప్రజల ప్రాణాలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ట్రాక్టర్ల డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఓవర్ స్పీడ్ తో ఇష్టానుసారంగా ట్యాంకర్లను నడిపిస్తున్నప్పటికీ ట్యాంకర్ల ద్వారా,ట్రాక్టర్ల ద్వారా నీరును తరలిస్తున్న.!సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం దీనికి నిదర్శనం అని తెలుస్తుంది ! అదే క్రమంలో బీహార్ కు చెందిన సుమారు 6 సంవత్సరాల వయసు గల బాలుడు పై బుధవారం రాత్రి 8 గంటలకు వీరన్నగూడెం వీధుల గుండా మద్యం సేవించి వాటర్ ట్రాక్టర్ ట్యాంకర్ ను నడుపుతూ బాలుడి కుడికాలు పై ఎక్కించగా కాలు విరిగి తీవ్ర గాయాలై హైదరాబాదులోని సూరారం మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఇదేమిటని ప్రశ్నిస్తే పలుకుబడి,రాజకీయ బలంతో వాటర్ ట్యాంకర్ యాజమాన్యం పొంతన లేని సమాధానాలు చెప్తున్నారు. ఇట్టి బాలుడి విషయంలో మాజీ ప్రజా ప్రతినిధులు స్పందించి బాధితుడికి తగిన ఆర్థిక సాయంను అందజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.చుట్టూ ఊర్లలో భూగర్భ జలాలు లేక రైతులు పంటలు పండించలేకుండా ఉన్నారు. ఇక్కడ నీళ్ల పరిశ్రమలు ఉన్నందున భూగర్భ జలాలు పరిశ్రమలకు ఎగుమతి చేస్తూ దందాలు చేస్తున్నారు సంబంధిత అధికారులు పట్టించుకోని వాటర్ ట్యాంకర్ యజమానులకు ఇలాంటివి పునరావృతం కాకుండా ట్యాంకర్ల యజమానులకు తెలియజేయాలని గ్రామస్తులు కోరారు.

# విద్యార్థి దశ నుండి ఈతను పాఠ్యాంశంగా చేర్చి బోధించాలి

- ఈత నేర్చిన విద్యార్థులకు పరీక్షలలో అదనంగా 2 మార్కులు కేటాయించాలి
- సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** విద్యార్థి దశ నుండి ఈతను నేర్చుకోకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు, యువత ఈత కోసం నీటిలోకి వెళ్లి ప్రాణాలు వదిలిన సంఘటనలు వేళల్లో ఉన్నాయని సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలం వచ్చిందంటే చాలు చెరువులు, కుంటలు, నదులలో దిగి విద్యార్థులు, యువకులు ప్రాణాలు కోల్పోతు న్నారు. పిల్లలు నిండు ప్రాణాలను అరికట్టాలంటే విద్యార్థి దశ నుండే ఈతను ఒక పాఠ్యాంశంగా చేర్చి బోధన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈత నేర్చుకుంటే ప్రమాదం జరిగినప్పుడు కాళ్ళు చేతులు ఆడిస్తూ ప్రమాదం నుండి బయటపడవచ్చు, ఈత పై అవగాహన లేని పిల్లలు భయంతో నీరు తాగి మునిగిపోయి ప్రమాదాలకు గురైవుతారని పేర్కొన్నారు.ఆసమయంలో పైన ఉన్న మిగతా తోటి విద్యార్థులు, యువకులు తాడు, కర్ర, చున్నీ, దోతి లాంటి సాధనాలను అందిస్తే నీటిలో మునిగిపోతున్న వారిని కాపాడవచ్చు అనే విధంగా విద్యారులకు బోధించి ఈత పై అవగాహన కల్పించాలన్నారు. పెద్దల సాయంతో ఈత నేర్చుకున్నచో పరీక్ష లలో అధనంగా 2 మార్కులు ఇస్తామని, ప్రభుత్వం ఉద్యోగాల కొరకు ప్రయత్నించే వారికి ఈత విధిగా వచ్చి ఉండాలని నిబంధన పెట్టాలి. విద్యార్థులు యువత ఇతను ఒక సాధనంగా నేర్చుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తే భావిపౌరుల ప్రాణాలను రక్షించగలరని రవీం దర్ ముదిరాజ్ తెలిపారు. ఈ విషయంపై గత 20 సంవత్సరాలుగా పోరాడుతున్న సామాజిక అవగాహనతో పోరాడుతూ గత ముఖ్య మంత్రులు వైస్సార్, కెసిఆర్ లకు, అధికారులకు 30జిల్లాల కలెక్టర్ లకు, ఎంఎల్ఏలకు ఎమ్మెల్సీ, లకు, వినతిపత్రాలు అభ్యర్థనలు అందజేశినా ఫలితం శూన్యం అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోజు ఖమ్మంలో సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ విధంగా ఒక నివేదిక ప్రకారం ఈత ఒక సాధన అని తెలియక రెండు తెలుగు రాష్ట్రాల లో 1000 నుండి 1200 మంది ఇక దేశంలో 30 వేల నుండి 50 వేల మంది విద్యార్థులు, యువకుల ప్రాణాలు కేవలం ఈత రాక చనిపోతున్నారు. ఈతకు వెళ్లిన పిల్లల మరణంతో కన్న తల్లిదండ్రుల కడుపుకోత కలిగిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైన విద్యార్థులు యువతకు ఈతను ప్రత్యేక సాధనంగా నేర్పించుటలో ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రవీందర్ ముదిరాజ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# రైతు సంక్షేమమే.. కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్



**డోర్నకల్/మరిపెడ,ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ అన్నారు. మరిపెడ మండలంలోని తానంచర్ల, బురహన్పురం, ఆనేపురం, అబ్బాయపాలెం, బీచ్ రాజ్ పల్లి, మరిపెడ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో..డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రజా ప్రభుత్వం రైతుల మేలుకోరి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ అదనంగా చెల్లిస్తుందని తెలిపారు.ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగింది.. ఆర్థిక లోటు ఉండడం వలన పూర్తిగా రుణమాఫీ కాలేదన్నారు.అదే విధంగా ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం అందజేస్తున్నాం, మహిళా మణులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడమైనది.ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నాము మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో కల్పించడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలలు 2500 తో పాటు,వృద్ధులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ పథకం కూడా అమలు చేయడానికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ధపాలవారీగా అందజేస్తామని తెలియజేశారు..రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,దళారుల మాటలు విని మోసపోవద్దన్నారు...ఈ కార్యక్రమంలో గుగులోత్ రవి నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు,పాశం నరేష్ రెడ్డి, భరత్ నాయక్,రవి నాయక్,నెహ్రూనాయక్,మచ్చ వెంకట నరసయ్య, పాశం సుధాకర్ రెడ్డి,పేరక రమేష్,లింగన్న, అఫ్జల్, సీత వెంకన్న,ప్రసాద్, ఉపేందర్, శ్రీపాల్ రెడ్డి, రఘ నందన్ రెడ్డి,శశి నందన్ రెడ్డి, గుగులోత్ రమేష్ నాయక్, సత్యనారాయణ, బందు పరశురాములు,సీత వీరభద్రం, ఎల్లయ్య, నల్లు శ్రీకాంత్ రెడ్డి, అగ్రికల్చర్ ఏవో వీర సింగ్, కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో భారీ అగ్ని ప్రమాదం

అల్వాల్, ఏప్రిల్, 17 (నినాదం న్యూస్): అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిమచ్చ బొల్లారంలో ఓ గోదాంలో అగ్నిప్రమాదం సంభవించింది. శుభకార్యాలకు సంబంధించిన అలంకరణ సామగ్రి ఉన్న గోదాంలో అగ్నిప్రమాదం జరగడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం సంభవించి ఉంటుం దని అగ్నిమాపక అధికారులు భావిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేసే ప్రయత్నం చేస్తున్నారు. దాదాపు 6 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో అందులో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. భారీగా మంటలు ఎగిసి పడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

# ఉపాధి హామీ పనులు కొనసాగించాలి

- సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్
- కలెక్టర్‌కి వినతిపత్రం అందజేత



**హుజూర్‌నగర్ (గరిడేపల్లి), ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** ఉపాధి హామీ పనులు కొనసాగించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ కి సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్ వినతి పత్రం అందజేశారు.గురువారం సూర్యాపే ట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సుకి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా యాకుబ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ఈ సంవత్సరం పంట కాలువల పనులు లేకపోవటం వాళ్ళ కూలీలు పట్టణానికి వలస వెళ్లిపోవాల్సి వస్తుందన్నారు.ఉపాధి హామీ కింద రైతుల భూములు సదును చేసుకునే అవకాశం కల్పించాలన్నారు.వరి కోత,గడ్డి మిషన్లు యంత్రాలు రావడంతో కూలీలకు పని లేకుండా పోయిందన్నారు.ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో రాయరాల శ్రీనివాస్,దోసపాడు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న బీజేపీ



- ఈడీని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్న మోదీ
- కక్ష్యపూరిత రాజకీయాలకు తెరదించుతాం
- నీలం మధు ముదిరాజ్
- హైదరాబాద్ ఈడి ఆఫీస్ ఎదురుగా టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా
- కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొన్న నీలం



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** సిబిఐ, ఈడి లాంటి దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రతిపక్షాల నాయకుల పై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంట స్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ఆరోపిం చారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమా ర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఈడి కార్యా లయం ఎదుట చేపట్టిన భారీ నిరసన కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్సీల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లా డుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఈడి ని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయిస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతూ ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. అడ్డగోలుగా బ్యాంకుల్ని ముంచిన కార్పొరేట్ వ్యాపారస్తులకు మద్దతునిస్తూ వారిని దేశం దాటిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలను నిండా ముంచుతుందన్నారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రతిపక్ష నాయకుల పై తప్పుడు కేసులు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగడతా మన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుల పై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సీఐ చేయూత



మహేశ్వరం, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): మహేశ్వరం మం డలం మన్సాన్పల్లి గ్రామంలో బైరమోని శేఖర్, లక్ష్మమ్మ దంపతులిద్దరికీ డిసెంబర్ 13వ తారీకు శంషాబాద్ మండలం గొల్లపల్లి దగ్గర యాక్సిడెంట్‌లో భార్యాభర్తల ఇద్దరూ కాళ్లు విరిగాయి. ఈ తరుణంలో వారికి ముగ్గురు కుమారులుండగా.. మొదటి కుమారుడు శివ మహేశ్వరంలో షాపులో పని చేస్తానని తిరుగుతుంగా.. షాపు యజమానులు పోలీసు వారు చెబితే పెట్టుకుంటామని సమాదానం ఇచ్చారు. ఇద్దరు పిల్లలు మహేశ్వరం సిఐని కలవగా.. సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మధుసూదన్ మానవత దృక్పథంతో స్పందించి వాళ్లు నివాసముంటున్న మనసాన్పల్లిలో ఇంటికి వెళ్లి పరామర్శించి తినడానికి బియ్యము, సరుకులు, పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా వారి పిల్లలకి పనికి పంపించవద్దు అని చెప్పారు. నేటి బాలలే రేపటి భావి భారతపౌరులు, పిల్లలు గొప్పగా చదువుకోవాలి, వారికి చదువుకోవడానికి సహకరిస్తామని, సీఐ వెంకటేశ్వర్లు మానవత్వం చాటుకున్నారు. అదేవిధంగా గ్రామ పెద్దలతో మాట్లాడి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. దత్తునాయక్ నేనావత్ రాజు నాయక్, డి.శివకుమార్ నరసింహ యాదవ్, మర్యాద రాఘవేందర్ రెడ్డి, రవినాయక్ పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**రెవెన్యూ సదస్సు ప్రారంభించిన ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఖమ్మం, ఏప్రిల్17( నినాదం న్యూస్ ):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని ఇం చార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. గురువారం నేలకొండపల్లి మండలం నాచేపల్లి రైతు వేదికలో చేపట్టిన రెవెన్యూ సదస్సును ఇంచార్జ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ సమ స్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తొలగించేందుకు, జవాబు దారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, ఆర్ఓఆర్ మార్పులు, చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉం దన్నారు. హక్కుల రికార్డులో తప్పుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుం దన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమిం చిన మ్యూటేషన్ చేసి రికార్డులో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కా రానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూ దార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులను మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండో మెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరకు, భూమి హక్కులు ఉండి రికార్డుల్లో లేనివారు హక్కుల రికార్డుల్లో నమోదు చేయించు కోవడానికి కొత్త చట్టం వచ్చి న సంవత్సరంలోగా దరఖాస్తు చేసు



కోవాలని ఇం చార్జ్ కలెక్టర్ అన్నారు. గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 113 దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు, రశీదులు అందజే శారు. రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సందర్శించి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరి శీలించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చినవి, ఏ ఏ సమ స్యలు ఎక్కువగా వస్తున్నవి అడిగి తెలుసుకున్నారు. రైతులకు చట్టంపై అవ గాహన కల్పించి, వారి సమస్య పరిష్కారంపై భరోసా కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఎస్డీసి, పాలేరు నియో జక వర్గ ఇంచార్జ్ అధికారి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంక టేశ్వర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రోటోకాల్‌ను అనుసరించరా?

- దళిత కేంద్ర మాజీ మంత్రి జి వెంకటస్వామి ని కించపరుస్తారా.?
- శిలాఫలకం తొలగించడం పద్ధతి కాదు.
- ఎస్సీ, ఎస్టీ జాతీయ, కార్మిక, ఫెడరేషన్ నాయకుడు నూతుల నరేందర్ డిమాండ్



**జిన్నారం/ పటాన్ చెరు ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** నాటి 1995 సంవత్సరంలో అప్పటి మెదక్ జిల్లా పటాన్చెరు మండలం బీడీఎల్ పరిశ్రమ ముందు ఎన్నో ఆటంకాలు ఎదురైనా, ఎంతోమంది బెదిరింపులకు పాల్పడ్డా, వెరవకుండా పోరాడి ఏర్పాటు చేసుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని తొలగించి ఆ విగ్రహం స్థానంలో అంబేద్కర్ నిలబడి ఉన్న విగ్రహం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నా అప్పటి శిలాఫలకం తొలగించి నూతన శిలాఫలకం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ జాతీయ కార్మిక ఫెడరేషన్ నాయకుడు నూతల నరేందర్ నిరసన వ్యక్తం చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం బిడిఎల్ భానూర్ లో ఆయన మాట్లాడుతూ 1995 సంవత్సరంలో బీడీఎల్ పరిశ్రమ ముందు అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయ తలచి సుమారు 170 మంది బీడీఎల్ అధికారులు, కార్మికులు ఏకమై అధికారులు రూ 500 చొప్పున, కార్మికులు రూ 250 చొప్పున వారి వేతనాల్లో నుంచి సమకూర్చుకొని ఎన్నో ఆటుపోట్లను ఎదురు నిలిచి, బెదిరింపులకు తట్టుకొని అప్పటి కేంద్ర మంత్రి జీ. వెంకటస్వామి చేతుల మీదుగా గద్దర్ సూచనల ప్రకారం నడుచుకుంటూ ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఆ విగ్రహాన్ని బీడీఎల్ పరిశ్రమలో విధులు నిర్వహించిన ఓ అధికారి కళాకారుడు తన స్వహస్తాలతో తీర్చిదిద్దాడని ఆయన తెలిపారు.జి.వెంకటస్వామి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసిన ఎస్సీ,ఎస్టీ,బీసీ లకు ఉపాధి అవకాశాలు కల్పించారని,పబ్లిక్ సెక్టార్ ప్రైవేటు బి.డి.ఎల్ పరిశ్రమకు పర్మ ఆర్డర్లు ఇప్పించారని అలాంటి వ్యక్తి పేరు తొలగించడం శోచనీయమని అన్నారు. అయితే ఇప్పుడు కొందరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలబడి ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న కారణం చూపి అందుకు రాజకీయ రంగు పులిమారని ఆయన ఆరోపించారు. ఈ విగ్రహం ఏర్పాటు లో భానూర్ సర్పంచ్ సుమారు ఐదు లక్షల నగదు ఇచ్చినట్లు సమాచారం ఉందని ఆయన తెలిపారు. అయితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలబడి ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఒకవేళ ఏదో కారణం చూయించి అప్పటి శిలాఫలకాలను తొలగిస్తే మాత్రం సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఉన్న విగ్రహాన్ని తొలగించి నూతన విగ్రహం ఏర్పాటు చేయాలనుకున్న వారికి ప్రోటోకాల్ నిబంధనలు తెలియవా అని ఆయన ప్రశ్నించారు. అప్పుడు విగ్రహం ఏర్పాటు చేసే సమయంలో అగ్రవర్ణాల వారి తీవ్ర వ్యతిరేకతల మధ్య అన్ని సమస్యలను పరిష్కరించి విగ్రహం ఏర్పాటు చేసిన వారి పేర్లు తెలపకపోగా చేయాలనుకోవడం సహించరాని విషయమని ఆయన ఆరోపించారు. దీనిపై త్వరలో బీడీఎల్ పరిశ్రమ యాజమాన్యం పై ఇప్పుడు నూతన విగ్రహం ఏర్పాటు పేర రాజకీయం చేస్తున్న వారిపై లోక్ సత్తాక్టర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయునున్నట్లు ఆయన తెలిపారు. ఇకనైనా అందరినీ కలుపుకొని ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ పాత శిలాఫలకం తొలగించకుండా నూతన విగ్రహం ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామని అన్నారు. అలా కాకుండా పాత శిలాఫలకం తొలగిస్తే మాత్రం ఫిర్యాదులు, నిరసనలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## మద్యానికి బానిసై రైలు కిందపడి ఆత్మహత్య



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులు పెరగడం తో తీవ్ర మనస్థాపన చెంది ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకుంది. హుజురాబాద్ పట్టణంలోని మామిండ్ల వాడకు చెందిన పొట్ట బత్తిని సురేందర్(69) అనే వ్యక్తి మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో జీవితం పై తీవ్ర మనస్తాపం చెంది జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీ పంలో గల ట్రాక్పై రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య సావిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

## బడిబాట కరపత్ర ఆవిష్కరణ






**మల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** బడిబాట కరపత్ర మల్లాపూర్ మండలం మొగలిపేట గ్రామంలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో బడిబాట ర్యాలీ నిర్వహిం చారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు బబ్బూరి రాజేంధర్ వారి ఇద్దరు పిల్లలను పాఠశాలలో చేర్పిస్తున్నట్టు తెలిపారు. బడిబాట లో గ్రామం నుండి 5 అడ్మిషన్లు రావడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వి డి సి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ మహబూబ్ ఖాన్, వీడిసి సభ్యులు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు , పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు .

## వరంగల్‌లో దారుణం

**- మూడేళ్ల చిన్నారిపై లైంగికదాడికి యత్నం**

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** వరంగల్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన యువకుడు మూడేళ్ల చిన్నారిపై లైంగికదాడికి యత్నించాడు. పాప ఏడవడంతో గమనించిన స్థానికులు రంజాన్‌ను పట్టుకుని దేహాశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఉత్తరప్రదేశకు చెందిన రంజాన్ కూలీ పనుల కోసం గిర్మాజీ పేటకు వచ్చి అద్దెకు ఉంటున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే పక్కనే ఉన్న మూడేళ్ల బాలికపై అతడి కన్ను పడింది. ఎవరూ లేని సమయంలో ఆ బాలికపై లైంగిదాడికి యత్నించారు. బాలిక ఏడ్వడంతో స్థానికులు అక్కడకు చేరుకుని అతడిని పట్టుకొని చితకబాదారు. అనంతరం ఆ వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. నిందితుడిపై ఫోక్సో, అత్యాచారంతో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

## మరిపెడ బజాజ్ షోరూంలో ఘరానా మోసం

- నాణ్యతలేని స్పేర్ పార్ట్స్అమ్మకం
- కస్టమర్ల గోడును పట్టించుకోని బజాజ్ షోరూం యాజమాన్యం




**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** మరిపెడ బంగ్లా బజాజ్ షోరూంలో నాణ్యతలేని బయట ఆటోమొబైల్ షాపులో దొరికే స్పేర్ పార్ట్స్ ను షోరూం స్పేర్ పార్ట్స్ అన్ని ఎమ్మార్పీ రేట్ కంటే అధిక ధరకు అమ్ముతున్నారని టు వీలర్ కస్టమర్లు వాపోతున్నారు. మరిపెడ బంగ్లా లో బజాజ్ బైక్ షోరూం నందు కొత్త బైక్ లు సేల్స్ చేస్తున్నారు.కానీ బైక్ సర్వీసింగ్ కోసం వెళ్తే స్పేర్ పార్ట్స్ అనేది షోరూంలో నుండి కాకుండా బయట లిఆటోమొబైల్లి షాప్ నుండి తీసుకువచ్చి షోరూం స్పేర్‌పార్ట్స్ చెప్పి నాణ్యత లేనివి కంపెనీ ఎమ్మార్పీ రేట్ కంటే అధిక బిల్లులు వేస్తూ కస్టమర్లను మోసం చేస్తున్నారాని ఓ కస్టమర్ తన ఆవేదనను వ్యక్తం చేశారు.. కాబట్టి మరిపెడ బంగ్లాలో అన్ని బైక్ షోరూంలో స్పేర్ పార్ట్స్ అనేవి కచ్చితంగా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని మరియు కస్టమర్లను మోసం చేస్తున్న ఇలాంటి షో రూమ్ లపై ప్రజలు దృష్టి సారించి మోసపోకూడదన్నారు.సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలి మోసపోయిన కస్టమర్లు కోరుకుంటున్నారు..

## అయ్యప్ప ఆలయ కార్యదర్శి జయందర్ తన పద్ధతి మార్చుకోవాలి

- భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే సహించేది లేదు..
- సీనియర్ అయ్యప్ప స్వామి భక్తులు అయిత విజయ్ కుమార్



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** జమ్మికుంట అయ్యప్పస్వామి దేవాలయం అధ్యక్షునిగా తనకు తాను ప్రకటించుకున్న కార్యదర్శి సిరిమల్లె జయం దర్ భక్తుల పట్ల గురుస్వాముల పట్ల అమర్యాదగా అనుచితంగా ప్రవర్తించడాన్ని అయ్యప్ప గురుస్వాములుగా భక్తులుగా మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని సీనియర్ అయ్యప్ప స్వామి భక్తుడు గీతా విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విషు పర్వదిన సందర్భంగా గత 36 సంవత్సరాలుగా అయ్యప్ప దీక్ష తీసుకుని ఎంతోమందికి శబరిమల అయ్యప్పస్వామి దర్శనం చేయించిన ఇమ్మడి భాస్కర్ గురుస్వామి ఆలయానికి దర్శనము కోసం పోగా ప్రసాదం పెట్టకపోగా ప్రశ్నించిన భాస్కర్ గురుస్వామిని జయంధర్ ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించాన్ని అయ్యప్పస్వామి భక్తులైన మేము ఖండిస్తున్నాం.

జయంధర్ తన అనుచరులచే వాట్సప్ గ్రూప్లలో భాస్కర్ గురుస్వామిని బెదిరింపులకు గురిచేయడం రాత్రి భాస్కర్ గురుస్వామి ఇంటి ముందు అలజడి సృష్టించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నాము. సిరిమల్లె జయంధర్ అయ్యప్ప ఆలయానికి కార్య దర్శిగా ఉంటూ అధ్యక్షుడైన యాంసాని కృష్ణ మూర్తి రాజీనామా చేశాడని చెబుతూ తనకు తానుగా అధ్యక్షునిగా ప్రకటించుకున్నారు. కార్యవర్గ సమావేశము పెట్టకుండా తానే అధ్యక్షుడిగా ప్రకటించుకున్నాడు.అయ్యప్ప ఆలయ నిర్మాణానికి సంబంధం లేకుండా ఉన్న వ్యక్తులను పదవులిచ్చి గతంలో లక్షలాది రూపాయలు చందాలిచ్చిన వారిని ఆలయంలో జరిగే ఉత్స వాలకు సైతం ఆహ్వానించడం లేదు. జయంధర్ వైఖరి ప్రశ్నించలేని జమ్మికుంట పట్టణానికి చెందిన అయ్యప్పస్వామి భక్తులు ఆలయ నిర్మాణానికి సహకరించిన వారు సైతం ఆలయానికి పోక తమలోతాము బాధ పడ్తున్నారు. ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలతో పాటు వచ్చిన చెందాలు లెక్కలు కూడా తమకు తెలపడం లేదని కార్యవర్గ సభ్యులు సైతం అతని ప్రశించలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రశ్నించిన వారిని ఏదో విధంగా అవమాన పరుస్తూ గుడికి రాకుండా చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు.జమ్మికుంట పట్టణంలో అయ్యప్ప స్వామి దీక్షలు గత 18 సంవత్స రాలుగా పైగా తీసుకున్న భక్తులు గురు స్వాములు ఎంతోమంది ఉన్నారు. వారందరూ కూడా జయేందర్ వైఖరి చూడలేక ఆలయా నికి పోలేక తమలోతామే మదన పడుతున్నారు.

ఇకనైనా సిరిమల్లె జయంధర్ తన వైఖరిని మార్చుకొని కార్యవర్గ సమావేశం పెట్టి అధ్యక్షున్ని ఎన్నుకోవాలని కోరుతున్నాము. గత కార్యవర్గంలో మరణించిన వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నాం.లేనిచో జయంధర్ వైఖరికి నిరసనగా ఆలయంలో నిరసన తెలుపుతామని తెలియ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు గురుస్వాములు అయిత విజయ కుమార్, గందె రాజు, యాద సతీష్,ఆకినపల్లి మురళి, మద్ది రాజన్న,ముక్కశివప్రసాద్,కొండ్ల పాపయ్య, ఇమ్మడి రాము, బచ్చుశివకుమార్, యాంసాని సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సమాజ భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

**జిల్లా విద్యాధికారి రాము**



**వెల్గటూర్,ఏప్రిల్17(నినాదం న్యూస్):** ప్రభుత్వ సహకారానికి తోడు సమాజ భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమై పురోగతి సాధిస్తాయని జిల్లా విద్యాధికారి కే. రాము పేర్కొన్నారు.వెల్గటూరు మండలంలోని పాశిగామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బడిబాటకు సంబంధించి కరపత్రాలను ముద్రించి స్థానికులతో కలిసి జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా, విద్యార్థులలో దాగి ఉన్న కళా ప్రతిభ, సృజనాత్మకత బహిర్గతమయ్యేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు జిల్లా విద్యాశాఖ తరఫున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి చేరుకున్నానని తన బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యా బోధన అందుతుందని పేర్కొన్నారు. పాశిగామ ప్రాథమిక పాఠశాల జిల్లాలో ఆదర్శ పాఠశాలగా నిలిచేలా తమ వంతు జిల్లా విద్యాశాఖ నుంచి తగిన తోడ్పాటును అందిస్తామన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సభకులను అలరించాయి. పాఠశాల విద్యార్థులకు తరగతుల వారీగా ఆకర్షణీయమైన రంగులలో ప్రైవేటుకు దీటుగా ధ్రువపత్రాలను ముద్రించి పంపిణీ చేశారు.అధికారుల చేతుల మీదుగా తమ పిల్లలకు వీటిని పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు మురిసిపోయారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి కొక్కుల రాజేష్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాం రెడ్డి, ఎంఈఓ బోనగిరి ప్రభాకర్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంపీ ఓ జక్కుల శ్రీనివాస్, ఎండపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, పాఠశాల సహ ఉపాధ్యాయుడు చిప్ప మహేష్, సి ఆర్ పి వైద్య వెంకటేష్, మాజీ సర్పంచ్ బొప్పు తిరుపతి, స్థానిక నాయకులు గోపతి నరేష్, బర్పటి జనార్ధన్, కాంద్రపు మహేష్, పందిగిరి రమేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ పెండింగ్ అద్దె బిల్లులు, బకాయిలను విడుదల చేయాలి

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్, ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** గత రెండున్నర మూడు సంవత్సరాలుగా బీసీ కాలేజీ హాస్టల్ లో అద్దె భవనాలు పేరుకపోయి బిల్లులు రాక అద్దె భవన యజమానుల నుండి బీసీ సంక్షేమ హాస్టళ్లను ఖాళీ చేయాలని బిల్లులు చెల్లించని పక్షంలో వేరే భవనాలను చూసుకోవాలని హాస్టల్ లపై భవన యజమానులు ఒత్తిడి తీసుకువస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పేరుకుపోయిన అద్దె బిల్లుల బకాయిలను విడుదల చేయాలని బీసీ సంఘం పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎగ్జామ్స్ నడుస్తున్న తరుణంలో మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి అద్దె కిరాయిలు రాక భవన యజమానులు ఖాళీ చేసే విధంగా సంక్షేమ హాస్టల్ లపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న సొంత హాస్టల్ భవనాలను నిర్మించాలని ప్రభుత్వ స్థలంలో కాలేజీ హాస్టల్ భవనాలను కొత్త వాటిని నిర్మించినట్టయితే ప్రభుత్వానికి ఈ బిల్లులు ఎంతగానో తగ్గినట్టు అవుతుంది. నెలకు లక్షలాది రూపాయలు అద్దె భవనాలకు చెల్లించడం వల్ల ఆ డబ్బు సొంత భవనాలకు ఉపయోగించినట్టయితే మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకుంటున్నటువంటి హాస్టళ్లకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడానికి వీలుంటుందన్నారు. ప్రభుత్వం అద్దె భవనాలకు బదులుగా బీసీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని లేనియెడల పెద్ద ఎత్తున మంత్రుల కార్యాలయాలు, ఎమ్మెల్యేల కార్యాలయాలు,కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొనీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు నార్ల శ్రీకాంత్, అశ్విత్ గౌడ్,సూర్య ,కొలనూర్ భార్గవ్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు నెలలుగా పంచాయితీ కార్మికులకు జీతాలు ఇవ్వలేదు

- ప్రతి నెల జీతాలు తీసుకునే మంత్రులు

ఎమ్మెల్యే లకు కార్మికుల గోడు పట్టదా.?

- తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)
- ఉపాధ్యక్షుడు శ్రీనివాస్



**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 17,(నినాదం న్యూస్):** మేడ్చల్ ,షామీర్పేట్ మూడుచింతపల్లి, మండలం వున్న గ్రామపంచాయతీ కార్మికులకు బకాయిలు ఉన్న జీతం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ. ఐదు నెలలుగా జీతం లేకుండా కార్మికులు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. రోజు వారు ఖర్చులు, స్కూల్ ఫీజు, ఇంటి కిరాయిలు, నిత్యఅవస సరుకులు కొనాలన్నా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఐదు నెలలు గడవడం అంటే ఎంత ఇబ్బంది పెడుతున్నారని ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఎమ్మెల్యేలు ఐదు నెలలు జీతాలు తీసుకోకుండా పనిచేస్తున్నారా అని అయన ప్రశ్నించారు?? అంబేద్కర్ జయంతి రోజు నేను దళితుల కోసం కష్టపడుతున్నానని చెప్పిన ముఖ్యమంత్రి దళితులైన గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలల జీతాలు ఇవ్వడం మర్చిపోయారని వెంటనే ఐదు నెలలు పెండింగ్లో ఉన్న కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు రాష్ట్రంలో ఏ అధికారి అయినా జీతాలు లేకుండా పనిచేస్తున్నారా.? ఏ అధికారిని అడిగిన పని చేయమని చెప్తున్నారు తప్ప జీతాలు కొరకు ఎవరు చెప్పడం లేదు... ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ గ్రామపంచాయతీ కార్మికుల నాయకులు సుధాకర్, ఆరోగ్యం, ప్రశాంత్, శ్రీనివాస్, కృష్ణ, రాములమ్మ తో పాటు గ్రామపంచాయతీ కార్మికులు హాజరయ్యారు.

## అంబేద్కర్ కూడలిని జంక్షన్ చేయాలని కలెక్టర్ కు వినతి




**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలిని జంక్షన్ చేయాలని భీమదేవరపల్లి మండలంలోని దళిత సంఘ నాయకులు ప్రజా సంఘ నాయకులు హన్మకొండ జిల్లా కలెక్టర్ కు,ఆర్డీవో లను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది జరిగినది. ఎల్కతుర్తి మెదక్ జాతీయ రహదారి పనుల్లో భాగంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి బస్టాండ్ లో పెట్టేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న క్రమంలో గురువారం రోజు మండలం దళిత ప్రజాసంఘాల నాయకులు జిల్లా ఉన్నతాధికారులైన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఆర్డిఓ రాథోడ్ రమేష్ లనుకలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాలా ప్రకాష్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం జేఏసీ చైర్మన్ ద్యగల సారయ్య కవ్వ లక్ష్మారెడ్డి జెఏసి హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ వెంకటస్వామి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి హుస్నాబాద్ మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం అంబేద్కర్ సంఘ నాయకులు మాడుగుల ఈశ్వరయ్య బీసీ సంఘ నాయకులు వేముల జగదీష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా మార్చాలి




**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలము ములుకనూరు లోని బాలుర ఉన్నత పాఠశాలలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు డి .రవీందర్ అధ్యక్షతన డిటీఎఫ్ మండల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్నింటిని సెమిరెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి,విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం, పుష్టికరమైన మధ్యాహ్నబోజనం,సాయంత్రం స్నాక్స్ పాలు ఇచ్చి పాఠశాలలోనే హోంవర్క్ చేపించిన అనంతరం విద్యార్థులను ఇంటికి పంపే విధానం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 5 డి .ఎ.లు వెంటనే విడుదల చేయాలని,01.07.2023 నుండి అమలయ్యే విధంగా పీఆర్సీ పై చర్యలు చేపట్టాలని, ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఖాళీగా ఉన్న ఎంఈఓ, డైట్ లెక్చరర్స్ ప్రమోషన్లను ఇవ్వాలని కోరారు.ప్రతి వేసవిలో ఉపాధ్యాయుల ప్రమోషన్లు,బదిలీలు చేపట్టాలని అందుకు బదిలీ కోడ్ రూపొందించాలని, కేజిబీవీ ఉపాధ్యాయులకు మరియు ఇతర ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని,పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ సరిపడ పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ యూనిఫార్మ్, అందజేయాలేని ఉపాధ్యాయ ఉద్యోగ,పెన్షనర్‌లు అందరికీ నగదురహిత వైద్యం అందించడానికి చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల నవీన్ కుమార్,జిల్లా కౌన్సిలర్లు డా.కిషన్,గౌర్రె చిరంజీవి,కమిటీ సభ్యులు ప్రేమ్ కుమార్, జె.స్వప్న, రాజ్ కుమార్,కిరణ్,కమలాకర్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల కుటుంబానికి అండగా...



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** వారు విడిపోయి 31 ఏళ్లు. అయినా స్నేహ బంధానికి విలువచ్చారు. తమ చిన్ననాటి స్నేహితుడు కుటుంబం కష్టాల్లో ఉండటం చూసి చలించారు.అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం గ్రామానికి చెందిన సుంకర వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్య కారణంతో మరణించాడు.1993-94 సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి స్నేహితులందరు కలిసి వెంకటేశ్వర్లు కుటుంబానికి అండగా 23,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వెంకటేశ్వర్లు భార్య అయిన సుంకర సౌజన్యకు గురు వారం అందించారు.అనంతరం స్నేహితులు మాట్లాడుతూ సుంకర వెంకటేశ్వర్లు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో బెల్లంకొండ ఏడుకొండలు, మందడి రాఘవరెడ్డి,మాదాసు వీరయ్య,నాగిరెడ్డి,ఎస్.కె మౌలాలి పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు వివాహ ఆహ్వానపత్రిక అందజేత



నాచారం ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) : ఈ నెల 20వ తేదీన తన కుమారుడు వివాహానికి రావాల్సిందిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని బంజారాహిల్స్ నంది నగర్ లోని నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

## ప్రొఫెసర్ శ్రీనివాస్‌కు సన్మానం



నాచారం ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) : సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్‌ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా, ఆరోగా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అకాడమీలో వైస్‌ఛాన్సలర్‌గా ఆయన ప్రస్తుతం కొనసాగుతున్నారు. శాతవాహన, పాలమూరు విశ్వవిద్యాలయాల్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గాను బాధ్యతలు నిర్వర్తించారు. వీసీగా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు. ఆయన అనుభవం గిరిజన విశ్వవిద్యాలయం పురోభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

- వాటర్‌ప్లాంట్ వితరణ చేసిన స్యాన్‌ప్యూర్ సిస్టమ్ కంపెనీ



జిన్నారం/ పటాన్‌చెరు, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల పరిధిలోని చెట్లపోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్యాన్ పూర్ సిస్టమ్ పరిశ్రమ వారి ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను పరిశ్రమ ప్రతినిధులు సుదీప్ సంగమేశ్వరన్, నేకర్ బస్వా రాజ్ తో కలిసి ప్రారంభించారు. సుమారు రూ.3 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను పరిశ్రమ ప్రతినిధుల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు త్రాగు నీటి కోసం అందజేశారు. ఈ ప్లాంట్ ప్రారంభ సమావేశంలో పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ...విద్యార్థులు ప్రాథమిక దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి మాట్లాడుతూ.. విద్యార్థుల తాగునీటి కోసం అడిగిన వెంటనే పాఠశాలకు 1000 లీటర్ల సామర్థ్యం గల ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ చేసిన మన స్యాన్ ప్యూర్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జీఎం రాజశేఖర్ రెడ్డి, ప్రదీప్ కుమార్ హెచ్ఆర్, రాజ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, ఉపాధ్యాయులు షాకీర్ హుస్సేన్, శ్యాంసుందర్, సుభాస్కర్, వేణుబాబు, జగదీష్, డైరెక్టర్లు సుదీప్ సంగమేశ్వరన్, నేకర్ బస్వరాజ్, జీఎం రాజశేఖర్ రెడ్డి, హెచ్ ఆర్ ప్రదీప్ కుమార్, ఫైనాన్స్ హెడ్ రాజ్ కుమార్, కాశీనాథ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## బలవర్ధక ఆహారంతోనే క్షయవ్యాధి నివారణ

- జెఎంసి ప్రైమరీ హెల్త్‌సెంటర్ డాక్టర్ సుష్మ



జవహర్‌నగర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): బలవర్ధకమైన పౌష్టిక ఆహారంతోనే క్షయ వ్యాధిని నివారించవచ్చునని దగ్గు తుమ్ములు వచ్చినప్పుడు క్షయ వ్యాధిగ్రస్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుష్మ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం టివి ముక్ భారత కార్యక్రమంలో భాగంగా పాన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ క్షయ బారిన పడిన వ్యక్తులకు సరైన చికిత్స అందించకుంటే కుటుంబంలో ఇతరులకు సోకే అవకాశాలు ఉన్నాయని అవగాహనతోనే క్షయవ్యాధిని నివారించవచ్చునని అన్నారు. అనంతరం 30 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ ప్రమీల, టీవీ సూపర్వైజర్ ఫాతిమా, సిబ్బంది జైహింద్, రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



అల్వాల్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారంలోని సురేష్ సేవా సమితి వారు ఆదివారం 20వ తారీకు రోజున ఏర్పాటు చేయనున్న చలివేంద్రాన్ని తమ హస్తాలతో ప్రారంభోత్సవం చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే గారికి ఆహ్వాన పత్రికను అందజేస్తూ కోరారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి సామాజిక సేవకులకు నా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు అన్నారు. ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ మే నెలలో ఎండ తీవ్రతని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తుంటామని దారిన వెళ్లే బాటసారులు మచ్చ బొల్లారం మార్కెట్లోని దుకాణదారుల కు ఉపయోగకరంగా ఉంటుందని ఈ సంవత్సరం 25వ సంవత్సరము కావడంతో సూర్య భగవానుని పూజా కార్యక్రమం అన్న ప్రసాదం వితరణ చేయుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, శరణగిరి విజయ్, బాలేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు



అల్వాల్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): గౌతమ్ నగర్ డివిజన్‌లోని వెంకటేశ్వర నగర్‌లోని శాంతినికేతన్ హైస్కూల్‌లో జరిగే కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డేకు గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు పట్టబద్రులు అయి అలరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ చిన్నారులు కొత్త దశలోకి అడుగుపెడుతున్నందుకు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చటి తెలంగాణను ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే..

- జవహర్‌నగర్ నా గుండెకాయ లాంటిది.. ఎప్పటికీ రుణపడి ఉంటా..
- మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి





జవహర్‌నగర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): కరోనా కంటే డేంజరస్ గా కాంగ్రెస్ ప్రభుత్వం తయారయిందని రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కనుమరుగైందని పేద ప్రజలకు పనులు దొరక్క పోవడంతో అప్పుల పాలవుతున్నారని బి ఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలు ఆనందంగా ఉన్నారని పచ్చని తెలంగాణను కాంగ్రెస్ 16 నెలల్లోనే కాకా వికలంగా మార్చిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి దుయ్యబట్టారు. వరంగల్ లో ఈనెల 27న నిర్వహించనున్న బి ఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మాజీ మేయర్ మేకల కావ్య పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో గురువారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు పిట్టల్లా రాలుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తమాషేమి పట్టనట్లు వ్యవహరిస్తుందని రెండు లక్షల రుణమాఫీ వట్టి మాటేనని యావత్ తెలంగాణ సమాజం మాజీ సీఎం కేసీఆర్ ను కోరుకుంటున్నారని మళ్లీ వచ్చేది బి ఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. జవహర్ నగర్ లో గతంలో రూ. 350 కోట్లతో నేను చేసిన అభివృద్ధే కనిపిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పైసా పని కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే దుర్వాసన బి ఆర్ఎస్ ప్రభుత్వం తగ్గిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దుర్వాసనను పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. జవహర్ నగర్ నా గుండెకాయ లాంటిదని పదవి ఉన్నా లేకున్నా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎలాంటి ఆధారం లేకుండా రేకుల ఇళ్లల్లో పేద నాటి నుంచి జీవిస్తున్న పేదలకు జీవో నెంబర్ 58 59 తో క్రమబద్ధీకరించి వారి జీవితాల్లో మాజీ సీఎం కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈనెల 27న వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ కార్యక్రమానికి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జవహర్ నగర్ లోని అరుంధతి నగర్, అంబేద్కర్ నగర్, బాలాజీ నగర్ లో ఇంటింటి ప్రచారం చేసి కార్యకర్తలను ప్రజలను ఉత్సాహపరిచారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి, మేక లలిత యాదవ్, సంగీత రాజశేఖర్, సతీష్ కుమార్, ఉద్యమకారులు పోరం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సుధాకర్ చారి, ప్రసాద్ గౌడ్, మహేష్ , నరసింహ యాదవ్, సిద్ధులు యాదవ్, సోమయ్య గౌడ్, మహేందర్ యాదవ్, బాలస్వామి, అహ్మద్ భాషా, సంధ్య ,మంజుల, కేతమ్మ, సాదిక్, మతిన్ ,సాయి, నవీన్ గౌడ్ ,సత్యం, ప్రశాంతి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం

- మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



జవహర్‌నగర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిబాబా కమాన్ సమీపంలో మాజీ కార్పొరేటర్ జిట్ట శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాజీ మేయర్ మేకల కావ్య సమక్షంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ వేసవి దృష్టిలో పెట్టుకొని అత్యవసరమైతేనే ప్రజలు బయటికి వెళ్లాలని అన్నారు. వడదెబ్బ నివారణ చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు ఇప్పటికే సూచించామని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం శుభ పరిణామ మన్నారు. అలాగే ఈ వేసవికాలంలో పక్షులకు ప్రత్యేకమైన నీటి సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేక తొట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మేక లలిత యాదవ్, సంగీత రాజశేఖర్, సతీష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల ముదిరాజ్ ,జవహర్ నగర్ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ చారి, నాయకులు నరసింహ యాదవ్, ప్రసాద్ గౌడ్, నవీన్ గౌడ్, మహేష్ ,కాసిం, ప్రశాంతి, శోభ, మంజుల, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క తొలగించాలి

- చెరువులోని గుర్రపు డెక్కను పరిశీలించిన కార్పొరేటర్



నాచారం ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): చెరువులోని గుర్రపు డెక్కన్ పరిశీలిస్తున్న నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్. పటేల్ కుంట చెరువులో విపరీతంగా పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని జోనల్ కమిషనర్‌కు ప్రత్యేకంగా విన్నవించడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు. తొందరలోనే పటేల్ కుంట చెరువులో కూడా ఎఫ్ టి సి యంత్రం ద్వారా గుర్రపు డెక్క తొలగిస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు. ఎంటమాలజీ సిబ్బందితో గుర్రపు డెక్క పై కెమికల్ స్ప్రే చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం రెడ్డి, బాలరాజ్, రామచందర్, యూసుఫ్, మంగోల్ శివకుమార్, శ్రీనివాస్, నరసింహ, ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించాలి



- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతిపత్రం అందజేత

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించాలని గురువారం భౌరంపేట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొన్ని రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారంలో ఒక్క రోజు కూడా సరిగ్గా సరఫరా కావడం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రెండు మూడు రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబేడి బుచ్చిరెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె శేకర్ ముదిరాజ్, కటకం వీరేశ్, గోపాల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి స్థానంలో భూ భారతి వ్యవస్థ అమలు

- ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
- రెవెన్యూ అధికారులకు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్





మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్17,(నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం పై తహాసీల్దార్లు, జిల్లా రెవెన్యూ అధికారులకు అవగాహన కల్పించేందుకు అదనపు కలెక్టరు విదయేందరర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టరు గౌతం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆర్ఓఆర్ చట్టంలోని అన్ని అంశాలను క్షుణ్ణంగా చదివి పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. 1989 ఆర్ఓ ఆర్ చట్టం లోని అంశాలు భూభారతి లోని అంశాలు కొంత వరకు సిమిలర్ గా ఉన్నాయని, అంతే కాకుండా రెవెన్యూ అధికారులకు ధరణిలో లేని అధికారాలు భూభారతిలో ఉన్నాయన్నారు.ఈ అధికారాలతో రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రతిది ఆన్ లైన్ ద్వారా డిజిటల్ రికార్డులను నిర్వహించాలని కలెక్టరు అధికారులకు సూచించారు.రెవెన్యూ అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు వచ్చే వరకు ప్రొసిడింగ్స్ ద్వారా మాన్యువల్ గా నిర్వహించాలని, నూతన మార్గదర్శకాలతో సమ్మతించడం, తిరస్కరించడం చేయలని కలెక్టరు స్పష్టం చేసారు. ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యతులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని,భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అంతే కాకుండా భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని కలెక్టరు సూచించారు. ఈ నెల 19 నుండి జిల్లాలో అవగాహన సదస్సులు ఉంటాయని ఈ సదస్సుల ద్వారా భూభారతి చట్టం పై ప్రజలకు, రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, డిప్యూటి కలెక్టరు వంశీ మోహన్, తహాసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు కుమారులను చంపి తల్లి ఆత్మహత్య..





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): కుటుంబ కలహాలు, మానసిక సమస్యలతో విసిగి వేసారి పోయిన ఓ తల్లి తన ఇద్దరు కుమారులను చంపి తను ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న. జీడిమెట్ల పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి కి చెందిన తేజ అనే మహిళ (30) తన ఇద్దరు కుమారులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కేంద్రం బాలాజీ లేఔట్ లో సహస్ర మహేష్ హైట్స్ అనే అపార్ట్మెంట్ లో జీవిస్తున్నారు. తేజ అనే మహిళ కు హర్షిత్ (11) ఆశిష్( 8) సంవత్సరాల వయసు గల ఇద్దరు కుమారులు ఉన్నారు. తేజ తన ఇద్దరు కుమారులను కొబ్బరి బొండం నరికే కత్తితో నరకడంతో హర్షిత్ రెడ్డి (11) సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆశీస్సు రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. తన ఇద్దరు కుమారులను కత్తితో నరికిన అనంతరం తల్లి తేజ ఆమె నివాసం ఉండే అపార్ట్మెంట్ చివరి అంతస్తు పైకెక్కి కిందికి దూకి ఆత్మహత్య చేసుకుని అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు, బాల్ నగర్ ఏసిపి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు . మృతురాలు తేజ తను మరణించడానికి ముందు ఆరు పేజీల ఉత్తరమును రాసిపెట్టినట్లు, అందులో తమ కుటుంబ కలహాలు, మానసిక సమస్యతో పాటు తనకు తన పిల్లలకు, తనకు ఉన్న ఆరోగ్య సమస్యల కారణంగా భర్తపై ఉన్న కోపంతో తన పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసు కుంటున్నట్లు ఉత్తరములో రాసిపెట్టిందని ఆ ఉత్తరంలో పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## ఉచితంగా యోగా క్లాసులు




అల్వాల్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సామాజిక కార్యకర్త, ప్రకృతి ప్రేమికుడు భోగ విష్ణుమూర్తి పిలుపునిచ్చారు. శ్రీ సత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ రంజిత్ గురూజీ ఆధ్వర్యంలో ఓల్డ్ ఆల్వాల్ వి బి ఆర్ గార్డెన్ లో ఉచితంగా నిర్వహిస్తున్న యోగ శిక్షణ కార్యక్రమంలో అభ్యాసకులకు అమృతహారం తీసుకోవడం కోసం సుమారు 200 స్టీల్ ప్లేట్స్ ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించి, ప్రకృతిని కాపాడాలని తెలిపారు. రోజు రోజుకు పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని పూర్తిగా ప్రారద్రోరాలని ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటేనే భవిష్యత్ తరానికి మంచి వాతావరణం కల్పించిన వరమవుతామని వారు తెలిపారు. కార్యక్రమం రంజిత్ గురూజీ, పెద్ద సంఖ్యలో యోగాబ్యాసకులు పాల్గొన్నారు.

## రెండో రోజుఘనంగా నవమ వార్షికోత్సవాలు



అల్వాల్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజీగూడలో నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు స్వామివారికి సుప్రభాత సేవ, విశేష అభిషేకం ,మూలమంత్ర జపము, మంటప స్థాపిత దేవత పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి .ఆలయంలో స్వయంగా భక్తులచే లక్ష్మీ గణపతి హోమం, లక్ష్మీ కుబేర హోమం, లక్ష్మీ నారసింహ హోమం, సుదర్శన హోమం, చండీ హోమం, మృత్యుంజయ ,రుద్ర హోమం వంటి హోమాలను చేయించారు. .తదనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ గావించారు .అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సైలాని బాబా దర్గా ఉర్స్ ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ ఫేజ్ - 2 లోని సైలాని బాబా దర్గా ఉర్స్ ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చిన్నా చౌదరి, వాహిద్, అజయ్ గుప్తా, సాయిబాబా, మసూద్, సురేష్, జునైద్ , శివ నాయక్ , ఆసిఫ్, ప్రసాద్, దర్గా కమిటీ సభ్యులు రసూల్ భాయ్, మౌలానా, శంషీర్, ఫరీద్, మామూ పాల్గొన్నారు.

# భూభారతి చట్టం చారిత్రాత్మకం..

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** రాష్ట్రంలో భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం చారిత్రాత్మకమైన దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొనాయిమాకుల రైతు వేదిక, సంగె%శీ% మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి– నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. పరకాల శాసనసభ్యులు (రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో నేటి నుండి అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సమస్యలు సత్వర పరిష్కారం...:

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ భూమి హక్కుల భద్రం భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని అన్నారు. 1971లో అమలు చేస్తున్న చట్టంలో ట్రాన్సాక్షన్స్, మ్యుటేషన్, సక్సెషన్ లో సమస్యలు, లోపాలు ఉండటంవల్ల వాటిని సవరిస్తూ 2020 సంవత్సరం ఆర్ ఓ ఆర్ చట్టంలో కొన్ని మార్పులు చేసినను ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, అందులో అపిల్ వ్యవస్థ లేదని తెలిపారు. దీన్ని సులభ తరం చేస్తూ భూభారతి చట్టం ఫిబ్రవరి లో తీసుకువస్తూ రెండు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నియమ, నిబంధనలను రూపొందించిందని అన్నారు. ఈ పోర్టల్లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు ఈరోజు నుండి 25వ తేదీ వరకు జిల్లాలో ప్రతిరోజు రెండు మండలాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డీఓ, కలెక్టర్, అక్కడ సిసిఎల్ఎ వరకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో సంగెమ్, గీసుగొండ మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన భూ సమస్యలపై రైతులు, ప్రజల సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ లు రియాజొద్దీన్, రాజ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**న్యాయవాదిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**



**కోదాడ,ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** సూర్యాపేటలో న్యాయవాది కిషోర్ పై జరిగిన దాడిని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని న్యాయవాదిపై దాడి చేసిన సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుబండి కృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, పాలేటి నాగేశ్వరరావు, అక్కిరాజు యశ్వంత్, షేక్ కరిముల్లా, హుస్సేన్, ధనలక్ష్మి, మురళి, నయీమ్, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# చిల్లేపల్లి వద్ద టోల్ గేట్ రుసుము ఎత్తివేయాలి

## - కలెక్టర్ కు సామాజిక కార్యకర్త సురేష్ వినతి



**నేరేడుచర్ల ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన టోల్గేట్ యాజమాన్యం ఆరు కిలోమీటర్ల పరిధిలో ఉన్న నేరేడుచర్ల వాసులకు టోల్ గేట్ రుసుము తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త యారవ సురేష్ జిల్లా కలెక్టర్ కు గురువారం నేరేడుచర్లలో వినతిపత్ర అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే సంబంధిత అధికారుల సమక్షంలో ఉచిత సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు మాట మార్చిటోల్ రుసుము వసూలు చేస్తున్నారన్నారని పేర్కొన్నారు. నేరేడుచర్ల ప్రజలు నిత్యం మిర్యాలగూడకు రాకపోకలు నిర్వహిస్తున్నందున టోల్ రుసుము ఎత్తివేయాలని కోరారు. తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఆరు కిలోమీటర్ల పరిధిలో ఉన్న నేరేడుచర్ల పట్టణ వాసులకు టోల్ రుసుము లేకుండా చేయాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**కోదాడ,ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం కోదాడ మండల పరిధి గుడిబండ గ్రామంలో మాజీ ఎంపీపీ చింత కవిత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సమయానికి సభాస్థలికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్తవరపు రమేష్, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్, బ్రహ్మం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, అప్పారావు, వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండలా అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి పొలంలో గుర్తు తెలియని మృతదేహం



**కోదాడ/మునగాల,ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** వరి పొలంలో గుర్తు తెలియని మృతదేహం లభించిన సంఘటన మునగాల మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. మండలం కేంద్రంలో గత నాలుగు రోజుల క్రితం వచ్చిన గాలి దుమ్ము లకు మునగాలకు చెందిన తూముల వీరస్వామి పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ నుండి వచ్చిన ఎల్ టి వైర్లు తెగి కింద పడిపోయాయి. మరుసటి రోజు దానిని చూసి ట్రాన్స్ఫార్మర్ను ఆపు చేయించారు. గురువారం మధ్యాహ్నం సమయంలో హార్వెస్టర్ తో పొలం కోపిస్తుండగా హార్వెస్టర్ డ్రైవర్ లంకెల రాకేష్ గుర్తు తెలియని మృతదేహం పొలంలో ఉందని అతని వయస్సు 30 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని కుళ్ళిపోయి దుర్వాసన వస్తుందని పొలం యజమాని తూముల వీరస్వామి కి తెలియజేశారు. వీరస్వామి వెంటనే పొలంలో కరెంటు వైర్లు నాలుగు రోజుల క్రితం కరెంటు ఎల్టీ లైన్ తెగిపడి ఉన్నాయని అట్టి కరెంట్ తీగల షాక్కు గురై చనిపోయి ఉండవచ్చని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. మృతుడు జీన్స్ ప్యాంటు,టీ షర్టు ధరించి ఉన్నట్లు కొలతలు. ఏమైనా సమాచారం తెలిసినట్లు అయితే క్రింది నంబర్స్ కి 8712686048 ,8712686011సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

# కేసీఆర్ పాలన స్వర్ణయుగం.. రేవంత్ రెడ్డి పాలన చీకటి యుగం

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**హుజురాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తో కలిసి ఎల్కతుర్తి బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన కొప్పు**



**ఎల్కతుర్తి ఏప్రిల్17 (నినాదం న్యూస్):** ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు విస్తృతంగా అందించి సి ఎం కేసీఆర్ తెలంగాణ ను స్వర్ణయుగం లాంటి పాలన అందిస్తే.. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చీకటి యుగాన్ని తలపిస్తోందనీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం సి ఎం కేసీఆర్ ఏప్రిల్ 27 న పాల్గొనే బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ విలేకరులతో మాట్లా డారు. నాడు కేసీఆర్ రాష్ట్ర సంపదను పెంచి ప్రజలకు పంచారని, ప్రజలు అడగకున్నా.. ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేసారని ప్రశంసించారు. ఏళ్లకేళ్లుగా రైతాంగం ఎదుర్కొన్న విద్యుత్ కొరత, గోదావరి జలాల సమస్యను కేసీఆర్ పరిష్కరించి చరిత్ర సృష్టించారని, కాళేశ్వరం ప్రాజెక్టుతో గోదావరి జలాలు పొలాలకు మళ్లించి భగీరథుడయ్యాడని అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో, సంక్షేమ పథకాల్లో కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని, ప్రపంచమంతా తెలంగాణ వైపు చూసేలా చేసారని, కేసీఆర్ పాలనలో రైతులు కంటినిండా నిద్రపోయారని అన్నారు. కానీ నేడు రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్రాన్ని దివాళా తీయించారని, ప్రజలు మళ్ళీ కేసీఆర్ ఎప్పుడు వస్తారా? అని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి జనాల్లో విశ్వాసం పోయిందని, ఇక పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు.

ఇది గులాబీ పండుగ..:
మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్
ఎల్కతుర్తి లో ఏప్రిల్ 27న కేసీఆర్ రాకతో జరిగేది గులాబీ పండుగ అని, ప్రజలు డప్పు చప్పుళ్లతో, పాటలతో.. నృత్యాలతో, బతుకమ్మలతో, కోలాటాలతో, నాగళ్ళతో, బోనాలతో పండుగ ను తలపించే విధంగా తరలిరానున్నారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. కేసీఆర్ ను చూసేందుకు, ఆయన ప్రసంగం వినేందుకు, బి ఆర్ ఎస్ పార్టీ 25 ఏళ్ల పండుగలో పాల్గొనేందుకు ప్రజలు ఎంతో ఆసక్తితో ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. మార్పు అని నమ్మి ఓటు వేసినందుకు తమను నట్టేట ముంచారని ప్రజలకు అర్థమైందనీ, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ప్రజల సమస్యలు వినే పరిస్థితి కాంగ్రెస్ నాయకులకు లేదని, రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఏప్రిల్ 27 న జరిగే సభ పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలకు మజ్జిగ, తాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రజలను క్రమ పద్ధతిలో నడిపించేందుకు వాలంటీర్లను నియమించామని వివరించారు. ప్రతి గ్రామం నుండి పల్లె నుండి జనం కదలాలని అయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ వారసత్వ దినోత్సవం..

## మనం వినాల్సిందే "ప్రతి వారసత్వ ప్రదేశం ఒక నిశ్శబ్ద గాథ



ప్రపంచం అనేది అద్భుతమైన చరిత్రల సమాహారం. ప్రతి దేశానికీ తనదైన ప్రత్యేకమైన సాంస్కృతిక, చారిత్రక, భౌతిక వారసత్వం ఉంది. ఇవి తరతరాలుగా ఏర్పడి, కాలక్రమంలో మన మాన వ నాగరికతకు ఆధారంగా నిలిచాయి. మనం జీవిస్తున్న ఈ ఆధునిక సమాజం పునాది అదే వారసత్వంపై ఆధారపడినది. ఈ సంపదను గుర్తించి, కాపాడటానికి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 18న "ప్రపంచ వారసత్వ దినోత్సవం" (World Heritage Day)ను జరుపుకుంటారు.

ఈ దినోత్సవాన్ని యునెస్కో (%ఖచీజుూజూ%) మరియు అంతర్జాతీయ స్మారక స్థలాల మరియు స్థల సంరక్షణ మండలి (%×జూ-మీూ%) సంయుక్తంగా 1983 నుండి ప్రారంభించాయి. ఈ రోజు యొక్క ప్రధాన ఉద్దేశ్యం %-% చారిత్రక స్థలాలు, నిర్మాణాలు, కళలు, సంప్రదాయాల ప్రాముఖ్య తను చాటడం, వాటిని భవిష్యత్ తరాలకు మిగిల్చేలా ప్రజల్లో అవగాహన కల్పించడం. ఒక్క వ్యక్తి నుండి సమాజం దాకా, ఒక్క గ్రామం నుండి దేశం దాకా, ఈ వారసత్వం మన గుర్తింపు, మన గర్వానికి మూలాధారం. కాబట్టి దీనిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రపంచ వారసత్వ దినోత్సవం ప్రాముఖ్యత..

ఈ దినోత్సవాన్ని జరపడం ద్వారా ఎన్నో విధాలుగా మానవ సమాజానికి మేలు జరుగుతోంది. దాని ప్రాముఖ్యతను క్రింది అంశాల ద్వారా విశ్లేషించవచ్చు:

1. చరిత్రను సంరక్షించడం
పురాతన నిర్మాణాలు, కళా సంపదలు, శిల్పాలు మొదలైనవి మన పూర్వీకుల సృజనాత్మకతకు నిదర్శనాలు. వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్తు తరాలకు చరిత్రను అందించవచ్చు. ఇవి ఒక అధ్యయన కేంద్రాలుగా, పరిశోధనలకు ప్రేరణగా మారతాయి.

2. సాంస్కృతిక ఐక్యతకు బలం.
భిన్న సంస్కృతుల మధ్య అవగాహన పెరగడం ద్వారా సౌహార్ద వాతావరణం ఏర్పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా మనుగడలో ఉన్న వారసత్వ కట్టడాలు మానవుల మధ్య సాంస్కృతిక మైత్రీకి వేదికగా నిలుస్తాయి.

3. పర్యాటక అభివృద్ధికి దోహదం
ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారసత్వ ప్రదేశాలు కోట్లాది పర్యాటకులను ఆకర్షిస్తాయి. ఇది దేశీయ మరియు అంతర్జాతీయ పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడుతుంది. పర్యాటకులతో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయి.

4. విద్య మరియు పరిశోధన
వారసత్వ కట్టడాలు, కళలు విద్యార్థులకు, పరిశోధకులకు ఎంతో విలువైన సమాచారం అందిస్తాయి. విద్యారంగానికి ఇది ఒక విలువైన వనరుగా మారుతుంది.

5. భవిష్యత్తు తరాలకు బహుమతి
ఇవి కేవలం కట్టడాలు మాత్రమే కాదు మానవ చరిత్రకు జీవమిచ్చే ప్రాణాలు. ఈ వారసత్వాన్ని రక్షించడం ద్వారా మన భవిష్యత్ తరాలకు అసలైన బహుమతి అందించవచ్చు.

ఒక దేశ వైభవం పటిష్టమైన భవనాల్లో కాదు, ప్రాణం పోసిన వారసత్వంలో ఉంటుంది..

వారసత్వ కట్టడాలు. ప్రపంచవ్యాప్తంగా కొన్ని కట్టడాలు తమ చరిత్ర, కళ, శిల్పకళ, ఆధ్యాత్మికతతో అద్భుతమైన గుర్తింపును సంపాదించాయి. యునెస్కో గుర్తించిన వారసత్వ ప్రదేశాలు వాటిలో ముఖ్యమైనవిగా నిలిచాయి. దేశంలోని ముఖ్యమైన వారసత్వ కట్టడాలు


1. తాజ్ మహల్ (ఉత్తర ప్రదేశ్) ప్రేమకు నిదర్శనంగా నిలిచిన ఈ కట్టడం 1983లో యునెస్కో వారసత్వ జాబితాలో చేరింది. ఇది ప్రపంచంలో అత్యంత అందమైన మౌసోలియంగా గుర్తింపు పొందింది.
2. ఖజురాహో ఆలయాలు (మధ్యప్రదేశ్) శృంగార శిల్పకళకు ప్రఖ్యాతి గాంచిన ఈ ఆలయ సమూహం, భారత శిల్ప నైపుణ్యానికి చక్కటి ఉదాహరణ.
3. హంపి (కర్ణాటక) విజయనగర సామ్రాజ్య రాజధానిగా వెలసిన హంపి అనేక మత పరమైన, సామ్రాజ్య నిర్మాణాలకు నిలయంగా ఉంది.
4. బృహదీశ్వర ఆలయం (తమిళనాడు) చోళుల కాలానికి చెందిన ఈ ఆలయం ద్రవిడ నిర్మాణ శైలికి నిలువెత్తు సాక్ష్యం.
5. జంతర్ మంతర్ (రాజస్థాన్) ఖగోళ శాస్త్రానికి ఆధునిక పూర్వపు నిధిగా గుర్తించబడినది.
6. ఎల్లోరా, అజంతా గుహలు (మహారాష్ట్ర) బౌద్ధ, జైన, హిందూ మతాలకు చెందిన కళా సంపదను సూచించే అత్యద్భుత గుహాల సమాహారం.

వారసత్వ కట్టడాల నిర్వహణ అనేది ఒక శాస్త్రీయ ప్రక్రియ. వాటి పరిరక్షణ, సంరక్షణ, పునరుద్ధరణ వంటి చర్యలు ఎంతో జాగ్రత్తగా చేయాలి.

1. శాస్త్రీయ విధానాలు.
ప్రతి కట్టడం నిర్మాణ శైలిలో, వయస్సులో భిన్నంగా ఉంటుంది. వాటిని పునరుద్ధరిం చేం దుకు అద్దం లాంటి శిల్పనైపుణ్యం అవసరం. పురావస్తు నిపుణుల ద్వారా శాస్త్రీయంగా నిర్వహణ చేయాలి.
2. కాలం ప్రభావం
వాతావరణ మార్పులు, కాల చక్రం, కాలుష్యం వంటి అంశాలు కట్టడాల నాశనానికి దారి తీస్తాయి. ఇవి నివారించేందుకు నియమాలు, కఠిన చర్యలు అవసరం.
3. పర్యాటకుల ప్రభావం
అతిరిక్త పర్యాటకులు, చెత్త మరియు అజాగ్రత్తలు కట్టడాలకు నష్టం కలిగించే అవకాశం ఉంది. దీనిని నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు, నియంత్రిత ప్రవేశ వ్యవస్థలు ఉండాలి .

ప్రభుత్వాల బాధ్యత, ప్రతి ప్రభుత్వానికీ తమ దేశ వారసత్వాన్ని కాపాడే బాధ్యత ఉంది. ఈ బాధ్యతను ప్రభుత్వాలు ఇలా నెరవేర్చాలి:
1. చట్టపరంగా రక్షణ
పురావస్తు చట్టాల ద్వారా వారసత్వ ప్రదేశాలను న్యాయ పరంగా రక్షించాలి. అక్రమ నిర్మాణాలు, కబ్జాలు నివారించాలి.
2. నిధుల కేటాయింపు
పునరుద్ధరణ పనులకు అవసరమైన నిధులను కేటాయించాలి. అలాగే ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థల నుంచి సహకారం పొందాలి.
3. అవగాహన కార్యక్రమాలు
ప్రజలలో అవగాహన పెంచేలా స్కూళ్లు, కళాశాలలు, టీవీ, సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రచారం చేయాలి.
4. స్థానిక పాలనలో భాగస్వామ్యం
స్థానిక సంస్థల భాగస్వామ్యంతో సంరక్షణ జరగడం వల్ల మౌలిక సదుపాయాలు మెరుగవుతాయి స్వచ్ఛంద సంస్థల కృషిప్రభుత్వ చర్యలకు తోడుగా అనేక స్వచ్ఛంద సంస్థలు వారసత్వ పరిరక్షణలో కృషి చేస్తూ ఉన్నాయి: INTACH (Indian National Trust for Art and Cultural Heritage) వంటి సంస్థలు పురాతన కట్టడాల సంరక్షణలో నిష్ణాతు లు. స్థానిక యువతను చేర్చడం, వారిలో దేశగర్వం పుట్టించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పర్యాటక గైడ్‌లుగా, శిక్షణ తరగతులుగా స్వచ్ఛంద సంస్థలు సేవలందిస్తున్నాయి. మహిళలు, యువత, విద్యార్థులను చేర్చేలా విస్తృ తంగా అవగాహన కార్యక్రమాలు చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణ
వారసత్వ ప్రదేశాలు తరచూ ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. వాటి పరిరక్షణలో పర్యావరణ పరిరక్షణకూ విశేష ప్రాధాన్యత ఉంది.
1. పర్యాటక కాలుష్య నివారణ.
పర్యాటకుల వల్ల ఏర్పడే ప్లాస్టిక్, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలి. పరిమిత పర్యాటక విధానాలు, పునఃచర్యల సామగ్రి అందించాలి.
2. సుస్థిర పర్యాటకం.
పర్యావరణానికి హానికరమైన చర్యల నుండి దూరంగా ఉండేలా పర్యాటక విధానాలు రూపొందించాలి. పర్యాటకుల ప్రవేశానికి గైడ్‌లతో పాటు నియంత్రణ ఉండాలి.
3. ప్రకృతి సంరక్షణ.
అటవీ ప్రాంతాలలో ఉన్న వారసత్వ ప్రదేశాల చుట్టూ వృక్షారోపణ, నీటి వనరుల పరిరక్షణ అవసరం. ప్రపంచ వారసత్వ దినోత్సవం కేవలం ఒక ఆచరణా కార్యక్రమం మాత్రమే కాదు ం అది మన చరిత్రను, మన విలువలను, మన సంస్కృతిని గుర్తుచేసే దినోత్సవం. మన భవిష్యత్ తరాలు నలుపు తెరపై కాదు, జ్ఞాన దీపంతో ప్రపంచాన్ని చూస్తాయని ఆశించాలంటే, వారసత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఈ ప్రపంచ వారసత్వాన్ని రక్షించగలము. ఇది మన పూర్వీకులకు మనం ఇచ్చే గౌరవం, మన పిల్లలకు ఇవ్వదలచిన బహుమతి.
"మన వారసత్వాన్ని కాపాడటం అనేది మన భవిష్యత్తును నిర్మించడానికి వేసే శిలాస్తంభం."



**డాక్టర్ జి శేఖర్**
**చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల**
**ఇల్లందు,**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**8317644101**

# అందరి సలహాలతో భూ భారతి చట్టాన్ని అమలు చేసిన ప్రభుత్వం

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి









**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్)** రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులతో సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం – 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఘనపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు – 2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను రైతులకు వివరించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూభారతి చట్టం–2025ను రూపొందించి అమలులోకి తెచ్చిం దని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు. చట్టంలో ఉన్న నియమాలను అమలు చేయ డంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్ర అని, కాబట్టి వారు ఈ చట్టాన్ని అమలు చేయడంలో వారికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా ఉం టుందో, అదేవిధంగా ఈ భూభారతి చట్టం ద్వారా ప్రతిఒక్క భూమికి భూదార్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిస్తుందని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు సైతం కట్టించేందుకు వేగంగా అడుగులు ముందుకు వేస్తుందన్నారు. విద్యార్థుల చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి స్థానంలో భూ భారతి భూమి హక్కు ల రికార్డు – 2025 చట్టాన్ని కొత్తగా తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టంపై రెవెన్యూ అధి కారులు, రైతులతో పాటు అందరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ చట్టం ద్వారా తహసిల్దారు చేసిన మ్యూటేషన్లు, జారీచేసిన పాస్ పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓకు లేదా కలెక్టర్‌కు అప్పీలు చేసుకునేలా వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా వారసత్వంగా సంక్రమించే భూముల మ్యూటేషన్ల విషయంలో నోటసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. భూ భారతి చట్టం– 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క భూకమతానికి యూనిక్ ఐడి భూదార్ ఇవ్వడం గురించి కూడా తెలియజేశారు. డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ధరణిలో లొసుగులు నివారించి, భూ వివాదాలకి పరిష్కారం చూపించడం కోసమే ప్రభుత్వం ఈ భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు, మేధావులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూభారతి చట్టం– 2025ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. భూ భారతి చట్టం– 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్‌తోపాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క భూకమతానికి యూనిక్ ఐడి భూదార్ ఇవ్వడం గురించి కూడా తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు భూ భారతి చట్టంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు.



**-సర్వ సభ్య సామూహిక భవనం సందర్శన**

ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో నిర్మించిన సర్వ సభ్య సామూహిక భవనాన్ని వేగంగా వాడుకలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఏమైనా పెండింగ్ పనులు ఉంటే పూర్తి చేసి వెంటనే అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఘనపూర్ పి ఎ సీ ఎస్ చైర్మన్, డి వై ఎస్ ఓ సుదీర్ రెడ్డి, తహసీల్దార్ సద్గుణ, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆదినారాయణపై ఫిర్యాదు

కడప:జమ్మలమడుగులో పారిశ్రామికవేత్తలపై కూటమి నేతల అరాచకం మరింత పెరిగిందిని, స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరుల దాదాగిరితారాస్థాయికి చేరిందని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదినారాయణరెడ్డి అరాచకంపై జిల్లా కలెక్టర్‌కు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. వివరాల ప్రకారం.. జమ్మలమడుగులో అన్ని కాంట్రాక్టులు తమకే కావాలంటూ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీకి కూటమి నేతలు అల్టిమేటం జారీ చేశారు. ఈ మేరకు స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరుల దాదాగిరి చేస్తున్నారు. ఫ్యాక్టరీకి సంబంధించిన ప్రతీ ఒక్క కాంట్రాక్టు తమకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో, ఇప్పటికే కాంట్రాక్టు నిర్వహిస్తున్న వారిని బయటకు పంపలేమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఎమ్మెల్యే ఒత్తిడితో కొన్ని కాంట్రాక్టులు ఇచ్చినా ఆదినారాయణరెడ్డి వర్గం శాంతించలేదు. ఫ్యాక్టరీ ముడిసరుకు, సిమెంట్ ట్రాన్స్‌పోర్టు వాహనాలను అడ్డుకున్నారు

## ఎమ్మెల్యేలలకు కేటాయించిన

# భూములు స్వాధీనం

**పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్ నిర్మిస్తాం.. సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి**

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమమెల్యలేఉ, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటుపరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు– చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ– హబ్‌ను ఏర్పాటు– చేస్తామన్నారు. వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ–జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# వేసవితాపాన్ని తీర్చడంలో కొబ్బరినీళ్లు ముందుంటాయి



పొటాషియం, మెగ్నీషియం, సోడియంలాంటి ఎలక్ట్రోలైట్లతోపాటు అనేక పోషకాలతో నిండిన ఈ నీళ్లు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంతోపాటు కండరాలు, నరాల పనితీరుకు మద్దతునిస్తాయి. అలాంటి కొబ్బరినీళ్లకు ఇతర పదార్థాలను జోడించడం ద్వారా మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు సమకూరుతాయి.

**పుదీనా :** కొబ్బరి నీళ్లకు పుదీనాను జోడిస్తే..



అద్భుతమైన రిఫ్రెషింగ్ డ్రింక్ తయారవుతుంది. ఇది శరీరాన్ని చల్లబరచడంతోపాటు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సమర్థంగా పనిచేస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. పుదీనాలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు.. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

**నిమ్మరసం :** విటమిన్ సితోపాటు హైడ్రేషన్‌కు



మద్దతునిచ్చే ఎంజైమ్‌లు నిమ్మరసంలో పుష్కలంగా ఉంటాయి. ఆమ్ల స్వభావం కలిగిన నిమ్మరసం, ఆల్కలీన్ కొబ్బరినీళ్లతో కలిసి.. శరీర పీహెచ్‌ను సమతుల్యం చేయడంలో సాయపడుతుంది.

**తేనె :** కొబ్బరినీళ్లకు తేనె కలిపి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయుర్వేదం చెబుతున్నది. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, ఎంజైములు, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొబ్బరినీటిలోని ఖనిజాలతో కలిసి.. ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని శరీరానికి అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యానికి అండగా నిలుస్తాయి.

**చియా విత్తనాలు :** ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ




యాసిడ్స్ పుష్కలంగా లభించే చియా విత్తనాలను కొబ్బరినీళ్లలో కలిపితే.. శరీరానికి కావాల్సిన శక్తినిచ్చే పానీయం సిద్ధమవుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. శరీరం ఎక్కువసేపు హైడ్రేటెడ్‌గా ఉండటంలో సహాయపడుతుంది. గుండె, మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. కొబ్బరినీళ్లలోని పొటాషియం, మెగ్నీషియం.. నల్ల ఉప్పులోని సోడియం, ఐరన్, సల్ఫర్ వంటి ఖనిజాలు కలిసి.. ఎలక్ట్రోలైట్ రిచ్ డ్రింక్‌గా తయారవుతుంది. నల్ల ఉప్పులోని కార్మినేటివ్ లక్షణాలు.. ఆకలిని నిరోధిస్తాయని ఆయుర్వేదం చెబుతున్నది. ఇవి కొబ్బరినీళ్లతో కలిసినప్పుడు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.



# యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగండి

నినాదం అవని 10



యాలకులని మనం ఎంతో పూర్వకాలం నుంచే వంట ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. యాలకులను వేస్తే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఎక్కువగా మసాలా వంటల్లో యాలకులను వేస్తుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం యాలకులు ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. యాలకులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక యాలకులను రోజూ తింటుంటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**జీర్ణ సమస్యలకు..**

రోజూ భోజనం చేసిన అనంతరం రెండు పూటలా ఒక యాలక్కాయను తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ క్రియ సాఫీగా జరుగుతుంది. పొట్టలో గ్యాస్ ఏర్పడదు. కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే మలబద్దకం కూడా తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగితే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకులు పోతాయి. శ్వాస సరిగ్గా ఆడుతుంది.

**గాఢ నిద్రకు..**


యాలకుల్లో ఒత్తిడిని తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి. యాలకులను రోజూ తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. యాలకుల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకులను తింటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. శరీరం డిటాక్స్ అవుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. యాలకుల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చిగుళ్ల నుంచి రక్తం కారే సమస్య తగ్గుతుంది.

**క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు..**

యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల మన శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో కణాలు సురక్షితంగా ఉంటాయి. ఫలితంగా క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పోటు రాకుండా రక్షిస్తాయి. అధిక బరువు ఉన్నవారు రోజూ యాలకులను తిని నీళ్లను సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యానికి యాలకులు ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ తింటే రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

# నిద్రతోనే.. గుండె భద్రం!

**మనిషి బతకాలంటే.. 'తిండి నిద్ర' అత్యవసరం. వీటిలోనూ కడుపు నిండా తిండికన్నా.. కంటి నిండా నిద్రే ముఖ్యం! లేకుంటే.. అనారోగ్యాల పాలవ్వడం ఖాయం! అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా ఇదే విషయం చెబుతున్నది. తాజాగా, ఆరోగ్యకరమైన నిద్రకు గుండె ఆరోగ్యానికి మధ్య ఉండే సంబంధం గురించి ఓ అధ్యయనం నిర్వహించింది. ఇందుకు సంబంధించిన విషయాలను 'కార్డియోవాస్కులర్ క్వాలిటీ అండ్ అవుట్ కమ్స్'లో ప్రచురించింది. రాత్రిపూట ఎన్ని గంటలు నిద్రపోతున్నారు? నిద్ర పట్టడానికి ఎంత సమయం తీసుకుంటున్నారు? పగటిపూట ఎంతసేపు కునుకు తీస్తున్నారు? ఇలాంటి అంశాలన్నీ హృదయ సంబంధ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని ఈ సందర్భంగా పరిశోధకులు వెల్లడించారు.**



నిద్రతోపాటు శరీరంలో కొవ్వు శాతం, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్, రక్తపోటు సహా వివిధ ఆరోగ్య సమస్యలు హృదయ సంబంధ రోగాలను పెంచుతాయని హెచ్చరిస్తున్నారు. పెద్దవాళ్లకు ప్రతిరోజూ రాత్రిపూట 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. ఇది ఎక్కువైనా.. తక్కువైనా హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. రాత్రిపూట 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల గుండెలో దడ, కార్డియోమెటబాలిక్ సింర్రోమ్ (టైప్-2 డయాబెటిస్, గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే అవకాశం ఉండటం), రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అదే సమయంలో ఎక్కువ నిద్రకూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. రాత్రిపూట 9 గంటల కంటే ఎక్కువసేపు నిద్రపోవడం వల్ల కార్డియోమెటబాలిక్ సింర్రోమ్, ధమనులు గట్టిపడటం, పక్షవాతం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. నిద్రపట్టడానికి ఎక్కువ సమయం తీసుకోవడం, రాత్రిపూట మాటిమాటికీ మెలకువ రావడం, రాత్రిళ్లు ఎక్కువగా మేల్కొని ఉండటం, నిద్రాభంగం (ఎవరో ఒకరు నిద్ర లేపడం) లాంటివీ గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. సోషల్ జెట్‌లాగ్ వల్ల అధిక బరువు, ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. అదే సమయంలో కాంతి, గాలి, శబ్ద కాలుష్యాలతోపాటు భద్రతలాంటి పర్యావరణ సామాజిక అంశాలు కూడా నిద్ర ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయట. అందుకే, ఉరుకుల పరుగుల జీవితంలో నిద్రాహారాలు మానేయడం మంచిదికాదని సూచిస్తున్నారు. ఎంత బిజీగా ఉన్నా.. రాత్రిపూట తగినంతగా నిద్రపోవాలని చెబుతున్నారు.

నినాదం మార్కెట్

NINADAM MARKET

# బ్యాంక్ ఖాతా లేకున్నా చెల్లింపులు చేయవచ్చు..

ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్‌ల వినియోగం పెరగడంతో నేడు డబ్బు లావాదేవీలలో భారీ మార్పు వచ్చింది. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరుగుతున్నాయి. చిన్నపాటి చెల్లింపుల నుంచి ఫీజు చెల్లింపుల వరకు కూడా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. డిజిటల్ చెల్లింపు సౌకర్యాలను అందించే ప్లాట్‌ఫామ్‌లు ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడానికి కొత్త లక్షణాలను కూడా ప్రవేశపెడుతున్నాయి. లక్షలాది మంది వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే ఒక ఫీచర్‌ను కూడా %ఫ్త్రశీఅవూవ% ప్రవేశపెట్టింది. అవసరమైన సమయాల్లో తన వినియోగదారులకు సహాయం చేయడానికి %ఫ్త్రశీఅవూవ సర్కిల్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ సహాయంతో వినియోగదారులు తమ కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు చెల్లింపులు చేయగలుగుతారు. బ్యాంకు ఖాతా లేని లేదా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఉపయోగించని వారికి ఈ ఫీచర్ ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. అలాంటి వినియోగదారులు %ఖూ×% ఉపయోగించే వారి స్నేహితులకు చెల్లింపులు చేయగలుగుతారు.

ఒక పెద్ద సమస్యను పరిష్కరించింది:

ఈ ఫీచర్‌ను ప్రారంభించింది. గతంలో దీన్ని యాప్‌కు మాత్రమే పరిమితం చేసింది. కానీ ఇప్పుడు దీనిని ఫోన్‌పేలో కూడా అందుబాటులోకి తెచ్చారు. తన అధికారిక ఖాతా నుండి ఒక పోస్ట్ ద్వారా సర్కిల్ ఫీచర్ రాకను ప్రకటించింది. బ్యాంక్ ఖాతా లేదా నెట్ బ్యాంకింగ్ సౌకర్యం లేని సభ్యులకు మీరు ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలనుకుంటే మీరు ముందుగా ఆ సభ్యుడిని ఖాతాకు జోడించాలి. దీని తర్వాత మాత్రమే మీరు వారికి చెల్లింపులు చేయగలుగుతారు. ప్రకటన సభ్యులందరూ చెల్లింపు కోడ్‌ను స్కాన్ చేస్తే, చెల్లింపు అభ్యర్థన ప్రాథమిక సభ్యునికి చేరుతుంది. ఆ తర్వాత మీరు చెల్లింపును సులభంగా చేయగలుగుతారు.

సర్కిల్ ఎలా పనిచేస్తుంది..





యూపీఐ సర్కిల్ ఫీచర్‌ను ఉపయోగించడానికి ముందుగా మీ స్మార్ట్‌ఫోన్‌లో యాప్‌ను తెరవండి. ఇప్పుడు మీరు యాప్‌లో కిందికి స్క్రోల్ చేసినప్పుడు మీకు సర్కిల్ ఎంపిక కనిపిస్తుంది. సర్కిల్ ఎంపికపై క్లిక్ చేసిన తర్వాత మీరు మీ సన్నిహితులు, కుటుంబ సభ్యులను మీ ఖాతాకు జోడించవచ్చు. ప్రాథమిక వినియోగదారులు తమ యాప్‌కు ద్వితీయ వినియోగదారులను జోడించడానికి లేదా కోడ్‌ను ఉపయోగించవచ్చు. సభ్యులను జోడించిన తర్వాత మీరు ఇతరులకు ఆన్‌లైన్ చెల్లింపులను సులభంగా చేయవచ్చు. ఇక్కడ ప్రాథమిక వినియోగదారుడు యూపీఐ సర్కిల్‌ను సృష్టించవచ్చు. ఈ సర్కిల్‌లో గరిష్టంగా ఐదుగురు వ్యక్తులను చేర్చవచ్చు. వీరు ద్వితీయ వినియోగదారులు. ప్రాథమిక వినియోగదారు యూపీఐ ఖాతాను ఐదుగురు వరకు ఉపయోగించవచ్చు.

## 1959లో 10 గ్రాముల గోల్డ్ ధర ఎంతో తెలిస్తే..

# టైమ్ మెషీన్ కావాలంటూరు

ఒకప్పుడు మనదేశంలో పది గ్రాముల బంగారం ధర 100 రూపాయలుండేది. ఇప్పుడు అదే పది గ్రాములు లక్షకు చేరుకుంటోంది. వంద నుంచి లక్ష దాకా సాగిన బంగారం జర్నీలో ఎన్నో మలుపులు. ప్రతీ మలుపూ ఆసక్తికరమే. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా సాగిన బంగారం ధరలపై ఓ లుక్కేద్దాం పదండి. మీరు నమ్మేరు నమ్మకపోయేరు.. 1959లో పది గ్రాములు పసిడి ఫస్ట్‌టైమ్ 100 రూపాయలను టచ్ చేసింది. 20 ఏళ్ల తర్వాత 1979లో అదే పదిగ్రాముల బంగారం ధర వెయ్యి రూపాయలైంది. అది కాస్తా 2007 నాటికి 10వేలు అయింది. ఇలా పదింతలు పెరగడానికి పట్టిన సమయం 28 ఏళ్లు. వెయ్యి నుంచి 10వేలు పెరగడానికి దాదాపు మూడు దశాబ్దాలు తీసుకున్న కనకం.. 40వేల రూపాయలు పెరగడానికి జస్ట్ నాలుగంటే నాలుగే ఏళ్లు తీసుకుంది. 2021లో తులం బంగారం 50వేలుంటే.. ఈ ఏడాది ఏకంగా 90వేలు దాటింది. గోల్డ్ రేట్ వంద నుంచి వెయ్యి రూపాయలు పెరగడానికి 20 ఏళ్లు పట్టింది. వెయ్యి నుంచి 10వేల రూపాయలకు పెరగడానికి ఏకంగా 28 ఏళ్లు తీసుకుంది. అదే తులం బంగారం 10వేల నుంచి 50వేల రూపాయలను టచ్ చేయడానికి జస్ట్ 14 ఏళ్లు మాత్రమే పట్టింది. జాగ్రత్తగా గమనిస్తే.. 10వేలు ఎప్పుడైతే



దాటిందో అప్పటి నుంచి బంగారం పరుగులు మొదలయ్యాయి. ఈ 14 ఏళ్ల పీరియడ్‌లోనే.. ప్రపంచంలో అత్యంత విలువైన మెటల్‌గా ఉన్న ప్లాటినంను కూడా క్రాస్ చేసి.. దాన్ని తొక్కుకుంటూ పైకి ఎగబాగింది గోల్డ్. అప్పటి వరకు అత్యధిక ధర పలికి.. మెటల్స్‌లో రారాజుగా బతికిన ప్లాటినం.. బంగారం దూకుడును తట్టుకోలేకపోయింది. ఇక 50వేలు దాటిన తరువాత పట్టపగ్గాలేవ్. నాలుగేళ్లు తిరిగే సరికి.. 90వేలకు వెళ్లి కూర్చుంది. 2025లో ప్రస్తుతం 98 వేల మార్క్‌ను దాటేసింది. ఈ ఏడాది చివరికల్లా లక్ష దాటి.. ఏకంగా లక్షా పాతిక వేలకు చేరుతుందన్నది.


# కార్ల ప్రియులను ఆకర్షిస్తున్న సన్‌రూఫ్ కార్లు..



భారతదేశంలో మధ్యతరగతి ప్రజలకు సొంత కారు అనేది ఓ ఎమోషన్. అందువల్ల పొదుపు చేసుకున్న సొమ్ముతో పాటు వాహన రుణాన్ని తీసుకుని మరీ సొంత కార్లు కొనుగోలు చేస్తూ ఉంటారు. అయితే మారుతున్న టెక్నాలజీ ప్రకారం ఇటీవల కాలంలో సన్‌రూఫ్ కార్లు అధికంగా మార్కెట్‌లోకి రిలీజ్ అవుతున్నాయి. కేవలం ప్రీమియం కార్లకు మాత్రమే ఉండే సన్‌రూఫ్ సాధారణ కార్లకు కూడా రావడంతో సన్‌రూఫ్ కార్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న బడ్జెట్ ఫ్రెండ్లీ సన్‌రూఫ్ కార్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. వెంటిలేటెడ్ సీట్లు కలిగిన అత్యంత సరసమైన కార్ల జాబితాలో టాటా ఆల్ట్రోజ్ రేసర్ ముందు వరుసలో ఉంటుంది. టాటా ఆల్ట్రోజ్ రేసర్ టాప్-ఎండ్ ఆర్-3 వేరియంట్‌లో సన్‌రూఫ్ ఫీచర్ అందుబాటులో ఉంది. అలాగే ఆల్ట్రోజ్ శ్రేణిలోని మిగిలిన వాటిలా కాకుండా ఆల్ట్రోజ్ రేసర్ సిక్స్ స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్‌తో జత చేసిన 1.2 లీటర్ టర్బో-పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ.11 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. వెంటిలేటెడ్ సీట్లు కలిగిన అత్యంత సరసమైన కార్ల జాబితాలో టాటా ఆల్ట్రోజ్ రేసర్ ముందు వరుసలో ఉంటుంది. టాటా ఆల్ట్రోజ్ రేసర్ టాప్-ఎండ్ ఆర్-3 వేరియంట్‌లో సన్‌రూఫ్ ఫీచర్ అందుబాటులో ఉంది. అలాగే ఆల్ట్రోజ్ శ్రేణిలోని మిగిలిన వాటిలా కాకుండా ఆల్ట్రోజ్ రేసర్ సిక్స్ స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్‌తో జత చేసిన 1.2 లీటర్ టర్బో-పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ.11 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. కియా సైరోస్ ఇటీవల రిలీజ్ అయ్యింది. ఈ కారు కూడా ముందు, వెనుక వెంటిలేటెడ్ సీట్లతో పాటు సన్‌రూఫ్ ఫీచర్‌తో వస్తుంది. కియా సైరోస్ యొక్క హై-స్పెక్ హెచ్‌టీఎక్స్, హెచ్‌టీఎక్స్ ప్లస్, టాప్- స్పెక్ హెచ్‌టీఎక్స్ ప్లస్(ఓ) వేరియంట్లలో వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు ఆకట్టుకుంటాయి. అయితే రేంజ్-టాపింగ్ హెచ్‌టీఎక్స్ ప్లస్ (ఓ) ట్రిమ్ వెంటిలేటెడ్ రియర్ బెంచ్‌తో ఆకర్షిస్తుంది. అలాగే ఈ కారు ధర రూ.13.30 లక్షల నుంచి రూ.17.80 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. మారుతి సుజుకి ఎక్స్‌ఎల్6 కారు సుజుకి ఎర్టిగా కారు అంత ప్రజాదరణ పొందలేదు. కానీ ఈ ప్రీమియం ఎంపీవీ విస్తృత శ్రేణి అపమార్కెట్ లక్షణాలతో వస్తుంది. ఈ కారు ధర రూ.13.31 లక్షల నుంచి రూ. 14.71 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. ఈ ఫీచర్‌తో ఈ జాబితాలో అత్యంత సరసమైన ఎంపీవీగా ఉంటుంది. ఎంపీవీ ఈ ఫీచర్‌ను టాప్- స్పెక్ అల్ఫా ప్లస్ ట్రిమ్‌లో మాత్రమే కలిగి ఉంది. ఎక్స్‌ఎల్6కి శక్తినిచ్చేది 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్, ఇది ఐదు-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్, ఆరు-స్పీడ్ ఆటోమేటిక్ యూనిట్ వంటి ట్రాన్స్ మిషన్ ఎంపికలతో లభిస్తుంది. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎస్‌యూవీల్లో టాటా నెక్సాన్ ఒకటి. రూ.13.30 లక్షల నుంచి 15.60 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఈ కారు ధర ఉంటుంది. ఈ కారు ఫియర్స్ ప్లస్ పీఎస్ ట్రిమ్ వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. వెంటిలేటెడ్ సీట్లతో భారతదేశంలో అత్యంత సరసమైన పెట్రోల్ సీఎన్‌జీ కారు కూడా ఇదే. ఈ ఎస్‌యూవీలో 1.2 లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్ ఉంది. అలాగే 1.5 లీటర్ డీజిల్ పవర్డ్ వెర్షన్ కూడా ఉంది. ట్రాన్స్‌మిషన్ ఎంపికల విషయానికి వస్తే సిక్స్ స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, ఏఎంటీ యూనిట్, ఏడు-స్పీడ్ డీసీటీ ఆటోమేటిక్ యూనిట్ ఆకట్టుకుంటాయి. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎలక్ట్రిక్ కార్లలో టాటా పంచ్ ఈవీ ఒకటిగా వస్తుంది. ఈ కారు కూడా వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. టాప్-ఆఫ్-రేంజ్ ట్రిమ్లో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది.

# ఇప్పుడు బ్లింకింట్ ద్వారా కేవలం 10 నిమిషాల్లోనే ఎయిర్‌టెల్ సిమ్ కార్డ్!

బ్లింకిట్ అనేది 2013లో ప్రారంభమైంది. 2022లో ఫుడ్ డెలివరీ చైన్ జొమాటో బ్లింకిట్‌ను కొనుగోలు చేసింది. బ్లింకిట్ సేవ నేడు కేరళతో సహా వివిధ ప్రదేశాలలో అందుబాటులో ఉంది. బ్లింకిట్ కిరాణా సామాగ్రితో సహా అవసరమైన వస్తువులను 10 నిమిషాల్లో డెలివరీ చేస్తామని.. ప్రముఖ టెలికాం సర్వీస్ ఎయిర్‌టెల్ డెలివరీ సర్వీస్ బ్లింకిట్‌తో సహకారాన్ని ప్రకటించింది. 10 నిమిషాల్లో ఇళ్లకు సిమ్ కార్డులను డెలివరీ చేయడానికి ఎయిర్‌టెల్ బ్లింకిట్‌తో ఒప్పందం ప్రకటించింది. ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ సిమ్ కార్డులు మీ ఇంటికి డెలివరీ అవుతాయి. ఈ సేవ కోసం మీరు చాలా తక్కువ మొత్తాన్ని మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని ఎయిర్‌టెల్ ప్రకటించింది. ఈ సేవకు రుసుము రూ. 49. మీరు సిమ్ అందుకున్న తర్వాత మీరే




%ఖ్జ% ధృవీకరణను చేసుకోవచ్చు. ఆధార్ కార్డ్ ఆధారిత ధృవీకరణ ద్వారా సిమ్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. దీనితో పాటు ఎయిర్‌టెల్ ఈ సేవ ద్వారా మొబైల్ నంబర్ పోర్టబిలిటీ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. ఈ సేవను ఇతర నంబర్ల నుండి నంబర్లను ఎయిర్‌టెల్‌కు పోర్ట్ చేయడానికి ఉపయోగించవచ్చు. సిమ్ అందిన 15 రోజుల్లోపు యాక్టివేట్ చేసుకోవాలని ఎయిర్‌టెల్ తెలిపింది. "బ్లింకిట్ సిమ్‌ను డెలివరీ చేస్తుంది. వెరిఫికేషన్‌ను మీరే చేసుకునే సౌకర్యాన్ని ఎయిర్‌టెల్ అందిస్తోంది. సిమ్‌ను యాక్టివేట్ చేసిన తర్వాత, మీరు పోస్ట్‌పెయిడ్ ప్లాన్ లేదా ప్రీపెయిడ్ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు" అని బ్లింకిట్ అల్బిందర్ ధిన్సా అన్నారు. ఈ సేవ ప్రస్తుతం ప్రారంభ దశలో ఉంది. ఈ సేవ ప్రస్తుతం దేశంలోని ఎంపిక చేసిన నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంది. 16 నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంది.

## అట్టహాసంగా గాయత్రి డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు



**పెద్దపల్లి,ఏప్రిల్17(నినాదం న్యూస్):**
అట్టహాసంగా గాయత్రి డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు గురువారం రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు.పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం నిర్వహించారు.గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ,నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు.కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు.ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని,దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని,మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు.ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రవీందర్,అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం



**మంథని టౌన్ ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** రామగుండం తహసిల్దార్ గా పనిచేస్తూ ఇటీవల బదిలీ పై వచ్చి మంథని తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కుమారస్వామిని మీసేవ నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షుడు అట్టెం రాజు ఆధ్వర్యంలో నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గురువారం మంథని తాసిల్దార్ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ మీసేవ ఆపరేటర్లు ప్రయాకర్రావు చంద్ర శేఖర్(శ్యామ్), పుప్పాల సతీష్, బండారి రమేష్, పార్షవేన సతీష్, మేడి వెంకటేశ్వర్లు, మేడి జగన్, కాయితోజు సాయి కిరణ్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**మంథని ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):**



మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన మామిడి రాజేశం అనే వ్యక్తికి సంబంధించిన బర్రె విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందింది. దీని విలువ సుమారుగా లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వపరంగా సాయం అందేలాగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ఉక్కు పాదం

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 17(నినాదం న్యూస్ ):**



రోడ్డుపై వాహనం నిలిపిన, తప్పుడు దారిలో నడిపిన, హెల్మెట్ ధరించకపోయిన, సిగ్నల్ జంప్ చేసిన, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయిన పోలీసులు జరిమానా విధిస్తున్నారు. దీంతో వాహనదారులు జరిమానాలు తప్పించుకోవడానికి నెంబర్ ప్లేట్లపై కొన్ని అంకెలు చెరిపివేయగా, కొందరు పూర్తిగా కనిపించకుండా చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరుగుతే బాధితులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. దీంతో శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, ఎస్సై సంతోష్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తున్నారు. నెంబర్ ప్లేట్ వాహనాలను గుర్తించి వారికి అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. వాహన దారులు నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనదారులు తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 17(నినాదం న్యూస్):**




విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీరాంపూర్ లోని విశ్వశాంతి హైస్కూల్ కరస్పాండెంట్ జక్కెన రమేష్, ప్రిన్సిపాల్ జహీదా బేగం అన్నారు. గురువారం విశ్వశాంతి హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్నామని చెప్పారు. మెదడుకు పదును పెట్టే చెకుముకి టాలెంట్ టెస్ట్ లాంటి పోటీలు సైతం నిర్వహిస్తున్నామని అన్నారు. వీటితో పాటు సైన్స్ ఫేర్ కార్యక్రమాలతో విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారి టాలెంట్ గుర్తించేందుకు సాధన చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు(సర్టిఫికెట్స్) ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెండవ అదనపు జిల్లా కోర్టు ఏజీపీగా రేణుకాదేవి


**హుజూర్ నగర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):**



హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయస్థానానికి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా స్థానిక న్యాయవాది శ్రీనివాసుల రేణుకా దేవిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపి గా కొనసాగుతున్నారు. ఇక నుండి రెండవ అదనపు జిల్లా న్యాయస్థానానికి కూడా ఆమె ఏజీపీగా వ్యవహరించి తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకు తన విధులను నిర్వర్తించాలని కలెక్టర్ ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు. కాగా ఆమె నియామకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, బుడిగ నరేష్, పసుపులేటి వీరు, మునగపాటి గోపీనాథ్, గొట్టే ప్రశాంత్, ప్రదీప్తి, శ్రీలక్ష్మి, రమాదేవి, దీపిక, సంధ్య హర్షం వ్యక్తం చేశారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా కొనుగోలు కేంద్రాలు

- గింజ కటింగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం
- త్వరలో డి 86 కాలువల పూడిక తీత
- రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 17(నినాదం న్యూస్):**
రైతు సంక్షేమమే ధ్యేయంగా ఐకెపి సహకార సంఘాల ఆధ్వర్యం లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు అన్నారు. గురువారం సుల్తానా బాద్ మండలం చిన్నకల్వల సింగిల్ విండో ఆధ్వ ర్యంలో దేవుని పల్లె,కొదురుపాక,నారాయణపూర్ , చిన్నకల్వల గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులతో కలి సి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడు తూ, గత ప్రభుత్వం వరివేస్తే ఉరి అని అన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలకు 5వం దల బోనస్ ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తుందన్నా రు. ప్రస్తుత పంట కాలానికి సాగునీటి సమస్య లే కుండా చూస్తామని పేర్కొన్నారు. ఒక్క గుంట కూ డా ఎండిపోకుండా పంటలకు నీళ్లు అందించమని అన్నారు. ఈ పంటలకు సైతం సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్ అందించడం జరుగుతుం దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు గౌరవం పెరిగిందని తెలిపారు. సీడ్ వడ్లకు, పంటలకు డిమాండ్ పెరిగిం దన్నారు. రైతులు కచ్చితంగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో పొందు పరిచిన ప్రభుత్వ నిబంధనలను పాటించి రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నకల్వల సింగల్ విండో సొసైటీ పరిధి లోని 9 గ్రామాల లోని 920 మంది రైతులకు కాంగ్రె స్ సర్కార్ అదనంగా అందిస్తున్న బోనస్ ద్వారా (2,58,5 4,0 00/-) 2 కోట్ల 58 లక్షల 54 వేల రూ పాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరి గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో అధ్యక్షులు దేవరనేని మోహన్ రావు, చిలు క సతీష్, సీఈవో వడ్ల కొండ రమేష్, మాజీ మార్కె ట్ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ ఎంపీటీసీ పన్నాల రాములు, మాజీ సర్పంచ్ సాగర్ రావు, మాజీ ఎంపిటిసి రమేష్, కాంగ్రెస్ నాయకులు, మా ధవ రావు, కొండల్ రావు, సాగర్ రావు, అభినయ్ గౌడ్,మేకల పోచాలు, శ్రీనివాస్ గౌడ్,శ్యామ్ సుంద ర్ రెడ్డి, తిరుపతి గౌడ్, అజయ్, లింగయ్య,సింగిల్ విండో సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని ఏప్రిల్ 17( నినాదం న్యూస్):**
రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో మంథని మండలం ఎక్లాస్ పూర్, గంగాపురిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. సన్నచిన్నకారు రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతుభరోసా, సన్న వడ్లకు రూ.500బోనస్ అందిస్తుందని అన్నారు.అంతేగాకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందరు సమన్వయంతో పనిచేసి ధాన్యాన్ని తూకం వేయించి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అలాగే వెనువెంటనే ట్యాబ్ లో ధాన్యం వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. గత సీజన్ లో మాదిరిగానే ఈ సీజన్ లో కూడా సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో క్వింటాల్ కు 2 నుంచి 4కిలోల తరుగు తీసేవారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క గింజ కటింగ్ లేకుండా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు.అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజబాబు, కొత్త శ్రీనివాస్, దేవళ్ళ విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి ముసుగుల సురేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, మూల పురుషోత్తం రెడ్డి, అజీంఖాన్, కుడుదుల వెంకన్న, గుండా పాపారావు, ఆకుల శ్రీనివాస్, బూడిది శంకర్, ఊట్ల అనిల్, సేమంతుల ఓదెలు, బాస అశోక్, పెంటరి రాజు, ఎరుకల రమేష్, నామని సుగుణ, లైసెట్టి రాజు, ఎరుకల ప్రవీణ్, సాదుల శ్రీకాంత్, కొట్టె రమేష్, సహకార శాఖ మానిటరింగ్ అధికారి పి. సురేందర్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై హాస్పిటల్ సిబ్బందికి అవగాహన



**మంథని టౌన్ ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :**
అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం మంథని పట్టణంలోని మాతా శిశు హాస్పిటల్ , ప్రభుత్వ హాస్పిటల్ , రేనే హాస్పిటల్ సిబ్బందికి , పేషంట్లకి మంథని అగ్నిమాపకాధికారి శివశంకర వరప్రసాద్ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆసుపత్రిలో అగ్నిమాపక నివారణ కరపత్రా లను పంచుతూ ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలు నివారణ చర్లపై తగు సూచనలు ఇచ్చారు. మంటలు ఎగిసి పడుతున్న సమయంలో ఎలా అదుపు చేయాలో ప్రమాదాల బారిన పడకుండా తమను తాము ఎలా రక్షించుకోవాలో అనే అంశాలపై పలు సూచనలు చేశారు..ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి 8712699204 సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో లీడింగ్ ఫైర్ మన్ మేడ దేవేందర్, ఫైర్ మన్ నరేందర్, రఘు, డ్రైవర్ రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించడమే పోలీస్ ప్రజా భరోసా లక్ష్యం

- ప్రతి గ్రామ చరిత్ర పోలీస్ స్టేషన్ కార్డుల్లో ఉంటుంది
- అదనపు ఎస్పి నాగేశ్వరరావు



**హుజూర్ నగర్ ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్):**
మారుమూల ప్రాంతాల ప్రజలకు పోలీస్ సేవలు చేరువ చేసేందుకు పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామీణులను సన్మార్గంలో నడిపించడం కోసం ప్రతీ బుధవారం పోలీస్ ప్రజా భరోసా పేరిట అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం రోజున జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగగిరి గ్రామంలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పి నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి సూర్యాపేట జిల్లాలో పోలీస్ ప్రజా భరోసాను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే పోలీస్ ప్రజా భరోసా ఉద్దేశమన్నారు. నేరాల్లో చిక్కుకుంటే యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడంలో విదేశాలకు వెళ్లడం, పైచదువుల విషయంలో సమస్యలు వస్తాయని చెప్పారు. ప్రతీ గ్రామ చరిత్ర పోలీస్ స్టేషన్ కార్డుల్లో ఉంటుందని పౌరులందరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలని క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతీ బుధవారం ఒక్కో పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గ్రామాన్ని ఎంచుకొని డీఎస్పీ, సీఐ,ఎస్ఐ ఈ కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు, ఎస్సై ముత్తయ్య, మట్టంపల్లి ఎస్సై బాబు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## భూవివాదాలు లేని రాష్ట్ర ఏర్పాటుకు భూభారతి చట్టం



**చింతపల్లి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** భూ వివాదాలు లేని రాష్ట్ర ఏర్పాటు కోసం భూభారతి చట్టం ఎంతగానో తోడ్పడుతుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం 2025,పై జిల్లాలోనే ప్రప్రథమంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భూ వివాదాలు లేని నియోజకవర్గంగా దేవరకొండ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు భూ భారతి చట్టం ఉపయోగపడుతుం దన్నారు. తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రైతులకు మేలు జరిగేలా ,భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి అవకాశం లేదని, ధరణి వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. భూభారతి చట్టం తో రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రవేశపెట్టిన తర్వాత చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ అమల్లోకి వస్తుందన్నారు.అంతేకాక గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా పదివేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించను న్నామని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగు తుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన, సన్న బియ్యం పంపిణీ ,వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని,, వీటన్నిటిని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభా రతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే ధరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి ధరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేక పోతే చాలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు రుణాలకు వెళ్ళిన ప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన లేదన్నారు.

## పౌష్టికాహార ప్రాధాన్యత పై అవగాహన



**చింతపల్లి, ఏప్రిల్ 17(నినాదం న్యూస్) :**
పోషణ పక్షం లో భాగంగా పౌష్టికాహార ప్రాధాన్యతపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీదేవి, సిడిపిఓ సక్కు భాయి, లు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇక్బాల్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు వనం పద్మ, ఆశ వర్కర్లు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడి బియ్యం వేడుకలు



**చింతపల్లి, ఏప్రిల్ 17( నినాదం న్యూస్) :**
మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మండల కేంద్రంలోని మహిళలు వడి బియ్యం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని శ్రీ రాజేశ్వరి దేవి అమ్మవారికి స్థానిక మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వడిబియ్యం వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్రతి మాసంలో వడిబియ్యం వేడుకలను నిర్వహిస్తున్న మహిళలను గ్రామ ప్రజలు అభినందించారు.

## భూ భారతి చట్టం-2025 ద్వారా భూ సమస్యలు పరిష్కారం

**-కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**హుజూర్ నగర్ (గరిడేపల్లి) ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):**
భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని గరిడేపల్లి మండల కేంద్రంలోని రామకోటయ్య ఫంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సు లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్య కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ)నియమించబోతున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలా లలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తదు పరి ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్క డ భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతాం ని తదుపరి జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు.

# సర్వే ప్రక్రియకు డీజీపీఎస్ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుంది

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** డిజిపిఎస్ పరికరం సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.16.78 లక్షల విలువ గల డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డిజిపిఎస్) పరికరాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కుసుమ కుమారికి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయవచ్చని అన్నారు. జిల్లాలో పరిశ్రమలు, రహదారుల నిర్మాణం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయడానికి డిజిపిఎస్ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరికరం సాయంతో సర్వే ప్రక్రియ మరింత సులభతరం, ఖచ్చితంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. సిబ్బందికి ఇది మరింత సౌలభ్యాన్ని కలిగిస్తుందని ప్రాధాన్యతను గమనించి సర్వేలో వేగం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడి కుసుమ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల నివేదికను వెంటనే అందించాలి..**

అకాల వర్షాలకు దెబ్బ తిన్న వ్యవసాయ, వాణిజ్య పంటల నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల నివేదిక రూపకల్పనపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట నష్టం అంచనాలు ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం అందచే యుటకు ప్రభుత్వానికి నివేదికలు పంపను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి గొప్ప చట్టం

- **వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**
- **హసన్‌పర్తిలో అవగాహన సదస్సు**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గొప్పదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్స్లో భూభారతి చట్టం, రైతుల చుట్టం భూభారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. నూతన చట్టానికి సంబంధించిన ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చాలామంది నూతన భూభారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన చట్టం గురించి, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్ సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి ని తీసుకువచ్చారని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు, ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాల న్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. సర్వేయర్లతోపాటు లైసెన్సుడ్ సర్వేయర్లను భూ సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకునేందుకు చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగళ్ల పల్లి తిరుపతి, కార్పొరేటర్ దివ్యరాణి, పిఎసిఎస్ ఛైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# నినాదం కథనంతో కదిలిన అధికారులు

- **గల్లీలో తిరుగుతూ పరిస్థితిని తెలుసుకున్న అధికారులు**
- **సింగిల్ ఫేస్ మోటారు బిగించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు**


**కొడంగల్, ఏప్రిల్,17 (నినాదం న్యూస్) :** తాగు నీరు అందక గ్రామస్థుల ఇక్కట్లు అని గురువారం రోజు నినాదం పత్రికలో వచ్చిన కథనంతో ఎట్టకేలకు అధికారులు గ్రామానికి చేరుకుని, పరిస్థితి ని గమనించారు. దౌల్తాబాద్ మండలం లోని సుల్తాన్ పూర్ గ్రామంలో గత ఆరు రోజులుగా త్రాగునీరు అందడం లేదని, మహిళలు సమీపంలో ఉన్న వ్యవసాయ బోరు మోటార్ ల నుండి నీళ్ళు తెచ్చుకుంటున్నారనీ, అధికారులు స్పందించి సమస్య తీర్చాలని నినాదం పత్రికలో వచ్చిన వార్తను తెలుసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారి, మిషన్ భగీరథ అధికారులు సుల్తాన్ పూర్ గ్రామానికి చేరుకుని, ఏ వార్డులో నీరు అందడం లేదోనని అక్కడి ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రథమ కర్తవ్యంగా ఎట్టకేలకు సింగిల్ ఫేస్ మోటారు బిగించారు.దీంతో గ్రామ ప్రజలు కొంత ఉపశమనం కలుగుతుందనీ భావిస్తున్నారు.దీంతో పాటు మిషన్ భగీరథ వాటర్ కూడా ప్రతిరోజూ ఇవ్వండనీ మిషన్ భగీరథ అధికారులకు ప్రజలు విన్నవించుకోగా వేసవి కాలం కారణంగా భూగర్భజలాలు అన్నిచోట్లా అడుగంటుతున్నాయనీ, మిషన్ భగీరథ వాటర్ మనకు రావాల్సిన చోట నుండి లిమిట్ గానే వస్తున్నాయనీ, అయినప్పటికీ సుల్తాన్ పూర్ గ్రామానికి పంపించేందుకు కృషిచేస్తామనీ, మరో త్రీఫేస్ మోటార్ కూడా త్వరలోనే బిగిస్తామని, గ్రామంలో నీటిఎద్దడి నివారించేందుకు తమ వంత ప్రయత్నం చేస్తామని అధికారులు తెలిపారు.


త్రాగునీరు అందక గ్రామస్తుల ఇక్కట్లు



# కేరళ సినిమా అవార్డుల ప్రదానం

## - ది గోట్ లైఫ్‌కు 9 అవార్డులు




తిరువనంతపురం వేదికగా 54వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల వేడుక ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, ప్రముఖులు అంతా హాజరు కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా 'ఆడుజీవితం' చిత్రానికి గాను స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు..అంతే కాదు ఈ చిత్రం మరో తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకొని సత్తా చాటింది. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఈ 'ఆడు జీవితం' (ది గోట్ లైఫ్) మూవీలో సౌదీలో కూలీలు పడే కష్టాలను చూపిస్తూ.. దర్శకుడు బ్లెస్సీ ఎంతో అద్భుతంగా తెరకెక్కించాడు. గత ఏడాది మార్చి 28న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఎన్నో ఏళ్ళు కష్టపడి తీసిన ఈ చిత్రం అంచనాలకు తగ్గట్లుగా భారీ విజయం అందుకుంది. ఓవరాల్‌గా రూ.150 కోట్లకు పైగానే వసూళ్లు సాధించి మలయాళంలో అత్యధిక కలెక్షన్లు సాధించింది. ఈ చిత్రంలో అమలా పాల్ హీరోయిన్‌గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసింది.'ఆడు జీవితం' చిత్రం ఇలా తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకోవడం హీరోకి ఎంతో గర్వకారణం అని అభినందించారు.

# ఓటిటిలోకి వచ్చేసిన శివంగి చిత్రం


యంగ్ హీరోయిన్ ఆనంది, వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'శివంగి'. క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చి.. బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ థ్రిల్లర్ మూవీలో ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లు అందించారు. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు ప్రేక్షకుల్ని కట్టిపడేసే స్క్రీన్ ప్లే తో ఈ చిత్రం ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇందులో భాగంగా తాజాగా ఎలాంటి ప్రకటన లేకుండా ఈ మూవీ అనూహ్యంగా అప్పుడే ఓటీటీలోకి వచ్చింది.



'శివంగి' మూవీ గురువారం నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ 'ఆహా' లో స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగుతో పాటు తమిళ్ లో అందుబాటులోకి వచ్చింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఆహా ఓటీటీ సంస్థ వెల్లడించింది.. 'ఒకరోజు. జీవితాంతం పోరాటం. సత్యభామ కథ మిమ్మల్ని ప్రతిదానికి ప్రశ్నించేలా చేస్తుంది. అది హత్యా లేక ఆత్మ హత్యా?' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.


NINADAM CINEMA

# రజనీ కూలీకి తెలుగులో డిమాండ్




సూపర్ స్టార్ రజనీకాంత్ నుండి సినిమా వస్తుందంటే చాలు ఇండియా వైడ్‌గా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చేస్తుంటారు. చాలా కాలం తర్వాత 'జైలర్' సినిమాతో సత్తా చాటి.. రజనీ మార్కెట్‌ని ఇండస్ట్రీకి తిరిగి పరిచయం చేశాడు. చివరగా 'వేట్టయాన్' చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాగా ఇప్పుడు 'కూలీ' చిత్రంతో రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ పూర్తి కావచ్చింది. ఇప్పటికే రజనీకాంత్ కూడా తన షూటింగ్ పార్ట్ ను ముగించేశారు. మిగతా షూటింగ్ పార్ట్ ను లోకేష్ కనగరాజ్ త్వరగా పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ మూవీలో నాగార్జున ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానున్నట్లు చిత్రం బృదం వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా.'కూలి' పై తెలుగు ప్రేక్షకులో కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. దానితో సినిమా తెలుగు హక్కుల కోసం అత్యంత భారీ ధరను డిమాండ్ చేస్తున్నట్లు టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా తెలుగు వర్షన్ హక్కుల కోసం ఏకంగా రూ.40 కోట్ల వరకు మేకర్స్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజం ఎంతుందో తెలియదు. దాదాపు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల్లో రూ.80 కోట్లకు మించిన గ్రాస్ కలెక్షన్లను వసూలు చేయాలి. అలా అయితేనే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ దగ్గర హిట్ స్టేటస్‌ను అందుకునే అవకాశం ఉంటుంది.

# ఆర్ఆర్ఆర్‌లో ఎన్టీఆర్ అసమాన నటన



జపాన్‌లో డాక్యుమెంటరీ విడుదలపై రాజమౌళి ప్రశంసలు స్టార్ హీరో ఎన్టీఆర్‌పై దర్శక ధీరుడు రాజమౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు. కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్ అనిప్రశంసించాడు. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్‌ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారని రాజమౌళి గుర్తు చేశారు. ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు.

## ఓదెలకు సీక్వెల్‌గా..

# ఓదెల-2 మూవీ



**అరంధతి, అఖండల కలయికలా సాగినకథ**

మంచి ఆదరణ దక్కించుకున్న సినిమా 'ఓదెల రైల్వేస్టేషన్'. -క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ నేపథ్యంతో 'ఓదెల 2'ను తీసుకొచ్చారు దర్శక, రచయిత సంపత్ నంది. తమన్నా కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం విడుదలయ్యింది. ఇది ఓదెల గ్రామంలో జరిగే కథ. ఆ ఊరిలో కొత్తగా పెళ్ళైన అమ్మాయిల్ని అత్యాచారం చేసి చంపుతున్న తిరుపతి ని అతని భార్య రాధ (హెబ్బా పటేల్) నరికి చంపి జైలుకు వెళ్తుంది. తిరుపతి పీడ విరగడైందని ప్రజలు ఆనందపడేలోపు అతని ఆత్మ.. ప్రేతాత్మగా మారి ఊరి ప్రజలపై పగ తీర్చుకోవడం మొదలు పెడుతుంది. ఊరిలో రెండు పెళ్లిళ్లు జరగ్గా.. తిరుపతి ప్రేతాత్మ వేరొకరి శరీరంలోకి ప్రవేశించి, ఆ నవ వధువుల్ని అత్యాచారం చేసి చంపేస్తుంది. దీంతో తిరుపతి భయంకర దుష్టశక్తిగా మారాడన్న విషయం ఓదెల వాసులకు తెలుస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? తిరుపతి ప్రేతాత్మ ఓదెలలో ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంది? ఓదెలను కాపాడటానికి వచ్చిన నాగ సాధువు భైరవి (తమన్నా)కి.. తిరుపతి ప్రేతాత్మకు మధ్య ఎలాంటి పోరు నడిచింది?అన్నది చిత్ర కథ. ఓదెల తొలి భాగం కథ ఎక్కడైతే ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. అయితే అది పూర్తిగా క్రైమ్ థ్రిల్లర్ సినిమాగా సాగితే.. ఇది మాత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైంది. కథలో 'అరుంధతి' ఛాయలు.. కథానాయిక క్యారెక్టరైజేషన్ విషయంలో 'అఖండ' చిత్రం గుర్తు రాక మానవు. దర్శకుడు సంపత్ కథను రాసిన తీరు.. తెరపైకి తీసుకొచ్చిన విధానం చూస్తే ఈ రెండు హిట్ సినిమాల్ని మిక్సీలో వేసి బయటకు తీశాడేమో అన్న ఫీలింగే కలుగుతుంది. ఓదెల'లో తిరుపతి తలను పట్టుకుని రాధ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో కథ మొదలవుతుంది. అక్కడి నుంచి ప్రేక్షకుల్ని కథలో వెనక్కి తీసుకెళ్లాడు దర్శకుడు. రాధ జైలుకు వెళ్లాక తిరుపతి శవానికి ఊరి ప్రజలు సమాధి శిక్ష విధించడం.. కట్ చేస్తే ఆ వెంటనే అతను ప్రేతాత్మగా పురుడు పోసుకోవడం.. సమాధి నుంచి బయటకొచ్చి నవవధువును అత్యాచారం చేసి హత్య చేయడం.. ఎలిమెంట్స్ అన్నీ థ్రిల్లింగ్‌గానే ఉంటాయి. కానీ, ఆ తర్వాత నుంచే కథంతా రొటీన్‌గా మారిపోతుంది. తిరుపతి ఆత్మ పదే పదే ఒకే రీతిలో సమాధిలో నుంచి బయటకొచ్చే తీరు.. నవవధువుల్ని బలి తీసుకునే విధానం అంతా రిపీట్ మోడ్‌లో చూస్తున్నట్లే ఉంటుంది. విరామానికి ముందు భైరవి పాత్రను కథలోకి తీసుకొచ్చారు దర్శకుడు. దీనికోసం ఆవుల్ని కాపాడే యాక్షన్ సీక్వెన్స్‌తో ఆమెకు ఓ ఎలివేషన్‌ను ఏర్పాటు చేశారు. ద్వితీయార్ధం పూర్తిగా భైరవి ÷ం తిరుపతి ప్రేతాత్మ నేపథ్యంలో సాగుతుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741